నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
గురువారం 29 -2-2024 పేజీలు 20

## ముసిరిగుడ గిరిజన గ్రామంలో
# నిజం గెలవాలి



**అరకులోయ, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి "ముసిరిగుడ" గిరిజన గ్రామంలో "నిజం గెలవాలి"అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అరకులోయ ఆరాధ్య రిసార్ట్స్‌బిజ్యోతి మహల్ సినిమా హాలు మధ్యలో మిగతా 2లో

## రైతులకు మూడో విడత
# వైఎస్సార్ రైతు భరోసా సహాయం విడుదల

**ఆన్‌లైన్ వీడియో కాన్ఫరెన్సు ద్వారా విడుదల చేసిన ముఖ్యమంత్రి సీఎం జగన్**

**వ్యవసాయానికి ప్రభుత్వ తోడ్పాటుతో రైతుల్లో సంతోషం**

**జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు**



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 28 , మేజర్ న్యూస్:**జిల్లాలోని రైతులకు రబీ సీజను పంటకు వై.ఎస్.ఆర్.రైతుభరోసా పథకంలో పెట్టుబడి సాయం కింద వరుసగా ఐదో ఏడాదిలో మూడో విడత సహాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి బుధవారం ఆన్‌లైన్ వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఆయా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేశారు. జిల్లాలోని 2,623,414 మంది రైతులకు రూ. 52.73 కోట్ల మొత్తాన్ని బటన్ నొక్కి సి.ఎం. జమచేశారు. అదేవిధంగా సున్నవడ్డీ పంటరుణాల పథకం కింద 46,460 మంది రైతులకు రూ. 8.894 కోట్లు బ్యాంకు ఖాతాల్లో జమచేశారు. కలెక్టర్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డితో వర్చ్యువల్ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో వై.ఎస్.ఆర్.రైతుభరోసా మిగతా 2లో

# రాజకీయాల్లో కులాల కుంపట్లు..!
## సీట్ల కేటాయింపుపై ఎదురు చూపులు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్ :**విశాఖలో రాజకీయాలు గమ్మత్తుగా సాగుతున్నాయి. ఏ పార్టీకి ఆ పార్టీ గొప్పలకు పోతోంది. సీట్ల కోసం పోటీ ఇంకా కొనసాగుతూనే ఉంది. అన్ని పార్టీల్లోనూ సీట్ల కోసం కుంపట్లు పెట్టుకుంటున్నారు. టీడీపీ–జనసేన పొత్తులో భాగంగా ఉమ్మడి విశాఖకు ఇంకెన్ని సీట్లు వస్తాయోనని జనసేన పార్టీ నేతలు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇటీవల ఉమ్మడి అభ్యర్థుల జాబితా వెలువడగా అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ, భీమిలికి వంశీకృష్ణ శ్రీనివాస్ పేరును ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇటీవల జరిగిన పలు కార్యక్రమాల్లో జనసేనాని పవన్ కల్యాణ్, టీడీపీ అధినేత చంద్రబాబు కీలక మంతనాలు జరిపారు. ఏపీ వ్యాప్తంగా కనీసం 40వరకు సీట్లు పవన్ కోరగా 24అసెంబ్లీ, మూడు ఎంపీ సీట్లు ఇచ్చేందుకు చంద్రబాబు అంగీకరించారని వార్తలు కూడా వచ్చాయి. అయితే తమకు ఉత్తరాంధ్రలోని విశాఖ, ఉభయ గోదావరి జిల్లాల్లోనే అధికంగా సీట్లు కేటాయించాలని పవన్ కోరినట్టు కూడా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో విశాఖకు మరో ఐదైనా జనసేనకు సీట్లిస్తారని ఆ పార్టీ నేతలు ధీమాగా ఉన్నారు. ఎందుకంటే ఇక్కడే




పోటీ అధికంగా ఉందని, కాపులు కూడా అధికంగా ఉన్నారంటున్నారు. అయితే అనకాపల్లిలో కొణతాల పేరు ప్రకటించిన తర్వాత జరిగిన పరిణామాలన్నీ తెలిసిందే. ఆ సీటుపై ఎప్పటి నుంచో ఆశలు పెట్టుకున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందు కూడా తన అసమ్మతి గళాన్నీ వినిపించారు. ఇప్పుడు తాజాగా మిగతా సీట్లపైనా ఆ ఇరు పార్టీల్లోనూ తర్జనభర్జనలు జరుగుతున్నాయి.

**గాజువాకపైనే కన్ను**

గత ఎన్నికల్లో సాక్ష్యాత్తూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ గాజువాకలో పోటీ చేసి మిగతా 2లో

## వయో వృద్ధులకు ..
# ప్రధాని వయోశ్రీ యోజన

**పేద వృద్ధులకు ఆసరా అన్న రాజ్యసభ సభ్యులు జీవీఎల్**


2 లో

# ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలి

**అధికారులందరూ ఈసీఐ మార్గదర్శకాలు తు.చ. తప్పక పాటించాలి -శిక్షణ కార్యక్రమంలో స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున**

2 లో



# ప్రాణం పోయేంత వరకు టీడీపీలోనే..

**అనకాపల్లి టీడీపీ కార్యకర్తలతోనే ఉంటా.. -వైకాపా నాయకులు చెప్పే అబ్బద్దాలు నమ్మొద్దు :మాజీ ఎమ్మెల్యే, అనకాపల్లి నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ పీలా గోవింద్**



**అనకాపల్లి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:** నా గొంతులో ప్రాణం పోయేంత వరకు టీడీపీలోనే ఉంటానని, అనకాపల్లి టీడీపీ కార్యకర్తలతోనే కలసి ప్రయాణం చేస్తానని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడు ఆదేశాలు శిరసావహించడమే నా కర్తవ్యం అని అన్నారు. టీడీపీ కార్యకర్తలందరూ సంయమనం పాటించాలని, వైకాపా నాయకులు చెప్పే అబ్బద్దాలు, అపోహలు నమ్మొద్దు అని ఆయన పార్టీ శ్రేణులు కోరారు. అనకాపల్లి పట్టణంలోని స్థానిక ఎార్టీ కార్యాలయంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేస్తాను అని తెలిపారు. ఎప్పటి లాగానే టీడీపీ శ్రేణులతో కలిసే పనిచేస్తానని తెలిపారు. రాష్ట్రం, భావితరాల భవిష్యత్తు కోసమే చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ల పొత్తు అనీ, అందరూ వారి భవిష్యత్తు కోసమే కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాయల మురళి, మాధంశెట్టి మిగతా 2లో

# జగన్ లక్ష్యాన్ని సాధిద్దాం

**వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్**



**నరసన్నపేట, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్ :** రానున్న ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైఎస్సార్సీపీ విజయం కోసం అధినేత జగన్ నిర్దేశించించ సూచనల మేరకు ప్రతి ఒక్కరూ కార్యోన్ముఖులు మిగతా 2లో

# గ్రామంలో నిజం గెలవాలి

మొదటిపేజీ తరువాయి

ఖాళీగా ఉన్న స్థలంలో ఏర్పాటు చేసిన కార్వాన్ బస్సులో మంగళవారం రాత్రి బస చేసిన నారా భువనేశ్వరి తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం ఉదయం మాదల పంచాయతీకి చెందిన ముసిరిగుడ గిరిజన గ్రామంలో పర్యటించారు. నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ నేపథ్యంలో మనస్థాపానికి గురై గుండెపోటుతో మరణించిన ముసిరిగుడ గ్రామ వాస్తవ్యుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ గిరిజన కార్యకర్త సొన్నాయి.బస్సు కుటుంబాన్ని ఆమె పరామర్శించి ధైర్యాన్ని నూరిపోసారు. అరకులోయ ఎస్టీ రిజర్వుడ్ అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సివేరి. దొన్నుదొర సమక్షంలో మృతుడి కుటుంబానికి నారా భువనేశ్వరి ఆర్థిక సాయం అందించారు. అంతకుముందు ఆమె అరకు కాఫీ రుచి చూశారు. అరకు గోల్డ్ కాఫీ సెంటర్ వద్ద కాఫీ సేవించి ఆనందం వ్యక్తం చేశారు. అరకు కాఫీ గొప్పతనాన్ని భువనేశ్వరికి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సివేరి. దొన్నుదొర వివరించారు. గిరిజనులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు పాలనలో కాఫీ తోటలను ప్రత్యేకంగా ప్రోత్సహించారన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కాఫీ తోటల పెంపకాన్ని గాలికొదిలేసారని, అరకులోయ పర్యాటక ప్రదేశాన్ని కూడా జగన్ సర్కారు పట్టించుకోలేదని ఆయన చెప్పారు. గిరిజన ప్రాంతంలో కాఫీ తోటలను ప్రోత్సహించాలని, పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి చొరవ చూపాలని చంద్రబాబునాయుడును కోరుతామని భువనేశ్వరి చెప్పారు. పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు భువనేశ్వరిని ప్రత్యేకంగా మర్యాదపూర్వకంగా కలిసి పెదలబుడు పంచాయతీని మరోసారి దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు తమ పంచాయతీని దత్తత తీసుకోవడం వల్ల గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని సర్పంచ్ ఆమెకు వివరించారు. అనంతరం ఎమ్మెల్సీ అనురాధతో కలిసి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పాడేరు, జి.మాడుగులకు పయనమయ్యారు. పార్వతీపురం మన్యం పర్యటనను ముగించుకొని ఈ నెల 27వ తేదీ మంగళవారం రాత్రి అరకులోయకు చేరుకున్న నారా భువనేశ్వరికు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గిరిజన మహిళలు సాదరంగా స్వాగతం పలికారు. గిరిజన సాంప్రదాయ నృత్యాలు, డప్పు వాయిద్యాలతో ఆమెను ఘనంగా స్వాగతించారు. నారా భువనేశ్వరికు స్వాగతం పలికిన వారిలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సివేరి. దొన్నుదొర, పెట్టెలి.దాసు బాబు, శెట్టి.బాబురావు, పొద్దు.అమ్మన్న, బుర్జలక్ష్మి, కుమార్, కిల్లో.శ్యామ్, చందు పాడి, ఉపేంద్ర, ఎల్బి. భీమరాజు ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వంతల. శ్రీనివాసరావు, కిల్లో. సాయిరాం, దామోదర్ ఎల్బి. కళావతి, వంతల. ద్రౌపతి, సూకరత్నం, నిర్మల, శివేరి ఇచ్చావతి, రాధిక, సౌజన్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో కులాల కుంపట్లు..!

మొదటిపేజీ తరువాయి

ఓడిపోయారు. అయితే ఈ సారి ఎలాగైనా ఆ అసెంబ్లీ సీటు దక్కించుకోవాలని పవన్ ఎదురు చూస్తున్నారు. అందులో భాగంగా సుందరపు బ్రదర్స్‌కు గాజువాక సీటు దక్కే అవకాశం ఉందంటున్నారు. అదే విధంగా ఇప్పటికే భీమిలికి ఎమ్మెల్సీ వంశీకృష్ణ పేరు ప్రకటించినప్పటికీ ఆ పార్టీని అక్కడ ఎప్పటి నుంచో నమ్ముకున్న పంచకర్ల సందీప్ వంటి వారు ఆవేదనతో ఉన్నారు. పైగా అధికార పార్టీ నుంచి మంత్రి బొత్స పేరు అక్కడ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో బొత్సకు ప్రత్యర్థిగా మాజీ మంత్రి గంటా పేరును కూడా టీడీపీ–జనసేన పార్టీలు యోచిస్తున్నాయి. దీంతో వంశీని మళ్లీ విశాఖ దక్షిణానికి పంపించే ఆలోచన కూడా ఉందంటున్నారు. అదే విధంగా పెందుర్తికి పంచకర్ల రమేష్‌బాబు పేరు కూడా జనసేన తరపున వినిపిస్తోంది. ఇదిలా ఉంటే విశాఖ తూర్పు, పశ్చిమం, అనకాపల్లి ఎంపీ, ఎలమంచిలి పేర్లు కూడా జనసేనకు కేటాయిస్తారని చెబుతున్నారు. ఎలమంచిలిలో సుందరాపు సోదరుల్లో ఒకర్ని, అనకాపల్లి ఎంపీగా నాగబాబును నిలబెడతారని కూడా వార్తలొస్తున్నాయి. మొత్తానికి టీడీపీ%--%జనసేన పొత్తులో భాగంగా ఉమ్మడి విశాఖ జిల్లాకు జనసేనకే అధిక సీట్లు దక్కే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# ప్రాణం పోయేంత వరకు టీడీపీలోనే..

మొదటిపేజీ తరువాయి

శ్రీనివాసరావు, పెంటకోట రాము, కర్రి బాబీ, కూండ్రపు రాము నాయుడు, తలారి కాశీ నాయుడు, పొలారపు త్రినాధ్, బొద్దపు ప్రసాద్, జోగి నాయుడు, సిద్ది రెడ్డి శ్రీనివాసరావు, వేగి గోపీకృష్ణ, అక్కూ నాయుడు, చిరికి సన్యాసినాయుడు, కొణతాల రత్న కుమారి, కాయల ప్రసన్న కుమారి తదితరులు పాల్గొన్నారు.నీలబాబు, ఉగ్గిన రమణమూర్తి, సిరసపల్లి సన్యాసిరావు, గొంతిన

# వైఎస్సార్ రైతుభరోసా సహాయం విడుదల

మొదటిపేజీ తరువాయి

పథకం ద్వారా గత ఐదేళ్ల కాలంలో రైతులు రూ.1629.35 కోట్ల సహాయాన్ని పొందారని తెలిపారు. ఐదో ఏడాదిలోనే రూ.355.29 కోట్ల రైతుభరోసా సహాయం పొందినట్లు వివరించారు.ఈ సందర్భంగా జిల్లాలోని గజపతినగరం మండలం శ్రీరంగరాజపురం గ్రామానికి చెందిన రైతు వై.శ్రీనివాసరావుకు ఆన్‌లైన్ ద్వారా ముఖ్యమంత్రితో ముఖాముఖిగా మాట్లాడే అరుదైన అవకాశం లభించింది. ఆయన తన అభిప్రాయం తెలియజేస్తూ మీతో మాట్లాడటం ఆనందంగా వుందని పేర్కొంటూ తాను నాలుగు ఎకరాల్లో ప్రత్తి, మూడు ఎకరాల్లో వరి, మొక్కజొన్న పండిస్తున్నట్టు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో తాము నాణ్యమైన విత్తనాలు, ఎరువుల కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డామని, పాదయాత్ర సందర్భంగా మా సమస్యలను తమకు విన్నవించుకున్నామని తెలిపారు. నాణ్యమైన విత్తనాలు దొరకక పంట దిగుబడి కూడా తగ్గిందన్నారు. రైతుభరోసా కేంద్రాల ఏర్పాటు ద్వారా సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు గ్రామంలోనే అందిస్తూ రైతుకు అన్నివిధాలా అండగా నిలవడంతో రైతులంతా నేడు ఆనందంగా వున్నట్టు చెప్పారు. గత నాలుగున్నరేళ్ల కాలంలో తాము కరవు అనే మాట వినలేదని పేర్కొన్నారు. ఇ క్రాప్ చేయించి పంటరుణాలు మంజూరు చేయడం ద్వారా సున్నవడ్డీ ప్రయోజనం పొందగలుగుతున్నామని చెప్పారు. రైతుల పేరుతో ప్రభుత్వమే పంటలబీమా చేయించిన కారణంగా రైతులు ఎంతగానో ప్రయోజనం పొందుతున్నట్టు పేర్కొన్నారు. రైతుల నుంచి ప్రభుత్వమే నేరుగా ధాన్యం కొనుగోలు చేయడం, త్వరగా చెల్లింపులు చేయడం వల్ల రైతులు ఎంతగానో లబ్దిపొందుతున్నట్టు చెప్పారు. 78 బస్తాల ధాన్యం తాను పండించగా తన బ్యాంకు ఖాతాల్లో రూ.1.54 లక్షలు పడిందన్నారు. వ్యవసాయ పరంగా సహాయం అందించడంతో పాటు తన కుటుంబానికి అసవరమైన విద్య, వైద్య సహాయం అందించడం వల్ల తనపై ఆర్థిక భారం తగ్గిందని పేర్కొన్నారు. తన కుమారుడు, కుమార్తె విద్యాదీవెన సహాయంతో బి.డి.ఎస్., బి.టెక్ చదువుతున్నారని, తన భార్య వైద్య సహాయం కోసం వై.ఎస్.ఆర్.ఆరోగ్యశ్రీ కింద రూ.1.48 లక్షల సహాయం అందిందని చెప్పారు. భూముల సర్వే ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమం అనంతరం జిల్లాలోని రైతులకు నిధుల విడుదలకు సంబంధించిన చెక్కును జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎం.పి. బెల్లాన చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, బొబ్బిలి ఎమ్మెల్యే ఎస్.వి.చినప్పలనాయుడు, ఎం.ఎల్.సి. సురేష్‌బాబు, డి.సి.ఎం.ఎస్. ఛైర్ పర్సన్ భావన తదితరులు అందజేశారు. జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ గేదెల వెంకటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ బి. సహదిత్ వెంకట త్రివినాగ్, జిల్లా వ్యవసాయ అధికారి వి.టి.రామారావు, డి.డి. అన్నపూర్ణ, ఉద్యానశాఖ ఏ.డి. ఏ.వి.ఎస్.జమదగ్ని తదితరులు పాల్గొన్నారు.జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు యీ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతుభరోసా సహాయం అందించి మాటనిలుపుకున్న ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ కు రైతులంతా అండగా నిలవాల్సి వుందన్నారు. ప్రభుత్వం వ్యవసాయానికి అందిస్తున్న తోడ్పాటుతో జిల్లాలో రైతాంగం నేడు సంతోషంగా వున్నారని చెప్పారు. వ్యవసాయ సలహా మండలులు ఏర్పాటు ద్వారా రైతుల నుంచి సలహాలు స్వీకరించి వారి ఆలోచనలకు తగినట్టుగా సహాయం అందిస్తోందన్నారు. రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేసే పరిస్థితి గతంలో ఎన్నడూ లేదని, అటువంటిది నేడు ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లోనే రైతుకు చెల్లింపులు చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులంతా ఎల్లప్పుడూ సంతోషంగా వుండాలని కోరుకునే ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌కు రైతుల ఆశీర్వాదం అవసరమన్నారు. యీ సమావేశంలో ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే ఎస్.వి.చినప్పల నాయుడు, ఎం.ఎల్.సి. సురేష్‌బాబు, డిసిఎంఎస్ ఛైర్మన్ అవనాపు భావన పాల్గొన్నారు.

# వయో వృద్ధులకు ..ప్రధాని వయోశ్రీ యోజన

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్ :పేద వృద్ధుల కోసం ప్రధాని వయో శ్రీ యోజన తో బహు ప్రయోజనాలను కల్పిస్తున్నామని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నర్సింహారావు అన్నారు. బుధవారం ఈ కార్యక్రమం సైలడ పైడితల్లి నాయుడు కల్యాణ మండపం 35వ వార్డు విశాఖ దక్షిణ నియోజకవర్గం లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినఆయన మాట్లాడుతూ పేదల కోసం కేంద్రం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వయో శ్రీ (వృద్ధులను) పేరు పేరునా కలిసి వారి ఆరోగ్య సమస్యలపై ఆరా తీశారు. 100 సంవత్సరాలు 96 సంవత్సరాలు, 80 సంవత్సరాలు పైబడిన అనేకమంది వయో శ్రీ లు (వృద్ధులు) ముఖ్యంగా వినికిడి లోపంతో బాధపడుతున్నారని తెలియజేశారు.జివిఎల్ ఈ పథకంలో వినికిడి యంత్రాలు కళ్ళజోళ్లు, కృత్రిమ దంతాలు, వీల్చైర్లు ,నడుము బెల్టులు ,ఊత కర్రలు ,మొదలగునవి వారి అవసరం నిమిత్తము పేరు నమోదు చేసుకొని అతి తొందరలో ఇంకొక కార్యక్రమం ద్వారా అందజేయడం జరుగుతుందని అన్నారుమార్చే 5 వ వరకు వయో శ్రీ యోజన పథకంను నగరములో ప్రతి నియోజకవర్గంలో నిర్వహిస్తామని వయో శ్రీ లు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వయోవృద్ధుల దివ్యంగుల అధికారి జే.మాధవి కార్యక్రమ కోఆర్డినేటర్ రూపకుల రవికుమార్, అలిమ్ లోసంస్థ ప్రతినిధులు సోమనాథ్ ,శ్రీరామ్, సోనాలి, జయచంద్ర , అంకిత్, మరియు బిజెపి నేతలు అత్తిలి శంకర్రావు బొందలచిన్నారావు, రామ్ కుమార్, పల్లి శ్రీనివాసు నాయుడు, పావని, జీవీఎంసీ సిబ్బంది మరియు ఇతర ఉన్నతాధికారులు అధిక సంఖ్యలో నాయకులు లబ్దిదారులు పాల్గొన్నారని కార్యక్రమ కోఆర్డినేటర్ రూపాకుల రవికుమార్ తెలిపారు.

# ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలి

విశాఖపట్నం, ఫిబ్రవరి 28 : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ)ని కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎంసీసీ అమల్లో నిర్లక్ష్యం వహించినా, ఉపేక్షించినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఖర్చుల లెక్కింపు తదితర అంశాలపై ఎంసీసీ బృందాలు, ఏఈఆర్ఓలు, వ్యయ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్, పోలీసు అధికారులు, వీడియో, ఇతర సిబ్బందికి శిక్షణా కార్యక్రమం బుధవారం ఉదయం ఉడా చిల్డ్రన్స్ ఎరీనాలో జరిగింది. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో త్వరలో జరగనున్న ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడు తుందని పేర్కొన్నారు. నోటిఫికేషన్ జారీ నుంచి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు ఎంసీసీ అమల్లో ఉంటుందని, ఈ క్రమంలో భారత ఎన్నికల సంఘం అధీనంలోనే పనిచేస్తారన్న విషయాన్ని ప్రతి అధికారీ గుర్తెరగాలని హితవు పలికారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలుచే యాలని, ఈసీఐ జారీ చేసిన మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా అమలు చేయడం శిరోధార్యమని స్పష్టం చేశారు. ఎన్నికల నియమాలు, నిబంధన లను ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి అధికారీ ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వీడనాడి, అప్రమ త్తంగా ఉండాలని, ఏమాత్రం నిర్లిప్తత ప్రదర్శించినా, ఎన్నికల కమిషన్ నుంచి కఠిన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని గుర్తు చేశారు. ప్రతి అధికారీ నిష్పక్షపాతంగా విధులను నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ కొత్తగా విడుదల చేసిన హేండ్‌బుక్‌లో ఉన్న అంశాలపై ఎన్నికల సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, వ్యయానికి సంబంధించిన అంశాలపై ఆయా నోడల్ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేశారు.కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు, ఏఈఆర్ఓలు, వ్యయ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్, పోలీసు అధికారులు, వీడియో సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జగన్ లక్ష్యాన్ని సాధిద్దాం

మొదటిపేజీ తరువాయి

కావాలని వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. మంగళగిరి సీకె కన్వెన్షన్ లో సిఎంతో జరిగిన కీలక సమావేశం అనంతరం జిల్లాకు చేరుకున్న ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేసిన శ్రీకాకుళం జిల్లా పార్టీ శ్రేణులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అన్ని స్థానాల్లో విజయం కోసం చేయాల్సిన పనులేంటో సీఎం వైఎస్ జగన్ స్పష్టంగా చెప్పేసారని, ఆయన చెప్పినట్టు నేతలు ప్రజలకు, ఓటర్లకూ ఎప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. ముఖ్యంగా పోలింగ్ బూత్ నిర్వహణ , ప్లానింగ్ పై దృష్టి పెట్టాలన్నారు. రాబోయే 45 రోజులు చాలా కీలకమన్నారు. చంద్రబాబులా తాము తప్పుడు హామీలు ఇచ్చి విస్మరించలేదని, ఇచ్చిన హామీలే అమలు చేసి చూపించామనే అంశాన్ని ఇంటింటికీ వెళ్లి చెప్పాలని, జగన్ ఉంటేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ఇంటింటికీ చెప్పాలన్నారు. వైసీపీకి ఓటేయకపోతే సంక్షేమం ఆగిపోతుందని హెచ్చరించాలన్నారు.

జైలు పక్షి చంద్రబాబా నన్ను విమర్శించేది?

అవినీతి కార్యకలాపాల్లో సిద్ధహస్తుడిగా జైలు ఊచలు లెక్కపెట్టి, జైలుకూడు తినొచ్చిన మాజీ సీఎం చంద్రబాబునాయుడు నిజాయితీగా రాజకీయాలు చేసే తనపై ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.

# జిల్లాలో 1.73 లక్షల మంది రైతులకు రూ.35.27 కోట్ల లబ్ది

**1,71,215 మంది రైతులకు రైతు భరోసా**

**రూ. 34,83,29.500లు.**

**2,133 మంది రైతులకు సున్నా వడ్డీ రూ.43,78,366లు**

పాడేరు, ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్ :రైతు భరోసా, సున్నా వడ్డి రాయితీ కింద జిల్లాలో 1.73 లక్షల మంది రైతులకు రూ.35.27 కోట్లు లబ్ది చేకూరిందని జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట పేర్కొన్నారు. వరుసగా ఐదో ఏడాది వైయస్ ఆర్ రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి సి. ఎం. క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి రైతుల ఖాతాలకు బుధవారం జమ చేసారు. రైతు భరోసా జమ కార్యక్రమం ప్రత్యక్ష ప్రచారాన్ని కలెక్టరేట్ నుండి వీక్షించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీ 2021-22 ఆర్థిక సంవత్సరానికి 1119 మంది రైతులకు రూ. 22.97 లక్షలు, ఖరీఫ్ 2022 సంవత్సరానికి సంబంధించిన 2133 మంది రైతులకు రూ.43.78 లక్షలను సున్నా వడ్డీని ప్రభుత్వం జమ



చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్.సంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, సహాయ సంచాలకులు శ్రీనివాస,వ్యవసాయాధికారులు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నక్క ప్రవీణ్ కు మేరేజ్ చేసే లైసెన్స్ పట్టా అందజేత

**పాడేరు,ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్** :రాష్ట్రంలో 15మంది పాస్టర్లకు క్రిస్టియన్ వివాహాలు చేసేందుకు అనుమతి మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా అల్లూరి జిల్లాలో రంపచోడవరం మండలంలో గల ఆంధ్ర ఇవాంజిలికాల్ లూథరిన్ చర్చ్ రంప పరిశ్ కు చెందిన నక్క ప్రవీణ్ కు ఇండియన్ క్రిస్టియన్ మేరేజ్ లైసెన్స్ ను మంజూరు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ప్రవీణ్ కు ఉత్తర్వులు జారీ చేసారు.

# చార్మింగ్ కిడ్స్ స్కూల్లో అలరించిన సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్



పాయకరావుపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్.జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని పాయకరావుపేట పట్టణంలో ఉన్న చార్మింగ్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ అందరిని అలరించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని పిల్లలు తయారు చేసి ప్రదర్శించినటువంటి వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులను తిలకించారు. సైన్స్ ఫెయిర్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ రవిచంద్ర మౌళి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



దుంబ్రిగుడ, ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్ : స్థానిక ఎమ్మెల్యే పాల్గుణ జన్మదిన వేడుకలు స్థానిక మండల కేంద్రంలో అల్లూరి జిల్లా పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ ఎం శ్రీరాములు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన కేకును కట్ చేసి కార్యకర్తలు నాయకులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ మాజీ మండల అధ్యక్షుడు, శెట్టి గోపాల్, వైస్ ఎంపీపీ ఎస్ ఆనంద్, ఎంపిటిసి విజయ, సర్పంచ్ లు వి వెంకటరావు,జి నాగేశ్వరావు, ఉప సర్పంచ్ జగ్గు నాయుడు, కోపరేటివ్ బ్యాంక్ మండల చైర్మన్ మొద్దు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరీష్ విద్యానికేతన్‌లో సైన్స్ ఎగ్జిబిషన్





గాజువాక,ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్: సైన్స్ డే పురస్కరించు కునీ 76 వార్డు గాంధీ నగర్ లో ఉన్న గిరీష్ విద్యాని కేతన్ స్కూల్ లో బు దవారం విద్యార్థులచే సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు పాల్గొని ప్రారంబించారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిషన్ ను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే చిన్నారులు తమ ప్రతిభలను కనబరచడం వలన భవిసత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని కొనియాడారు. కార్య క్రమం లో పాటసాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, విద్యార్థులు, తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలిలో ఘనంగా టైలర్స్ డే



భీమునిపట్నం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ నూకంబిక టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం టైలర్స్ డే ఘనంగా జరుపుకొన్నారు. టైలర్ సోదరులందరికీ శుభాకాంక్షలు ప్రతి ఏడాది వలె ఈ ఏడాది కూడా స్థానిక శివాలయం నుండి గంటస్తంభవం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు ఎమ్.శ్రీనివాసరావు, కార్యదర్శి ఎమ్.హరి, కోశాధికారి ఎస్. వెంకట్రావు, ముఖ్య సలహాదారులు ఎస్. ఎమ్. మొహిద్దిన్, జి.నారాయణ రావు తదితర టైలర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# చాపరాయి జలపాతంను సందర్శించిన భువనేశ్వరి



దుంబ్రిగుడ, ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్ :ఏజెన్సీ పర్యటనలు భాగంగా అరకు నుంచి పాడేరు వైపు వెళ్తున్న నారా భువనేశ్వరి మండలంలోని పర్యాటక ప్రాంతమైన చాపరాయి జలపాతంను సందర్శించింది. కొంతసేపు జలపాతాన్ని తిలకించి, కార్యకర్తలతో ముచ్చటించింది . అనంతరం ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారం చేపడితే మన్యం ప్రాంత పర్యాటక ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ నిలబెట్టిన అభ్యర్థికి నాయకులు కార్యకర్తలు అందరూ సమయం చేసు కొని పార్టీ గెలుపుకు పనిచేయాలని ఆ పార్టీ నాయకులకు ఆమె సూచిం చింది. సందర్శించిన ఆమెకు స్థానిక పోతంగి ఎంపిటిసి ఏం గీత స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ దొన్నుదొర,ఆ పార్టీ మండల అధ్యక్షుడు టి సుబ్బారావు, మాజీ ఎంపీపీ ధన్నిరావు, టి ఎన్ టి యు సి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం స్వామి, నాయకులు ఏం సింహాద్రి, వి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎం.పీ.పీ పాఠశాలలో ఆర్.ఓ వాటర్ ప్యూరిఫైయర్‌ను ప్రారంభించిన వైసీపీ నాయకులు



పాయకరావుపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్:నాడు నేడు కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట పాత హరిజనవాడలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో లక్ష రూపాయల విలువ గల ఆర్.ఓ వాటర్ ప్యూరిఫైయర్ ను వైసిపి జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయి బాబా, జడ్పిటిసి లంక సూర్యనారాయణ,ఉప సర్పంచ్ జగతా శ్రీను ప్రారంభించారు. ఈ సందర్భంగా దగ్గుపల్లి సాయి బాబా మాట్లాడుతూ విద్యా వ్యవస్థకు పెద్దపీట వేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక్క వైసిపి ప్రభుత్వమేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ జి.రత్నకుమార్,హెచ్.ఎం సి.హెచ్ మెరిసి గ్రేస్, ఉపాధ్యాయులు జి.సత్య శ్రీనివాస్,ఎస్.అనంతలక్ష్మి, అప్పలనాయుడు,వార్డ్ మెంబర్లు పిరాది రాజు,ఎల్. సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ చేతి వృత్తుల వారు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్**



పాడేరు,ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్ : సాంప్ర దాయ చేతివృత్తులకు ఆదరణ తగ్గుతున్న నేపధ్యంలో వారి సాంస్కృతికవారసత్వాని సంరక్షి0చుకోవలసిన అవసరం ఉందని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ కోరారు. అందులో భాగంగా సాంప్రదాయ చేతి వృత్తులవారు పారిశ్రామికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. బుధవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో సూక్ష్మ, చిన్న మధ్యతరగతి ఎంటర్ ప్రైజెస్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పిఒ మాట్లాడుతూ, సరైన శిక్షణ లేని కారణంగా కళాకారులు వారి వారి వృత్తులలో వెనుకబడి పోతున్నారని, వీరికి సరైన శిక్షణ ఇచ్చి, ప్రస్తుత అవసరాలకు తగినట్లు వస్తువులు తయారు చేయటం, తయారీ వస్తువులకు మరింత వాల్యూ పెంచి, మార్కెట్ సౌకర్యం కల్పించడం ద్వారా వారిని ఆర్థికంగా ఎదిగే విధంగా తీర్చి దిద్దడమే పిఎం విశ్వకర్మ పథకం ప్రదాన ఉద్దేశ్యం అన్నారు. గుర్తించబడిన వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, స్వర్ణకారులు, తాపీ పనివారు, మంగలి, చాకలి, టైలరింగ్ తదితర 18 సాంప్రదాయ వృత్తులలో నిమగ్నమైనవారికి పిఎం విశ్వకర్మ పథకం ద్వారా లబ్ది చేకూర్చటం జరుగుతుందన్నారు. ఆయా చేతివృత్తుల వారికి సరైన శిక్షణ ఇచ్చి మొదటి దశలో లక్ష రూపాయలు, రెండవ దశలో రెండు లక్షల రూపాయలు స్వల్ప వడ్డీకి రుణాలు అందించడం జరుగుతుందన్నారు. శిక్షణా కాలంలో స్టైపెండ్ తో పాటు టూల్ కిట్ అందించడం జరుగుతుందని, 18 సంవత్సరాల వయసు నిండి ఆసక్తి గల 18 రంగాల సాంప్రదాయ చేతివృత్తుల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిఒ కోరారు. జిల్లాలో ఇప్పటివరకు కేవలం 9,300 మంది మాత్రమె ఈ పథక కింద నమోదు చేసుకున్నారని, పాడేరు డివిజన్ ఫరిధిలో 5,500 మంది నమోదు చేసుకున్నారని వివరించిన పిఒ గ్రామ సచివాలయాల ద్వారా అత్యధిక మంది నమోదు చేసుకొనే విధంగా చైతన్య పరచాలని సూచించారు. ఐతే ఈ పథకం కింద తీసుకున్న ఋణం అదే పనికి వినియోగించి ఆర్థికంగా ఎదగాలని, వేరే పనులకు వినియోగించరాదని సూచించారు. ఈ పథకం కింద నమోదు చేసుకున్న వారికి వారి పంచాయతీల ఫరిదిలోనే శిక్షన్ ఇవ్వటం జరుగుతుందన్నారు. విశాఖపట్న0 ఎంఎస్ఎంఇ సహాయ సంచాలకులు డివిఎస్ఆర్ మూర్తి మాట్లాడుతూ, పిఎంవిశ్వకర్మ పథకం గూర్చి అవగాహన కల్పించారు. ఈ పథక ద్వారా లబ్ది పొనే విదాన0, తదితర అంశాలపై విశదీకరించారు. ఈ అవగాహన సదస్సులో ఎంఎస్ఎంఇ ప్రతినిధి పి నాగ కుమార్, జిల్లా పరిశ్రమ కేంద్రం జిఎం శ్రీవాణిధర్ రామన్, ఏడి ఎం. నవీన్ కుమార్, డిఆర్డిఎ ప్రాజెక్ట్ అధికారి వి. మురళి, డివిజినల్ పంచాయతి అధికారి పిఎస్ కుమార్, పలువురు ఔత్సాహిక ఎంటర్ప్రెన్యూయర్స్, తదితరులు పాల్గొన్నారు

# సూర్య పార్వతీపురం

# ఘనంగా బేబీ నాయన కుమార్తె పుట్టినరోజు వేడుక

## నిరాశ్రయుల నడుమ కేక్ కట్ చేసిన మజ్జి బ్రదర్స్

**పార్వతీపురం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** బొబ్బిలికోటలో బుధవారం ఆనందపు ఘడియలు చోటు చేసుకున్నాయి ఒకేరోజు ఆ ఇంట సుజయ్ కృష్ణ రంగారావు వివాహ దినోత్సవ వేడుక తో పాటు బొబ్బిలి ప్రాంత ముద్దుబిడ్డ అభాగ్యులు అడిగిందే తడవుగా ఉదారతను ప్రకటిస్తూ ఆదుకునే నైజం కలిగిన బొబ్బిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బేబీ నాయన గారాల పట్టి మేధా పుట్టినరోజు సందర్భంగా కోటలో అభిమానులు పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యుల నడుమ సంబరాలు జరుపుకున్నారు. పార్వతిపురం పట్టణంలోని మజ్జి బ్రదర్స్ గా పేరుగాంచిన అన్నదమ్ములు మజ్జి కృష్ణమోహన్ మధ్య వెంకటేష్ లు బొబ్బిలి కోటతో అవినావభావ సంబంధం కలిగి గత 20 ఏళ్లుగా ఆ కుటుంబంలో మనుషులుగా మేలుకు తూ రాజులతో అనునిత్యం సానిత్యాన్ని సంబంధ బాంధవ్యాలను కొనసాగిస్తూ వస్తున్న మజ్జి బ్రదర్స్ బుధవారం బొబ్బిలి కోట పండగలను తమ సందడిగా చేసుకొని శుభదినం పురస్కరించుకొని పట్టణంలోని నిరాశ్రయుల వసతి గృహంలో నిరుపేద వృద్ధ ఆశ్రమంలో వారితో కలిపి కేక్ కట్ చేయడంతో పాటు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఘనంగా శుభదినాన్ని జరుపుకోవడం జరిగింది. పార్వతీపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో యావత్ కార్యక్రమాన్ని మధ్య బ్రదర్స్ కృతజ్ఞతాపూర్వకంగా కొనసాగించారు. ఈ సందర్భంగా బోనాల మధ్య బ్రదర్స్ తో పాటు పట్టణంలోని కార్యకర్తలు నాయకులు జనసేన నాయకులతో కలిసి కేక్ కట్ చేసి నిరాశ్రయులకు తినిపించి ఆనందాన్ని పంచుకున్నారు అలాగే స్వయానా నాయకులు తమ చేతులతో వడ్డించి నిరాశ్రయుల ఈ పూట ఆకలిని తీర్చి వారి ఆశీస్సులను పొందడం గమనార్హం. ఈ సందర్భంగా బోనాల మాట్లాడుతూ తమ ఎంత పుట్టిన రోజులు జరుపు కోవడం గుర్తింపుగా పదిమందికి ఈ తరహా మంచి పనులు చేయడం ఆనవాయితీగా వస్తుంటుందని అయితే మజ్జి బ్రదర్స్ తమ ప్రియతమ నాయకులు అన్నదమ్ముల సమానులైన బొబ్బిల రాజవంశీల శు భదినాలను తమ కార్యక్రమాలుగా భావించి చేపట్టడం వారి పట్ల ఉన్న అంకితభావాన్ని సూచిస్తుందని ఇది చాలా శుభ పరిణామం అన్నారు.



కార్యక్రమ నిర్వాహకులు మజ్జి బ్రదర్స్ మాట్లాడుతూ బొబ్బిలి రాజ వంశీలతో తమ అనుబంధం ఈనాటిది కాదని వారి ఇంట ఏ శుభ కార్యక్రమం అయినా తమ కార్యక్రమంగా భావిస్తూ ముందుకు వెళ్తామని వారి దేశాలతో తమ రాజకీయ అడుగులు ఉంటాయని అదే విధంగా బొబ్బిలి రాజులు కూడా తమ పట్ల ప్రేమ అభిమానాలతో ఉంటారని గుర్తు చేసుకున్నారు బొబ్బిలి రాజుల ఆధ్వర్యంలో వారి సహాయ సహకారంతో దిశా నిర్దేశంతో పార్వతీపురం నియోజకవర్గంలో కూడా తెలుగుదేశం పార్టీకి సంపూర్ణ గెలుపు అవకాశాలు లభిస్తాయని ముఖ్యంగా బలిజిపేట సీతానగరం పార్వతీపురం పట్టణంలో బొబ్బిలి రాజుల ప్రభావం స్పష్టంగా ఉండి ఆయా కుటుంబాలపై ఉన్న ఆధార అభిమానాలు మూలంగా ఆయా ప్రాంత ప్రజలు తెలుగుదేశం పార్టీ నేత విజయ్ చంద్రకు ఆశీర్వదిస్తారని రానున్న ఎన్నికల్లో అది సఫలీకృతం అయి అభ్యర్థి గెలుపు తధ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బార్నాల సీతారాం పోల సత్యనారాయణ కౌన్సిల్ సభ్యులు గౌరి నాయుడు కోరాడ నారాయణ రావులు మండల పార్టీ నాయకులు బోను చంటి, విష్ణుమూర్తి నాయుడు శ్రీరామ్ నైట్ షెల్టర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి ఒకటి నుండి ఎంఎస్ఎంఈల సర్వే

**పార్వతీపురం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** వచ్చే నెల ఒకటో తేదీ నుండి 20వ తేదీ వరకు మధ్యతరహా, చిన్న సూక్ష్మ పరిశ్రమలు (ఎం ఎస్ ఎం ఈ) పై సర్వే చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేస్తూ పనితీ రు మెరుగుపరచడం, అభివృద్ధి వేగవంతం చేయడం లపై కేంద్ర ప్రభుత్వ పథకం కింద ర్యాంప్ కార్యక్రమం ఫిబ్రవరి 15వ తేదీ నుండి దేశవ్యాప్తంగా సర్వే జరుగుతుందని పేర్కొన్నారు. సర్వేల ద్వారా తయారీ సేవా వాణిజ్య రంగాలలో సంస్థలకు డిజిటల్ ప్లాట్ ఫామ్ లోకి తీసుకు వెళ్ళటం ఏపీ ఎంఎస్ఎమ్ఈ వన్ పోర్టలకు అనుసంధానం చేసి ఆయా పరిశ్రమల వృద్ధిపరచటం జరుగుతుందని పేర్కొన్నారు. సర్వే కార్యక్రమా లను గ్రామీణ ప్రాంతంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పట్టణ ప్రాంతంలో వార్డ్ అమ్యూనిటీ సెక్రటరీలు మార్చి 20 వరకు చేపడతారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పేదలకు అండగా జగన్మోహన్ రెడ్డి చైర్ పర్సన్ ఈశ్వరమ్మ



**సాలూరు, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు అండగా ఉంటుందని మున్సిపల్ చైర్ పర్సన్ పి ఈశ్వరమ్మ అన్నారు బుధవారము ఉదయం 13వ వార్డు సచివాలయము కోమటి పేట డబ్బు వీధి వార్డు ప్రజలకు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 25 లక్షలు రూపాయలు వైద్య సేవల కోసం నిధులు వినియోగించుకోవచ్చునని అన్నారు కిడ్నీ మార్పిడి గుండె జబ్బులు సర్జరీలు కార్పొరేటు ఆసుపత్రుల్లో ఉచితంగా వినియోగించుకోవచ్చునని అన్నారు ఇతర రాష్ట్రాల్లో చెన్నై ముంబై బెంగళూరు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్య సేవలు చేసుకోవచ్చని అన్నారు ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు వ్యాధిగ్రస్తులకు బిపి షుగర్ ఈసీజీ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులు పంపిణీ చేశారు అనంతరం మున్సిపల్ హై స్కూల్ సైన్స్ డే వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులు చైర్ పర్సన్ చేతుల మీదగా పంపిణీ చేశారు రోగులకు సాలూరు సిహెచ్ వైద్యాధికారులు తనిఖీలు నిర్వహించారు అనంతరము రోగులకు మధ్యాహ్న భోజన సదుపాయము కల్పించారు ఈ కార్యక్రమానికి కమిషనర్ ప్రసన్న కుమారి మున్సిపల్ రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలి

## తెదేపా నియోజకవర్గ ఇన్చార్జి బోనెల

**పార్వతిపురం రూరల్, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల లో పార్టీ ఘనవిజయం సాధించాలంటే క్షేత్రస్థాయిలో ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని, ముఖ్యంగా పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నియోజకవర్గ ఇన్చార్జ్ బోనాల విజయ్ చంద్ర అన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షులు బోన్ చంద్రమౌళి అధ్యక్షతన బుధవారం మండలం లోని పెద్ద బండపల్లి గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు, మాజీ సర్పంచ్, ఎంపీటీసీతో విజయ్ చంద్ర ముఖాముఖి అయ్యారు. ప్రస్తుతం వైసీపీ పాలన మూలంగా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని ఏ వర్గానికి కూడా న్యాయం చేయకుండా కేవలం రాజకీయ కక్ష సాధింపు జరిగింది అని ఆరోపించారు. మళ్లీ రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రము యొక్క దశ దిశ మారుతుందని ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి వారిలో అవగాహన తీసుకొచ్చి ప్రతి ఒక్క ఓటును తెదేపా జనసేన ఉమ్మడి ప్రభుత్వానికి పడేలా చూడాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఏ సమస్య వచ్చినా నేనున్నా నంటూ ముందు ఉంటానని, ఏ విషయంలో అధైర్య పడద్దని ఎన్నికలవేళ



మరిన్ని రాజకీయ కక్ష సాధింపులు అధికమవుతాయని అన్నిటికీ సిద్ధపడి కార్యకర్తలు, నాయకులు ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు ఆ పార్టీ నాయకులు వెంకట్ నాయుడు, గురజాన చంద్రమౌళి మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రహదారి సౌకర్యం కల్పించండి

**పార్వతిపురం రూరల్, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణం పూర్తి చేసుకోబోతున్న టెక్కుగృహ సముదాలకు వెళ్లేందు కు ఆ శాఖ అధికారులు స్పందించి రహదారి సౌకర్యం కల్పించాలని సిపిఎం నాయకులు పాకాల సన్యాసి అన్నారు. ఈ నిర్మాణ పనులను బుధ వారం ఆ పార్టీ నాయకులు పరిశీలించారు. మండలంలోని అడ్డాపు సేల పంచాయతీ పరిధిలో 16 బ్లాక్ లో మున్సిపాలిటీకి సంబంధించి 768కో గృహాల నిర్మాణం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నిర్మాణ పనులు చివరకు దశకు చేరుకోవడంతో రానున్న లో వీటిని లబ్ధిదారులకు అందిం చేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది అయితే ప్రధాన అంశమై న రహదారి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ పరిశీలనలో ఆ పార్టీ నాయకులు లబ్ధిదారులు ఉన్నారు.

# సరుకులు సక్రమంగా అందించాలి

**పార్వతిపురం రూరల్, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** ప్రతి కార్డుదారుడికి సరుకులను సక్రమంగా సమయానికి అందేలా చూడాలని ఈ విషయంలో డీలర్లు కీలకంగా వ్యవహరించాలని తాసిల్దార్ కే ఆనందరావు అన్నారు. బుధవారం తన కార్యాలయంలో మండలానికి చెందిన తాప్సి షాప్ డీలర్లతో అలాగే సరుకులు రవాణా చేస్తున్న దారులతో సమావేశం నిర్వహించారు. నిర్ణీత సమయంలోగా కార్డుదారులకు ప్రభుత్వ అందజేస్తున్న నిత్యరసార సరుకులు సక్రమంగా అందాలని ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పమన్నారు. ఎక్కడ కూడా అవకతవకలు జరగకుండా రెండు శాఖల అధికారులు సమన్వయంగా కార్డుదారులకు న్యాయం చేయాలన్నారు ఈ సమావేశంలో టీఎస్ డ్యూటీ హరి రమణ తో పాటు ఆర్ఐ డీలర్లు పాల్గొన్నారు.



17 సూర్య
విజయనగరం

# జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమం

బొబ్బిలి, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం బొబ్బిలి మండలం, కోమటిపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి సూర్యకుమారి లిసర్.సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పిదప ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ "భరతమాతముద్దుబిడ్డ, శాస్త్రసాంకేతి కరంగాల్లో విశిష్టమైన పరిశోధనలు, ప్రయోగములనుజరిపి విశేషకృషిచేసి, మానవాళికి శాస్త్రవిజ్ఞానికప్రయోజనాఫలములను పండించి అందించిన ప్రఖ్యాత భౌతికశాస్త్రవేత్త, భారతదేశమొట్టమొదటి నోబెల్ భౌతిక శాస్త్రబహుమతిగ్రహీత, మాన్యశ్రీ భారతరత్న చంద్రశేఖరవేంకటరామన్ (సర్ సి.వి.రామన్) "రామన్ ఎఫెక్టు"ను కనుగొని ధృవీకరణచేయబడిన సుదినం అన్నారు. అలాగే విజ్ఞానశాస్త్ర అభివృద్ధిలో సర్ సి.వి.రామన్ కృషిని, పాత్రను కొనియాడారు. విద్యార్థులు బాల్యం నుండే విజ్ఞాన శాస్త్రం పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబరచి, శాస్త్రీయ దృక్పధం తో ముందుకు సాగాలన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు ఎస్ శివన్నారాయణ, శ్రీ సిహెచ్ వెంకట రమణ పర్యవేక్షణలో డ్రాయింగ్ మాస్టర్ సునీల్ విద్యార్థులచే రూపొందించిన " సైన్స్ లోగో " ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల



సిబ్బంది సెక్రెటరీ ఎం. ఉమా మహేశ్వరరావు, శ్రీమతి ఆర్. వినోదిని, సత్యవతి, బి. గంగారావు, దాసరి వెంకట నాయుడు, ఆర్. చంద్ర శేఖర్, ఎం. రాజేశ్వరి, కె ఎన్ పవన్ కుమార్, అన్నపూర్ణ పాల్గొన్నారు.

# చాప కింద నీరులా ఇందిరమ్మ కాలనీలో ఇల్లు స్థలాలు కబ్జా

## రెచ్చిపోతున్న ఆక్రమణదారులు

బొబ్బిలి, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్: ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమణదారులు దర్జాగా కబ్జా చేస్తుంటే సంబంధిత రెవెన్యూ యంత్రాంగం తమకు ఏమీ తెలియనట్లు వ్యవహరించడం సిగ్గుచేటని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట. అప్పన్న ,సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం పత్రిక ప్రకటన లో మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో జరుగుతున్న భూకబ్జాలపై గతంలో స్పందించిన రెవెన్యూ యంత్రాంగం ఏదైతే కబ్జాల గురయ్యాయో అటువంటి స్థలాలపై స్థలాలపై ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. వాటిని కొంతమందిలి భూకబ్జాదారులు అధికార పార్టీ నాయకులు పేర్లు చెప్పుకొని ఆ యొక్క ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను పక్కనపెట్టి యధాతధంగా ఇళ్ల కట్టడాలు చేపడుతున్నారని ఆరోపించారు .భూ కబ్జాదారులు బరితెగించి అధికార పార్టీ నాయకుల అండదండలతో రెవెన్యూ మరియు మున్సిపల్




యంత్రాంగాలకే చుక్కలు చూపెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కే సత్యనారాయణ హరి పాల్గొన్నారు.

# బొబ్బిలి శ్రీ చైతన్యలో జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవ ఉత్సవాలు

బొబ్బిలి, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్: అత్యున్నత చరిత్ర గల బొబ్బిలి పట్టణంలో స్థానిక చర్చి సెంటర్ నందు గల చారిత్రక విజయాలకు అగ్రగామి అయిన శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం భారతదేశ ప్రముఖ జాతీయ శాస్త్రవేత్త శ్రీ సర్ సివి రామన్ జన్మ దినోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ విజ్ఞాన శాస్త్ర ఉత్సవాలు చూపరులను సందర్శకులను అతిధులను ముఖ్య అతిథులను అబ్బుర పరిచే విధంగా అత్యద్భుతంగా జరిగాయి. ఈ సైన్స్ డే ఉత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులు మొత్తంగా భౌతిక రసాయన జీవ శాస్త్రాలకు సంబంధించి 243 సైన్స్ ఆవిష్కరణలు ప్రదర్శించారు. ఈ ఉన్నత కార్యక్రమానికి బొబ్బిలి మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి , మరియు బొబ్బిలిలో పేరెన్నిక గన్న ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ జి. సునీత ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి, సైన్స్ యొక్క ఉన్నతి, గొప్పతనం, ఆవశ్యకత మొదలగు విషయాలపై ఉపన్యసించి విద్యార్థులు తమలో గల నైపుణ్యతకు నిదర్శనంగా ఆవిష్కరించారు. అనంతరం వివిధ సైన్స్ ఆవిష్కరణలను, వారిలో గల సృజనాత్మకతను మెచ్చుకున్నారు. మొత్తంగా నెలకొన్న 243 ఆవిష్కరణలో రైల్వే ప్రమాదాలను నివారించే ఆటోమెటిక్ రైల్వే గేటు ప్రాజెక్టు, విద్యుత్తు వృధాను అరికట్టే లైట్ ట్రాకింగ్ అలారమ్ ప్రాజెక్ట్, ఆమ్లాలను క్షారాలును వేరు చేసే పీహెచ్ కలెక్షన్, వ్యవసాయ రంగంలో విత్తనం జల్లడం దగ్గర నుండి పంటను వేరు చేసే ప్రక్రియ వరకు చేయగల మోడ్రన్ రోబో ప్రాజెక్ట్ ఈ కార్యక్రమానికే ముఖ్య ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ కోట మురళీధర్ ఫిజిక్స్ ఈ సృష్టికి శరీరమైతే, బయాలజీ ఈ సృష్టికి ప్రాణము వంటిదని తెలిపారు .ఈ ఫిజిక్స్ బయాలజీ అనే శరీర ప్రాణాలు గల ఈ సృష్టిని కదిలించేది కెమిస్ట్రీ అని, సైన్సు లేకుండా మానవ అభివృద్ధిని అస్సలు ఊహించలేమని, మానవజాతి మనుగుడకు అభివృద్ధికి సైన్సు ఎంతో



ప్రాముఖ్యమైనదని అన్నారు .విద్యార్థులు ఇంకెన్నో నూతన ఆవిష్కరణలు కనుగొని సి.వి.రామన్ అబ్దుల్ కలాం వంటి వారై దేశానికి వన్నెతెచ్చే వ్యక్తులుగా ఎదగాలని ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్, పాఠశాల డీన్ దుర్గాప్రసాద్, సహాయక డీన్ పాదాల నాయుడు, ఇన్చార్జ్ ప్రసాద్, ఫిజిక్స్ హెచ్ఓడి నాగేంద్ర, కెమిస్ట్రీ హెచ్ ఓ డి అప్పల నాయుడు, బయాలజీ హెచ్ ఓడి సూర్యనారాయణ, సోషల్ హెచ్ఓడి పాపారావు, మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర బృందము విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నూతన ఆవిష్కరణలు చేసిన విద్యార్థులను పాఠశాల ఏజీఎం శ్రీ సురేష్, ఆర్ ఐ శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ బాలరాజు అభినందించారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని

# పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ మురళి



బొబ్బిలి, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్: బొబ్బిలి పట్టణం గొల్లపల్లి జంక్షన్ సచివాలయ పరిధిలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ -2 క్యాంప్ ను బుధవారం బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ రావు సందర్శించి,వైద్యులతో మాట్లాడారు.అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.విద్యా,వైద్య రంగాలకు సంబంధించి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరచడమే కాకుండా ఏటా వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని,పెరిగిన జనాభా,వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో వైయస్సార్ హెల్త్ సెంటర్లను నిర్మించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలన్నదే లక్ష్యమన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో వైద్యం అందక పేదలు చనిపోతున్నారని పలు సంఘటన చూసి తన తండ్రి ప్రారంభించిన ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత విస్తరించారన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి విడత విజయవంతం కావడం.ప్రజల నుంచి మంచి స్పందన లభించడంతో రెండో విడతను ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డ్ కౌన్సిలర్ సావు శారదా, కో ఆప్షన్ మెంబర్ తెర్లి సత్యారావు మరియు మున్సిపల్ టిపిఆర్ ఓ జగన్మోహన్ రావు, వైద్య సిబ్బంది, సచివాలయం కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై చెత్తలు వేస్తే చర్యలు తీసుకుంటామని

# మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి



బొబ్బిలి, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్: రోడ్ల పై బహిరంగంగా చెత్తను వేస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి హెచ్చరించారు.ఈ మేరకు బుధవారం కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా పర్యావరణ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో ఆకుల రెల్లి వీధి, సంఘ వీధి, చాకలి వీధి మరియు పాకి వీధి ఏరియాలలో పర్యటించారు. అనంతరం ఆకులరెల్లి వీధి, చాకలి వీధి ఏరియాలలో కాలువలు మరియు కల్వర్టులను పరిశీలించారు, కాలువలలో సిల్ట్ తొలగించాల్సిందిగా ఆదేశించారు, బహిరంగ ప్రదేశాల్లో ఉన్న చెత్తలను తొలగించాలని ఆదేశించారు. రోడ్ల పైన బహిరంగంగా చెత్తలు వేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పాకి వీధిలో సీవెజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మించాల్సిన స్థలాన్ని పరిశీలించారు.

## పశుసంవర్ధక శాఖపథకాలు అమలుపైసమీక్ష

### పశుసంవర్ధక శాఖఏడిగణపతి రావువెల్లడి



గరుగుబిల్లి, ఫిబ్రవరి28, మేజర్ న్యూస్: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం అమ లు చేస్తున్న పథకాలపై మండల కేంద్రంలోని ఏరియా పశువైద్య శాలలో బుధవారం ఆయా గ్రామాల పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గరుగుబిల్లి ఏరియా పశు వైద్యశాల అసి స్టెంట్ డైరెక్టర్ బి గణపతిరావు మాట్లాడుతూ గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలను నిర్దేశించిన సమయంలో గా రైతులకు అందజేయాల్సి ఉందన్నారు. మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ మాట్లాడుతూ పశువులుకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయాల్సి ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో పశువైద్య సిబ్బం ది మంత్రబుడ్డి శ్రీరాములునా యుడు, ఏ వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గుడివాడ పై వంగలపూడి

# అనిత చేసిన వ్యాఖ్యలను ఖండించిన జడ్పిటిసి



పాయకరావుపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్:రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత చేసిన వ్యాఖ్యలను జడ్పిటిసి లంకా సూర్యనారాయణ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా పాయకరావుపేట వైకాపా మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశం లో ఆయన మాట్లాడుతూ అడ్డురోడ్డు లో జరిగిన సిద్ధం సభలో ఐ.టీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడిన మాటలను అనిత తప్పుగా అర్థం చేసుకున్నారని అన్నారు.తెలుగుదేశం పార్టీ,నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఏం చేశారో తెలపాలని, పోనీ ఐదేళ్ళు ఎమ్మెల్యేగా చేసిన అనిత నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేసిందో తెలపాలని అన్నారు.వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి తాను చెప్పగలనని,చర్చకు వంగలపూడి అనిత సిద్ధమా అని సవాల్ విసిరారు.పెద్ద స్థాయి వ్యక్తుల గురించి మాట్లాడేటప్పుడు గౌరవంగా మాట్లాడాలని లేదంటే ప్రజలే ఓట్ల రూపంలో టిడిపికి బుద్ధి చెప్తారని అన్నారు. 2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది వైసిపి ప్రభుత్వమేనని,టిడిపి ఓటమి ఖాయమని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జొన్నకూటి సూరిబాబు,సలికే అచ్చిరాజు,బోడపాటి గోవిందు, వేమగిరి లక్ష్మణరావు,తుమ్మలపల్లి సతీష్,గుల్లా నాగు,కుంద్రపు శ్రీనివాసరావు,కాకాడ కృష్ణ,పులి సీతారత్నం,నెలపర్తి నాగరాజు,రావాడ బాబ్జి,చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పాటుచేసిన కుళాయి కనెక్షన్లను ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:నగరంలోని 46,45, 48 డివిజన్లో నూతనంగా ఏర్పాటుచేసిన కుళాయి కనెక్షన్లను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రారంభించారు. ఈరోజు ఆయా ప్రాంతాలకు చేరుకున్న ఆయనకు స్థానిక నాయకులు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. కణపాక, కేఎల్ పురం, గాజులరేగ ప్రాంతాలలో కొళాయి కనెక్షన్లు ప్రారంభించి ప్రజలకు నీటి వసతిని కల్పించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన కుళాయి కనెక్షన్లను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు కనీస అవసరాలను తీర్చడంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. 48వ డివిజన్ కార్పొరేటర్ నడిపిల్లి ఆదినారాయణ, పిఏసిఎస్ డైరెక్టర్ మధు మాట్లాడుతూ తమ ప్రాంతాలలో ఎన్నో ఏళ్లుగా నీటికి ఇబ్బందులు ఎదుర్కొనే వారని అన్నారు. సమస్యను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే సమస్య పరిష్కారానికి చొరవచూపారన్నారు. ఐదేళ్లలో నగరం ఎంతో అభివృద్ధి చెందిందని మరో 5 ఏళ్లపాటు ఆయనకు అవకాశం ఇస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతూ సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతారనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లయాయాదవ్, స్థానిక కార్పొరేటర్లు బొద్దూరు గోవిందమ్మ, తాళ్లపూడి సంతోషి కుమారి,పట్నాన పైడిరాజు, వైసీపీ నాయకులు కనుగల రాజా, బొద్దూరు లక్ష్మణరావు, తాళ్లపూడి పండు, జోనలి ఇంచార్జి తమ్ము తదితరులు పాల్గొన్నారు

## సీతంలో ఘనంగా జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు




విజయనగరం టౌన్, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్: స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలకు సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, కెమిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. శరత్ చంద్ర బాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 జాతీయ సైన్స్ దినోత్సవ నేపథ్యమైన "ఇండిజినెస్ టెక్నాలజీ ఫర్ వీక్షిత్ భారత్" గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథి చేతులు మీదుగా బహు మతులు ప్రధానం చేయడం జరిగిందితదనంతరం కాలేజీలోని సైన్స్ అధ్యా పకులకు జ్ఞాపికలు అందజేశారుకళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి.శశి భూషణ్ రావు ముఖ్య అతిథిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మొదటి సంవత్సరం విభాగాధిపడాక్టర్ కె.శ్రీలత, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.డి. వి. ఏ. నాయుడు, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## టీడీపీ పార్టీకి ఓటు వేయ్యండి

### మాజీ సర్పంచ్ శ్రీనివాస్



నక్కపల్లి:(మేజర్ న్యూస్) టిడిపి పార్టీ కి ప్రతి ఒక్కరు ఓటు వేసి,అభివృద్ధికి సహకరించాలని మాజీ సర్పంచ్,నియోజక వర్గ మత్స్యకార నాయకులు పిక్కి శ్రీనివాసరావు అన్నారు.బుధవారం రాజయ్యపేటలో బాబు షూరిటీ–భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్ళి టిడిపి మినీ మేనిఫెస్టోలోని పథకాలను వివరించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను వర్తింపజేస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు,ఎంపీటీసీ సత్తియ్య, జనసేన గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పై రావివలసలో ఇంటింటిప్రచారం



గరుగుబిల్లి, ఫిబ్రవరి28, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అరకు పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు మరియు రావివలస ఎంపిటిసి సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్) అన్నారు. మండల పరిధిలోని రావివలస గ్రామంలో శంఖారావం కార్య క్రమంలో భాగంగా క్లస్టర్ ఇన్చార్జిలతో కలిసి డోర్ టు డోర్ వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ గురించి వివరించారు. ఈసంద ర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు లేదా నెలకు మూడు వేల రూపా యలు నిరుద్యోగ భృతి అందజేయడం, అదేవిధంగా స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి పది హేను వేల రూపాయలు చెల్లించడం జరుగు తుందన్నారు. ప్రతి రైతుకు ఏటా20 వేల రూపా యలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగు తుందన్నారు. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం తదితర కార్య క్రమాల గురించి ప్రజలకు తెలియజేయడం జరిగిం దన్నారు. ఈకార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొర్లి కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## అగ్రవర్ణాల్లో కూడా నిరుపేదలు ఉన్నారు

# నిరుపేదల కులం, మతం పేదరికమే

### వారికి అండగా, చేదోడుగా నిలవాలి- బైరా ఫౌండేషన్ చైర్మన్ దిలీప్ చక్రవర్తి



అనకాపల్లి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్: అగ్రవర్ణాల్లో కూడా నిరుపేదలు ఉన్నారని, కాపుల్లో కూడా చాలా మంది ఆర్థికంగా వెనుకబడే ఉన్నారని, నలుగురైదుగురు సంపన్నులు ఉంటే వారంతా అగ్రవర్ణాలు అనడం సరికాదని బైరా ఫౌండేషన్ చైర్మన్ దిలీప్ చక్రవర్తి బైరా అన్నారు. బుధవారం ఆయన నేటి దిన పత్రిక సూర్య ప్రతినిధితో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం మీద అగ్రవర్ణాల్లో కూడా చాలా వరకు ఆర్థికంగా వెనుకబడే ఉన్నారని అన్నారు. ఉదాహరణకి కాపుల్లో కూడా ఎంతో మంది ఆర్థికంగా వెనుకబడే ఉన్నారని, ఒక్క కాపులనే కాదు అన్ని కులాల్లో కూడా ఆర్థికంగా వెనుకబడ్డ వారెందరో ఉన్నారని, వారికి అండగా, చేదోడుగా వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలు నిలవాలని, వారందరూ ఆత్మగౌరవంతో పరిపూర్ణమైన జీవనం సాగించేందుకు సహకరించాలని అన్నారు. ఇటీవల అనకాపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ఎంతోమంది నిరుపేదలను నేరుగా కలవడం, వారి సమస్యలను తెలుసుకున్నానని అన్నారు. అనకాపల్లి జిల్లాలోని కాపుల్లో కూడా ఆర్థికంగా వెనుకబడ్డ వారు ఎందరో ఉన్నారని, మా కుటుంబంలో, మా బంధువుల్లో కూడా చాలా మంది నిరుపేదలే ఉన్నారని, వాళ్లకు అండగా, చేదోడుగా మా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు. అలాగే అన్ని ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారిని కలిశానని, ఎక్కడైనా నిరుపేదల కులం, మతం పేదరికమే అని అన్నారు. పేదరిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ చేయందించాలని ఆయన కోరారు

# ఎన్నికల విధుల నిర్వహణలో నిబద్ధత, సమన్వయం వుండాలి

## -జిల్లా ఎన్నికల శిక్షకులు డి.యం. పి.జయంతి

అనకాపల్లి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్: అధికారులు ఎన్నికల విధుల నిర్వహణలో నిబద్ధత, సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎన్నికల శిక్షకులు పౌర సరఫరాల జిల్లా మేనేజర్ పి. జయంతి చెప్పారు. బుధవారం కలెక్టరు కార్యాలయంలో జిల్లాలోని అధికారులకు నిర్వహించిన శిక్షణా తరగతులలో ఆమె మాట్లాడుతూ చిన్న పొరపాటుకు కూడా అవకాశ మీయకుండా పూర్తి పారదర్శకంగా పని చేయాలన్నారు. వారికి కేటా యించిన విధులు గూర్చి క్షుణ్ణమైన అవగాహన కలిగి వుండాలన్నారు. అసెంబ్లీ స్థాయి మోనటరింగ్ టీమ్, వీడియో వీవింగ్, వీడియో సర్వేలెన్స్, స్టేటస్ సర్వేలెన్స్, అసిస్టెంట్ ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్, ఫ్లయింగ్ స్క్వాడ్, ఎమ్.సి.సి. టీమ్స్, సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు, పోలీసు





అధికారులు తమకు అప్పగించిన విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. నియమ నిబంధనలను పూర్తిగా ఆకలింపు చేసుకోవాలన్నారు. సందేహాలుంటే వెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో కీలకమైన ఎన్నికల నిర్వహణను చేపట్టడం గర్వంగా భావించాలన్నారు. అనంతరం డి.పి.ఆర్.సి. జిల్లా కోఆర్డినేటర్ నాగలక్ష్మి ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి వివిధ విభాగాలలో నియమింప బడిన అధికారులకు విధి నిర్వహణపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందికి ఎన్నికలు విధులపై అవగాహన సదస్సు



పరవాడ ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్:తమ సిబ్బందికి ఎన్నికల ప్రవర్తన నియమావళి విధుల నిర్వహణ వంటి విషయాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు డి.ఎస్.పి కెవి సత్యనారాయణ అన్నారు ఫార్మాసిటీ లో గల ఐల భవనంలో బుధవారం డిఎస్పి సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి ఎన్నికలు విధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి సత్యనారాయణ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది అంతా విధుల పట్ల బాధ్యతతో వెలిగి తమ విధులు నిర్వహించాలని అన్నారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఉద్యోగ బాధ్యతలు ప్రతి ఉద్యోగి నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు .శాంతి భద్రతల విషయంలో శాంతి భద్రతల విషయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు సూచించారు.

# నూకాంభిక ఆలయ అభివృద్ధికి కోటి అరవై లక్షలు మ్యాచింగ్ గ్రాంట్

**క్యూ - కాంప్లెక్స్, మండపం పునర్నిర్మాణం. మంత్రి అమర్‌నాథ్‌కు కృతజ్ఞతలు తెలిపిన దేవస్థానం సిబ్బంది.**

అనకాపల్లి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్: స్థానిక నూకాంభిక అమ్మవారి ఆలయ అభివృద్ధికి సిజీఎఫ్ మ్యాచింగ్ గ్రాంట్ నిధులు కోటి అరవై లక్షలు మంజూరు అయ్యాయని, వీటితో శిధిలమైన క్యూ - కాంప్లెక్స్, మండపం పునర్నిర్మాణం పనులు చేపడతామని ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ తెలిపారు. అనకాపల్లి రింగ్ రోడ్డులో గల మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆలయ సిబ్బంది మంత్రి అమర్నాధ్ ని కలిసి, శాలువ కప్పి అభినందించి, అమ్మవారి ఆశీర్వాదం, ప్రసాదం అందచేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఈఓ, సహాయ కమీషనర్ బండారు ప్రసాద్ లు మాట్లాడుతూ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో శిధిలావస్థలో వున్న క్యూ - కాంప్లెక్స్, మండపం పునర్నిర్మాణం నిమిత్తం సీజీఎఫ్ నిధుల నుండి కోటి రూపాయిల గ్రాంట్ ఇప్పించాలిసిందిగా రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాధ్ ని కోరగా వెంటనే స్పందించి దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకి, కమీషనర్ ఎస్ సత్యనారాయణ కి షిఫార్సు చేయగానే వారు ప్రతిస్పందించి అమ్మవారి దేవస్థానం నుండి మాచింగ్ గ్రాంట్ గా 60 లక్షలు జోడించి మొత్తంగా 1కోటి 60 లక్షలు ఎస్టిమేటెడ్ నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. శ్రీ నూకాంబిక అమ్మువారి దేవస్థానం కి



సంబంధించి సీజీఎఫ్ నిధులు ద్వారా మొట్టమొదటి సారిగా అధిక మొత్తంలో మ్యాచింగ్ గ్రాంట్ 60 లక్షలు మినహాయించి మరో కోటి రూపాయిలు మంజూరు చేయడం గొప్ప విషయమని అన్నారు. ఇందుకు గాను చొరవ తీసుకొని శిఫార్సు చేసి త్వరితంగా సిజీఎఫ్ నిధులు మంజూరు అయ్యేలా కృషిచేసిన మంత్రి గుడివాడ అమర్నాథ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. త్వరలోనే అనుమతులు తెప్పించి, టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, దేవస్థాన ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, ఆడారి ఉమా శ్రీనివాసరావు, కొండూరు రవీంద్రనాథ్, గొల్లవిల్లి నర్సింగరావు, పాము అనురాధ సన్నిబాబు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, మల్లవరపు ఈశ్వర్రావు, అర్చకులు యనమంద్ర శ్రీనివాసు, సిబ్బంది వేగిమురళి తదితరులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యాన్ని కూని చేసిన ఘనత నగరంలో రోడ్ షో

శ్రీకాకుళం, ఫిబ్రవరి 13 మేజర్‌న్యూస్: ఉత్తరాంధ్ర ఆత్మగౌరవ యాత్ర ఇరవై రెండోరోజు శ్రీకాకుళం నగరంలో 80 అడుగుల రోడ్ కూడలిలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించిన తరువాత మొదలైంది.వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ మెట్ట రామారావు బాటు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సమనువయ్యకర్త శ్రీ గుంట విశ్వనాథ్ మెట్ట మాధవి, పార్టీ మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారుపాత బస్టాండ్ వద్ద మాట్లాడుతూ శ్రీకాకుళం మధ్య నుండి నాగావళి ప్రవహిస్తున్నా నగరం అభివృద్ధి చెందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా వుందని అన్నారు. శ్రీకాకుళం నగర పాలిక సంస్థకు దశాబ్దంకి పైగా ఎన్నికలు జరుపకుండా ప్రజాస్వామ్యాన్ని కూని చేసిన ఘనత స్థానిక ఎమ్మెల్యే గా చేసినవారిదని విమర్శించారునగరంలో రోడ్ షో నిర్వహించి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి కంటే స్వలాభం చూసుకున్న నాయకులు విశ్రాంతి తీసుకోవాలని హితబోధ చేశారుఎచెర్ల చిలకపాలెం జంక్షన్ వద్ద మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పార్టీ ఎజెండా తెలియజేశారు. ఉత్తరాంధ్ర రాష్ట్ర సాధన ద్వారా అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారుస్వాతంత్రయం తరువాత పొందూరు అభివృద్ధి కుంటుపడిందని, దానికి స్థానిక నాయకుల స్వార్థం కారణం అని విమర్శించారు. ఉత్తరాంధ్ర రాష్ట్రం ద్వారా పొందూరు చేనేతలకు అన్ని విధాలా



ఆదుకోవచ్చని పొందూరు మార్కెట్ సెంటర్ లో మాట్లాడుతూ తెలియజేశారు. ఆమదాలవలస నియోజకవర్గంకి ప్రజలు కొత్త వ్యక్తిని ఎమ్మెల్యే గా ఎన్నుకోదానికి నిర్ణయించుకున్నారని చెప్పారు.రాజాం మార్కెట్ జంక్షన్ లో మాట్లాడుతూ ప్రజలు స్థానిక నాయకత్వం లోని ఉత్తరాంధ్ర ప్రజా పార్టీని ఆదరించి రాయలసీమ నాయకుల పార్టీలను తిరస్కరించాలని కోరారు.చీపురుపల్లి లో మాట్లాడుతూ నెల్లిమర్ల జ్యూట్ కార్మికుల సమస్యలను తీర్చగలిగే స్థానిక నాయకుల్ని ఎమ్మెల్యే గా ఎన్నుకోవాలని ప్రజలను కోరారు. కోస్తా నుండి వచ్చిన వలస పక్షులు రావాలని ప్రయత్నిస్తున్నారని, వారిని చిత్తుగా ఓడించాలని కోరారుయాత్ర ముగింపు సమావేశం రేపు విశాఖపట్నంలో జీవీఎంసీ కి ఎదురుగా వున్న గాంధీ విగ్రహం దగ్గర వుంటుందని తెలియజేసారు. అందరూ ఆశీర్వదించాలని కోరారు.

# పీలాతో భేటీ అయిన బైరా

**కార్యకర్తలు సంయమనం పాటించాలి**
**టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్ధి కొణతాల రామకృష్ణ ను గెలిపించుకుందాం**

అనకాపల్లి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్: అనకాపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణని బైరా ఫౌండేషన్ చైర్మన్ దిలీప్ చక్రవర్తి బైరా బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా దిలీప్ చక్రవర్తి మాట్లాడుతూ పీలా గోవింద్ ఒక గొప్ప నాయకుడని, అతనిని కచ్చితంగా భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానాలకు తీసుకువచ్చే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకి, జాతీయ కార్యదర్శి లోకేష్ కి పీలా గోవింద్ అంటే చాలా మంచి అభిప్రాయం ఉందని పీలా కార్యాలయంలోని స్థానిక కార్యకర్తల సమక్షంలోనే ఆయన అన్నారు. రాష్ట్ర విస్తృత ప్రయోజనాల దృష్ట్యా కొన్ని నిర్ణయాలు నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సంయుక్తంగా తీసుకుంటున్నారని, కనుక కార్యకర్తలు సంయమనం పాటించాలి అని ఆయన కోరారు. పీలా గోవింద్ మంచి నాయకత్వ పటిమ ఉన్న నాయకుడని, ఇటువంటి నాయకుడికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు మంచి ఉన్నత స్థానాన్ని కల్పిస్తుందని



అన్నారు. పీలా గోవింద్ వాళ్ళ తండ్రి తరం దగ్గర నుంచి కూడా తెలుగుదేశం పార్టీకి విధేయులుగా వున్నారని, టీడీపీ శ్రేయస్సు కోసం పని చేశారని, పీలా గోవింద్ కి అనకాపల్లి ప్రజలలో మంచి ప్రజాదరణ ఉందని ఆయన కొనియాడారు. తెలుగుదేశం పార్టీ పీలా గోవింద్ కి తప్పకుండా న్యాయం చేస్తాదని, దానికి నా వంతు కూడా కృషి చేస్తానని, నేను కార్యకర్తలు అందరికీ హామీ ఇస్తున్నాను అని అన్నారు. పీలా గోవింద్ కు అభిమానులు అందరూ కలిసి ధైర్యం చెప్పి, అనకాపల్లి లో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ ను మనమందరము కలిసి బలపరచవలసిన అవసరం ఉందని బైరా దిలీప్ చక్రవర్తి తెలియజేశారు

# జిల్లాలో ఓటర్లందరూ ఓట్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలి

## -జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి

అనకాపల్లి, ఫిబ్రవరి28, మేజర్ న్యూస్: జిల్లాలో ఓటర్లందరూ ఓట్ యాప్ ను తమ మొబైల్ ఫోన్, కంప్యూటర్ లలో డౌన్ లోడ్ చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన చాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటు నమోదు చేసుకోవడం, యాప్ ద్వారా తమ ఓటును పరిశీలించడం పై ఓటరు సంఖ్యను తెలుసుకోవడం అవగాహన కలిగించుకోవాలన్నారు. ఎపిక్ కార్డును కూడా డౌన్ లోడ్ చేసుకోవచ్చని చెప్పారు. ఈ విషయంలో రాజకీయ పార్టీలు కూడా తమవంతు సహకారం అందించాలన్నారు. ఎన్నికల నామినేషన్ దఖలు చివరిరోజుకు 10 రోజుల ముందు వరకు ఓటు నమోదు చేసుకోవచ్చన్నారు. ఓటర్ల నమోదు విషయమై వివిధ వార్తా పత్రికలలో వచ్చిన 26 ప్రతికూల వార్తల విషయాలను పరిశీలించి పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, డి.టి. కె.రవికుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కొల్లి రావు (ఆమ్ ఆద్మీ), పి.నాగేశ్వరరావు (బి.జె.పి.), ఆర్.నాగేశ్వరరావు (సి.పి.యం.) తదితరులు పాల్గొన్నారు

17వ సూర్య
శ్రీకాకుళం

# ఫీజులు పేరిట వేధిస్తే కఠిన చర్యలు

## ఎస్సిపిసిఆర్ సభ్యులు సీతారాం



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** ఫీజులు బకాయిలు, హాజరు సరిపడలేదన్న సాకుతో రాష్ట్రంలోని ఏ ఒక్క ఇంటర్మీడియట్ విద్యార్థికైనా హాల్ టికెట్ నిరాకరించినట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ దృష్టికొచ్చినా సంభందిత కార్పొరేట్, ప్రైవేటు కళాశాల గుర్తింపు రద్దుతో పాటు ఆయా యాజమాన్యాలపై వివిధ సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసేలా అన్ని జిల్లాల ఇంటర్మీడియట్ అధికారులకు సిఫారసులు చేసేందుకు కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో సిద్ధంగా ఉన్నామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎస్సిపి సిఆర్) సభ్యులు గొండు సీతారాం అన్నారు. బుధవారం విడు దల చేసిన పత్రికా ప్రకటనలో సీతారాం మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ లో భాగంగా ఈ ఏడాది ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రత్యేక వెబ్సైట్ ద్వారా నేరుగా హాల్ టీజెట్లు జారీ ప్రక్రియ ప్రారంభించిందని దీనిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గుర్తెరిగి ఈ వెబ్సైట్ ద్వారా హాల్ టికెట్లను పొందే వెసులు బాటు కల్పించిందని అన్నారు,కళాశాలల యాజమాన్యాలు వేధింపులకు గురి చేస్తున్నట్టు ఫిర్యాదులుంటే apscpcr2018@gmail.com మెయిల్ కు పంపిస్తే చర్యలకు ఉపక్రమిస్తామని అన్నారు.

# శాస్త్రీయ ఆలోచనలతోనే సమాజ అభివృద్ధి

- శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాల యాజమాన్యం
- సైన్స్ ఉపాధ్యాయులకు గౌరవ సన్మానం
- విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పరీక్ష



**నరసన్నపేట, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్ ఆవరణలో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సైన్స్ డే ఆకారంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించి ప్రథమ, ద్వితీయ బహుమతులను యాజమాన్యం చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ సభ్యులైన బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర సత్యనారాయణ, పాగోటి లక్ష్మి విద్యార్థులకి సైన్స్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు మానవ మనుగడకు సైన్స్ ఎంతో అవసరమని, శాస్త్రి ఆలోచనలతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులైన సత్యనారాయణ, శివ, శేఖర్, నవీన్, దీప్తి, మధు కుమారి, శాంతి, శ్రీదేవి, విజయలక్ష్మి, నరేష్ లకు పాఠశాల యాజమాన్యంగౌరవసన్మానం నిర్వహించారు.

# ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన కలెక్టర్



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్ తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు బుధవారం మధ్యాహ్నం ఆయన ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను క్షుణ్ణంగా పరిశీలించారు. గోడౌన్ లో ఏర్పాటుచేసిన రక్షణ వలయాన్ని, పరిశీలించి భద్రతా చర్యలను గురించి సమీక్ష చేశారు. ఈవీఎంలను భద్రపరిచిన తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేసి పర్యవేక్షణ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం గణపతిరావు, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ కూర్మారావు, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి పాఠశాలలో సైన్స్ డే సంబరాలు



**నరసన్నపేట, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** సర్ సివి రామన్ జన్మదినాన్ని పురస్కరించుకొని నరసన్నపేట పట్టణంలోని గీతాంజలి పాఠశాలలో సైన్స్ డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు చక్కనైన ప్రతిభతో సృజనాత్మకత జోడించి సుమారు 110 కి పైగా సైన్స్ ప్రాజెక్టను తయారుచేసి ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను నరసన్నపేట పట్టణంలోని అన్ని పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సందర్శించారు. తాము రూపొందించిన ప్రాజెక్టుల పనితీరు ఉపయోగాలను ఇతర పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు విశ్లేషణాత్మకంగా వివరించిన గీతాంజలి విద్యార్థులు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కరస్పాండెంట్ ఆర్. శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు కె.వి శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు "లో కాస్ట్ మోర్ ఎఫెక్ట్ "ఉన్నాయని, అత్యంత ప్రతిభతో తయారుచేసి అబ్బురు పరిచారని, దీని ద్వారా పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీయవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చిన టిడిపి ఇన్చార్జ్ గౌతు శిరీష

## సొంత నిధులతో పవర్ బోర్ ఏర్పాటు



**పలాస, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మందస మండలం సరియాపల్లి ప్రజల తాగునీటి కష్టాలు తీర్చిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలాస ఇంచార్జీ గౌతు శిరిష. గ్లో సంస్థ ద్వారా నిధులు వెచ్చించి పవర్ బోర్ ఏర్పాటు చేశారు. ఇదే బోర్ కొసం యం. పి. నిధులు కొసం పంచాయితీ అనుమతి కోరగా. వైసిపి సర్పంచ్ అనుమతులు ఇవ్వక పోగా ఎలా చేస్తారని బెదిరింపు చర్యలు కు చేపట్టారని గ్రామస్తులు వాపోయారు. అభివృద్ధి చేయడం చేతకాని ఈ ప్రభుత్వం ప్రతి పక్షంలో ఉండి మేము చేసే అభివృద్ధి పనులకు అనుమతులు ఇవ్వకుండా అడ్డుకోవడం పై గౌతు శిరీష ఆవేదన వ్యక్తంచే శారు. గ్లో సంస్థ రెండు లక్షలు వితరణ చేయగా గ్రామస్తులు కొంత మొత్తం విరరాలు చేకరించి పవర్ బోర్ ఏర్పాటు చేశారు. నేడు గౌతు శిరీష తో ప్రారంభోత్సవం చేశారు. పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ మా దాహార్తి తీర్చిన శిరిషమ్మ కు రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ సర్పంచ్ నోరియా హరిబంధు, ఎక్స ఎంపీటీసీ కలియ దశరథ, గ్రామ పార్టీ అధ్యక్షులు బాడపల్లి ఆనందరావు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తిని గణపతి, మరియు మండల ముఖ్య నాయకులు భావన దుర్యోధన, లబ్బా రుద్రయ్య, దాసరి తాతారావు, కొనరి తులసి రావు, మండల లాచయ్య, కరగన వాసు, సిర్ల కృష్ణ రావు, తమిరియ భాస్కరరావు, మూడిమించి నవీన గ్రామ ప్రజలు మరియు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# బుల్లి శాస్త్రవేత్తల వినూత్న ఆలోచన

## విజ్ఞాన విద్యానికేతన్‌లో సైన్స్ సంబరాలు



**నరసన్నపేట, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు జాతీయ సైన్స్ దినాన్ని పురస్కరించుకొని రూపొందించిన సైన్స్ ప్రాజెక్ట్ లు పలువురిని ఆకర్షించాయి. 8వ తరగతి విద్యార్థులు రూపొందించిన రోడ్ సేఫ్టీ అలారం ఆలోచనత్మకంగా ఉంది. ప్రమాదపు మలుపులలో వాహనాలు ఢీకొట్టకుండా ఉండేందుకు అలారం ఉపయోగించి వచ్చే వాహనాన్ని సూచించే విధానం వినూత్నంగా రూపొందించి ప్రదర్శించారు. విండ్ ఆధారతి పవర్ ఎనర్జీ ను రోడ్డుపై ప్రయాణం చేసే వాహనాల ద్వారా ఉత్పత్తి చేయవచ్చునని ఆలోచన, చంద్రయాన్ ప్రయోగాలు, అడ్జస్టెంట్ బ్రిడ్జ్, శక్తి ఆధారత పవర్ ఉత్పత్తి, వాటర్ ప్యూరిఫికేషన్, కాలుష్య నివారణకు విద్యార్థుల రూపొందించిన ప్రాజెక్టులు పలువురు ఆకర్షించాయి. ఈ ప్రాజెక్టులను ఇతర పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సందర్శించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులతో పాటు పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిజెపితోనే దేశ అభివృద్ధి

- మోడీకి అండగా నిలవండి
- నియోజకవర్గ కన్వీనర్ గొద్దు భాగ్యలక్ష్మి



**పోలాకి, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం చిన్న కొవిరి పేట, గుప్పెడుపేట, గుల్లవానిపేట, జోగంపేట, కొత్తరేవు, కోయిరిపేట, రాజారాంపురం గ్రామాలలో ప్రజా పోరు కార్యక్రమం నిర్వహించి గ్రామస్తులకు కేంద్రప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి, కేంద్రంలో మరొ క్కసారి, రాష్ట్రంలో ఒకసారి బీజేపీ ప్రభుత్వాన్ని అధికారం లోకి తీసుకు రావాలని విజ్ఞప్తి చేస్తూ, దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, గత పది ఏళ్ల పరిపాలన విధానంచస్తే దేశ ప్రజలందరికీ అర్థమవుతుందని, మోడీ నాయకత్వాన్ని బలపరచి ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట అసెంబ్లీ కన్వీనర్ గొద్దు భాగ్యలక్ష్మి, కో - కన్వీనర్ కరుకోలా రామారావు, మోర్చా స్టేట్ మెంబెర్ డి .రాజకు మార్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు కిల్లి లక్ష్మణరావు, జిల్లా ఉపాధ్యక్షురాలు కె. మణెమ్మ,జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్ధా రాంబాబు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సీపాన కృష్ణమూర్తి, పోలాకి మండల అధ్యక్షులు. కృష్ణారావు,జలుమూరు మండల అధ్యక్షుడు కె. రమణ మూర్తి, గోంటి సింహాచలం, పోలాకి మండలం ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, దుర్గాప్రసాద్, ఎర్రంనాయుడు గ్రామ పెద్దలు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈదులవలస మోడల్ పాఠశాలలో సైన్స్ సంబరాలు




**నరసన్నపేట, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** ఈదులవలస ఆంధ్ర ప్రదేశ్ మోడల్ పాఠశాల జూనియర్ కళాశాల ఆవరణలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్ సివి రామన్ చిత్రపటానికి పూలదండలతో సత్కరించారు. విద్యార్థినీ విద్యార్థులు వివిధ సైన్స్ ప్రాజెక్టను ప్రదర్శించారు. విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ప్రాజెక్ట్ ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ బొడ్డేపల్లి శ్రీరామ మూర్తి మరియు సైన్స్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్ కోట శ్రీ అభయాంజనేయ అలయ వార్శికోత్సవం



**లక్కవరపుకోట, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మండలం లోని ఎల్ కోట మేజర్ పంచాయతీ హాస్టల్ జంక్షన్ వద్ద నియోజక వర్గం లోనే అత్యంత ఎత్తైన విగ్రహం అయిన శ్రీ అభయాంజనేయ ఆలయ వార్షికోత్సవం బుధవారం ఆలయ ఏమిటీ సభ్యులు గ్రామ పెద్దలు అద్వర్యం ఘనంగా నిర్వహిం చారు ఈ సందర్బంగా వేద పండితులు అక్కా జోస్యుల శ్రీహరి శర్మ అద్వ ర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులకు పులిహోర పొట్లాలు పంపిణీ చేసారు ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు సంగం గోవింద రావు కమిటి సభ్యులు తరిని వెంకట రమన శ్రీనాధు భాస్కర రావు పాల్గొన్నారు.

# భిన్నమైన ఆలోచనలు.. భిన్నమైన ప్రయోగాలు

## కందివలసలో ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శనలు



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మండలంలోని కందివలస మండల ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జాతీయ విజ్ఞాన దినోత్సవ సందర్భంగా పాఠశాలలో ఆరు నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు భిన్నమైన ప్రయోగాలతో పాటు పాలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యుత్తును ఆదాచేసే పలు ప్రయోగాలతో పాటు పలు ఆలోచనలతో కూడిన విజ్ఞానదాయక అంశాలు వారి సృజనకు తార్కానంగా మారాయి. మానవుడి జీవన శైలితో పాటు శరీర భాగాలు పనిచేసే జీవ ప్రక్రియలు, జీవన శైలిలో మానవుడు అనుసరించాల్సిన విధానాలపై విజ్ఞాన ప్రదర్శనలు వారి ప్రతిభను రంజింప చేశాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించగా ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ దేశెట్టి గణేష్ లాంచనంగా ప్రారంభించి విజ్ఞాన ప్రదర్శనలో చిన్నారులు చూపిన ప్రదర్శనలను కొనియాడారు.

# జీకే ఆర్ పురం రహదారి మరమ్మతులుకు బేబీ నాయన ఆర్థిక సహకారం



**బాడంగి, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మండలంలోని కోటిపల్లి గ్రామం నుండి పినపింకి గ్రామం వరకు సుమారుగా 5 కిలోమీటర్లు ఆర్ అండ్ బి రహదారి మరమ్మత్తులకు లోనయింది దీనికి కారణం పారాది బ్రిడ్జి మరమ్మత్తులకు అవ్వడంతో పెద్ద పెద్ద వాహనాలను ఈ రహదారి వైపు మళ్లించడం వలన జరిగింది దీంతో ఈ రహదారిపెద్ద పెద్ద గుంతలతో గత కొంతకాలం నుండి మరమ్మతులకు లోనవడం తో సుమారుగా నెల రోజుల నుండి ఈ రహదారి బాగు లేకపోవడం వలన ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అని భయంతో బస్సు రాకపోకలు కూడా ఆగిపోయాయి దీంతో చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు ప్రయాణ సౌకర్యం లేక అవస్థలు పడ్డారు జీకే ఆర్ పురం గ్రామస్తులంతా ముందుకు వచ్చి ఇంటింటికి చందాలు వసూలు చేసుకుని రహదారి నిర్మించుకోవడానికి ముందుకు వచ్చారు అయినా ఆ విరాళాలు చాలకపోవడంతో బొబ్బిలి నియోజకవర్గం టిడిపి జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్ వి ఎస్ కే కే రంగారావు(బేబీ నాయన)ను జీకే ఆర్ పురం గ్రామస్తులు రహదారి మరమ్మతులు నిర్మాణం కోరగా గ్రామస్తుల చందాలతో పాటు బేబీ నాయన సొంత నిధులతో సుమారుగా 5 కిలోమీటర్ల రహదారిని పెద్ద పెద్ద గుంతలను గ్రావిల్ తో పూర్చుతూ రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి రహదారి నిర్మాణమును రాత్రికి రాత్రే జీకేఆర్ పురం గ్రామస్తులంతా కలిసి ఆధునిక యంత్రాలతో గ్రామస్తుల ఆర్థిక మరియు శ్రమదానం తో బేబీ నాయన ఆర్థిక సహాకారం తో రహదారిని పునః నిర్మించుకున్నారు ఈ రహదారి నిర్మాణం పై ప్రభుత్వం ఏ కారణం చేతనో నిర్లక్ష్యం చూపినప్పటికీ? గ్రామస్తుల ఐక్యమత్యం నిజమైన లీడర్ బేబీ నాయన ఆర్థిక సహకారంతో రహదారి నిర్మించుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు దీనిని బుధవారం ఉదయం బాడంగి మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు తెంటు రవి బాబు పరిశీలించి జీకే ఆర్ పురం గ్రామ ప్రజలను అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు

# బాడంగి హైస్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**బాడంగి, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాడంగిలో సైన్స్ డిపార్ట్మెంట్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా చంద్రశేఖర్ వెంకటరామన్ (సి.వి.రామన్). చిత్రపటానికి పూలమాలతో హెచ్ఎం సత్యన్నారాయణ నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సి.వి రామన్ 1928 ఫిబ్రవరి 28వ తేదీ న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నారు నీ దీంతో అప్పటినుంచి ఈ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీ గా వస్తుందని అంతే కాదు ఆయన చిన్నతనం నుంచి భౌతికశాస్త్రంలో ఎన్నో అద్భుతాలను సృష్టించారని. అయన స్ఫూర్తి అందరికీ అందేలా విద్యా సంస్థల్లో సైన్స్ దినోత్సవాలు నిర్వహిస్తున్నాయని, ఆయనను విద్యార్థులంతా ఆదర్శంగా తీసుకొనివిద్యార్థులు వైజ్ఞానిక దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఆయన అన్నారు సైన్సు ఫలాలు మంచిపనులకు మాత్రమే విద్యార్థులు వాడాలని,సి.వి.రామన్ పేరు మీద అనేక సంస్థలు టాలెంట్ టెస్ట్‌లు, సైన్స్‌కు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నాయని విద్యార్థినీ,విద్యార్థుల్లో ఆయన స్ఫూర్తిని నింపుతూ సైన్స్ అంటే మక్కువ కలిగేలా మన పాఠశాలలో కూడా ప్రతీ ఏడాది సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రతీ విద్యార్థి సృజనాత్మక ఆలోచనలతో కొత్త విషయాలను తెలుసుకోవాలని సైన్స్ మాత్రమే నిజమని, సైన్స్ పరిశోధనలు మానవాళి అభివృద్ధికి సైన్స్ కీలక పాత్ర పోషించిందని మానవులు సుఖమైన జీవనానికి సైన్స్ మాత్రమే కీలకమని అలా అని సైన్స్ ను దుర్వినియోగం చేస్తే జీవుల మనుగడే ప్రమాదంలో పడుతుందని ఆయన తెలిపారు విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్ట్స్ చూపరులను ఆకర్శించాయి ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు సైన్స్ ఉపాధ్యాయులు రమేష్,సత్యన్నారాయణ, రామారావు,ఈశ్వరరావు తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ కోట టీడీపీ టికెట్ గొంప కృష్ణకే నా?

## అతనికే అంటూ జోరుగా ప్రచారం టీడీపీలో రెబల్స్ బెడద తప్పదా ?

**లక్కవరపుకోట, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** ఎస్ కోట నియోజక వర్గం లో టీడీపీ పార్టీ నుంచి ఎమ్మెల్యే టికెట్ కోసం యువనాయకుడు రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి గొంప కృష్ణ నియోజక వర్గ పార్టీ ఇంచార్జి కోళ్ల లలిత కుమారీలు పోటా పోటీ గా ప్రయత్నిస్తూ అంతే పోటాపోటిగా పార్టీ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఇప్పటికే వీరిద్దరి మధ్య సయోధ్య కుదరక టీడీపీ కేడర్లో నాయకులూ రెండు వర్గాలుగా చీలి పోయి ప్రచారం చేస్తున్నారు ఈ మధ్య లోకేష్ శంఖారావం సభకు జనాలను తరలించడంలో కూడా అంతే పోటీ పడ్డారు అధిష్టానం ఇద్దరు మధ్య టికెట్ ఎవరికీ అనేది తేల్చక పోవడం తో సోంపురం సభలో గొంప కృష్ణకు మాట్లాడే అవకాశం కూడా ఇవ్వకుండా అంతా తానై కోళ్ల లలిత కుమారి సభను నడిపించారు దీనితో లలితమ్మ కె టికెట్ అని అందుకే గొంప కు మాట్లాడే అవకాశం కూడా ఇవ్వలేదని అక్కడికి వచ్చిన కార్యకర్తలు అనుకున్నారు ఇలా అధిష్టానం టికెట్ ఎవరికిచ్చేది తేల్చకుండా నియోజక వర్గ నాయకుల్ని కార్యకర్తలను అయోమయం లో పడేసారు ఐతే టీడీపీ జనసేనల తొలిజాబితా టికెట్స్ ప్రకటించడం తో రెండో జాబితా పై చర్చల్లో భాగంగా ఎస్ కోట టీడీపీ కి కంచుకోట గా వుంది కనుక ఇక్కడ టీడీపీ అభ్యర్థికి టికెట్ ఇవ్వడం ఖాయం అని అదిష్ఠానము నిర్ణయించడం తో పాటు లోకల్ సర్వే ఆదరముగా గొంప కృష్ణకు టీడీపీ టికెట్ కేటాయించినట్లు వార్తలు వస్తున్నాయి గొంప కృష్ణ యువకుడు ప్రజలకీ సేవ చేయాలనే సంకల్పం తో వున్నట్లు డబ్బు సంపా దించు కునే అవకాశం ఎన్ ఆర్ ఐ గా వుండి కూడా అవన్నీ వదిలేసి పార్టీ కోసం ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం తో ఎన్నో ఏళ్లుగా టీడీపీ అధినేత చంద్రబాబు లోకేష్ లతో టచ్ లో ఉండటంతో పాటు నియోజా కవర్గం లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు అలాగే ఎంపీ అభ్యర్ధి శ్రీ భరత్ నారా లోకేష్ ల మద్దతు కూడా వుండడం తో ఎమ్మెల్యే టికె ట్ గొంప కె కేటాయించారని అతని అనుచరులు చెబుతున్నారు అయితే అధికారికంగా ప్రకటించవలసి వుంది అంత వరకు ఈ సస్పెన్స తప్పదు గొంప కి టికెట్ ఇ స్తే లలిత కుమరి వర్గం ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి రెబెల్ గా పోటి చేసే అవకాశాలున్నట్లు రాజకీయా విశ్లేషకులు అంటున్నారు ఏది ఏమైనా టీ డీపీ లో టికెట్ ఎవరికీ ఇచ్చినా ఇగోలు వది కలిసి పని చేస్తే గెలుపును అం దుకోగలరు లేదంటే పార్టీ కి నష్టం తప్పదు అని విశ్లేషకులు అంటున్నారు.



# క్షేత్ర స్థాయిలో సమస్యలు సృష్టించే వ్యక్తులను గుర్తించి, బైండోవరు చేయాలి

## మాసాంతర నేర సమీక్షా సమావేశంలో విజయనగరం జిల్లా ఎస్పీ ఎం. దీపిక,

విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి28,మేజర్‌న్యూస్:విజయనగరం జిల్లాలో వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న పోలీసు అధికారులతో మాసాంతర నేర సమీక్షాసమావేశాన్ని జిల్లా ఎస్పీ ఎం.దీపిక, ఐపిఎస్., ఫిబ్రవరి 28న జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ – ఎన్నికల నిబంధనలు, ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించిన వారిపై సంబంధిత సెక్షన్లతో కేసులు నమోదు చేసి, కుణ్ణంగా దర్యాప్తు చేయాలని, ఆయా కేసుల్లో నిందితులకు శిక్షలు పడేవిధంగా సాక్ష్యాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ఉల్లంఘన, వారిపై తీసుకోవాల్సిన చట్టపరమైన చర్యలపై అధికారులకు న్యాయ నిపుణులు అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో పెట్టే పోస్టులపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలన్నారు. ఎన్ఫోర్సుమెంటు కేసులు నమోదు చేయాలని, వాహన తనిఖీలు, లాడ్జిల్లో తనిఖీలు నిర్వహించాలని, అనుమానస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ స్థాయిలో సమస్యలు సృష్టించే వ్యక్తులను పార్టీలకు అతీతంగా గుర్తించి, వారిని బైండోవరు చేయాలని, స్థానిక తాశీల్దారు కార్యాలయాల్లో వారిపై బాండులను ఎగ్జిక్యూట్ చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. స్టేషను స్థాయిలో హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తుల్లో నేర ప్రవృత్తి కలిగిన చరుకైన వ్యక్తులను గుర్తించి, ప్రతీ శనివారం వారిని స్టేషనుకు పిలిపించి, కౌన్సిలింగు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మహిళలు చేసే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో అనధికార మద్యం విక్రయాలపై ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, పెద్ద మొత్తంలో మద్యంను స్వాధీనం చేసుకొనే విధంగా నిఘా ఏర్పాటు చేయాలని,




దాడులు నిర్వహించాలని సెబ్ మరియు పోలీసు అధికారులను ఆదేశించారు. పెండింగులో ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్లను ఎగ్జిక్యూట్ చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో గ్రామస్థులతో సమావేశాలు నిర్వహించాలని, శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల ప్రచారం కొరకు అనుమతులు కోరుతూ వివిధ పార్టీల నాయకులు చేసే దరఖాస్తు వివరాలను నమోదు చేసేందుకు ప్రత్యేకంగా ఒక రిజిష్టరును ఏర్పాటుచేసి, వివిధ పార్టీల దరఖాస్తు వివరాలను రిజిస్టరులో పొందుపర్చాలన్నారు. అనంతరం, వివిధ డిఎస్పీలు, సిఐల వద్ద దర్యాప్తులో ఉన్న గ్రేవ్ కేసులను జిల్లా ఎస్పీ ఎం.దీపిక సమీక్షించి, ఆయా కేసుల్లో దర్యాప్తుల పురోభివృద్ధిని సంబంధిత దర్యాప్తు అధికారులను అడిగి తెలుసుకొని, దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేసేందుకు చేపట్టాల్సిన చర్యలు గురించి దర్యాప్తు అధికారులకు జిల్లా ఎస్పీ ఎం. దీపిక దిశా నిర్దేశం చేసారు.ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీమోటారు సైకిళ్ళ చోరీలు, దొంగతనాల కేసుల చేధనలోను, అక్రమ మద్యం, గంజాయి, నాన్ బెయిలబుల్ వారంట్ల ఎగ్జిక్యూషను, ట్రాఫిక్ రెగ్యులేషన్, డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేయుటలోను, ఎన్ఫోర్స్మెంట్ కేసులునమోదు చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎం. దీపిక ప్రత్యేకంగా అభినందించి, వారికి ప్రశంసా పత్రాలను అందజేసారు. ప్రశంసా పత్రాలు పొందిన వారిలో విజయనగరం 2వ పట్టణ సిఐ కే.కే. రామారావు, ఎస్ఐలు ఐ.దుర్గా ప్రసాద్, జి. రాజేష్, ఎస్.హరిబాబు నాయుడు, జె.తారకేశ్వరరావు, ఎఎస్ఐ సిహెచ్. అరి, హెడ్ కానిస్టేబుళ్ళు ఎన్. హరి కృష్ణ, కానిస్టేబుళ్ళు ఎం.వాసు, కే.వి.గణేష్, కే. సత్యం, వి.రఘు, టి.సతీష్,డి.దేముడు, జి.రమేష్, సిహెచ్. అప్పల నాయుడు, ఎం.మహేశ్వరరావు, జే. చిరంజీవి, వై.సతీష్ కుమార్, మహిళా కానిస్టేబులు జి.గౌరమ్మ, మహిళా హోంగార్డు ఎన్. ఇందుమతి వున్నారు.ఈ నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, ట్రెయినీ ఐపిఎస్ కుమారి మండ జావలి అల్ఫాన్స్, విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, చీపురుపల్లి డిఎస్పీ ఎ.ఎస్.చక్రవర్తి, డిటిసి డిఎస్పీ వీరకుమార్, ట్రాఫిక్ డిఎస్పీ డి.విశ్వనాథ్, ట్రెయినీ డిఎస్పీ ఎస్. మహేంద్ర, న్యాయ సలహాదారులు వై.పరశురాం, పబ్లిక్ ప్రాసిక్యూటరు కేశవరావు, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, ఎఈఎస్ డి.వి.జి. రాజు, డిసిఆర్‌బి సిఐ జె.మురళి, ఎస్బి సిఐలు కే.కే.వి. విజయనాథ్, ఈ నర్సింహమూర్తి, 1వ పట్టణ సిఐ బి. వెంకటరావు, దిశ సిఐ బి.నాగేశ్వరరావు, కొత్తవలన సిఐ వి.చంద్రశేఖర్, రాజాం సీఐ డి. మోహనరావు, సిసిఎస్ ఎ.సత్యన్నారాయణ, బొబ్బిలి రూరల్ సిఐ ఎస్. తిరుమల రావు, బొబ్బిలి సిఐ ఎం.నాగేశ్వరరావు, కంట్రోల్ రూం సిఐ రాజశేఖర్, ఎస్.కోట సర్కిల్ సిఐ హెచ్.ఉపేంద్ర, రాజాం రూరల్ సిఐ ఎస్. శ్రీనివాస్, డిటిసి సిఐ ఎ.వి.లీలారావు, టాస్కోర్స్ సిఐ అశోక్ కుమార్, సైబర్ సెల్ సిఐ టి.వి.విజయ కుమార్, చీపురుపల్లి సిఐ సిహెచ్.షణ్ముఖ రావు, విజయనగరం రూరల్ సిఐ ఎం.శ్రీనివాసరావు, సెల్ సిఐ బి.లలిత, ఆర్బలు టి. శ్రీనివాసరావు, గోపాల నాయుడు, వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న ఎస్ఐలు,ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రీ పోల్ బాధ్యతలన్నీ వెంటనే పూర్తి చేయాలి

### పోలింగ్ స్టేషన్లను సిద్ధంగా ఉంచాలి

### సెక్టార్ అధికారుల శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విజయనగరంబ్యూరోఫిబ్రవరి 28 : (మేజర్ న్యూస్):ఎన్నికల నిర్వహణ లో సెక్టార్ అధికారుల పాత్ర అత్యంత కీలకమైనదని, నోటికేషన్ విడుదల అయిన నుండి ఈ వి ఎం లను స్ట్రాంగ్ రూమ్ కి తెచ్చే వరకూ బాధ్యత వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పేర్కొన్నారు. అంతే కాకుండా ప్రీ పోల్ ఏర్పట్లన్నిటినీ నోటిఫికేషన్ రాక ముందే పూర్తి చేయాలనీ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియం లో సెక్టార్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టార్ అధికారులతో పాటు పోలీస్ శాఖ నుండి కూడా సెక్టార్ అధికారులు ఉంటారని, వీరిద్దరి మధ్య సమన్వయం తో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని అన్నారు. ప్రతి సెక్టార్ అధికారికి 10 నుండి 12 పోలింగ్ స్టేషన్ల పరిధి ఉంటుందని, వారి పరిదిలోనున్న పోలింగ్ స్టేషన్లను పోలీస్ అధికారులతో కలసి ముందే తనిఖీలు చేసుకోవాలని తెలిపారు. సెక్టార్ అధికారులకు మజిస్టీరియల్ పవర్స్ ఉంటాయని , ప్రతి కార్యక్రమం వారి నియంత్రణ లోనే జరగాలని స్పష్టం చేసారు. శిక్షణ లో డూస్ , డూ నాట్స్ , చెక్ లిస్టు, హ్యాండ్ బుక్ ఇవ్వడం జరుగుతోందని, ప్రతి ఒక్కరు నిబంధనలన్నిటినీ చదువుకొని పాటించాలని, స్వంత నిర్ణయాలు తీసుకోకూడదని తెలిపారు.

పోలింగ్ స్టేషన్లను సిద్ధం చేయాలి :

సెక్టార్ అధికారులు పోలింగ్ స్టేషన్లనుసందర్శించి కనీస అవసరాలను పరిశీలించాలన్నారు. రాంప్ లు, ఫర్నిచర్, టాయిలెట్స్, తాగు నీటి ఏర్పాట్లు చేయాలన్నారు. బూత్ నెంబర్లను వేయాలని, బి.ఎల్.ఓ పేరు, ఫోన్ నెంబర్లను పోలింగ్ స్టేషన్ వద్ద రాయాలని తెలిపారు. ఓటర్ల కోసం నీడ ను



ఏర్పాటు చేయాలనీ, క్యూ మానేజమెంట్ , ప్రధమ చికిత్స ఏర్పాట్లను చేయాలనీ సూచించారు. పోల్ పెర్సెంటేజ్ ను తెలియజేయడానికి ఇంటర్నెట్ కనెక్షన్ ఎక్కడ ఉందొ గుర్తించాలని , కనెక్టివిటీ గురించి ముందే తెలియజేయాలని, లేని యెడల ఏర్పటు చేయడం జరుగుతుందని అన్నారు. పోలింగ్ స్టేషన్ వారీగా ఎంత మంది ఓటర్లు ఉన్నారు, ఎక్స్పెక్టెడ్ టర్న్ అవుట్ ఎంత, వికలాంగులు, వృద్ధులు తదితర సమాచారాన్ని కలిగి ఉండాలని అన్నారు. వికలాంగులకు, 80 ఏళ్ళు దాటినా వారు వోటింగ్ కు రాలేని వారి కోసం అధికారులే వాహన ఏర్పాట్లను చేయాలని తెలిపారు.

రూట్ మ్యాప్ లను తయారు చేసుకోవాలి :

సెక్టార్ అధికారులు పోలీస్ అధికారులతో కలసి వారి పోలింగ్ స్టేషన్లకు సంబంధించి, ఏ రూట్ ఎలా ఉంది, ఏది తక్కువ దూరం వస్తుంది, ఎంత సమయం పడుతుంది తదితర అంశాలతో రూట్ మ్యాప్ లను తయారు చేసుకొని ఇవ్వాలని తెలిపారు. ఎన్నికల రోజున అదే రూట్ లో ఈ వి ఎం లు, పోలింగ్ పర్సనల్ లను తీసుకొని షెడ్యూల్డ రూట్ లోనే వాహనాలు వెళ్ళాలని, ప్రతి వాహనానికి జీపీస్ అమర్చబడి ఉంటుందని అన్నారు. నోటిఫికేషన్ వెలువడిన తర్వాత కనీసం 3 సార్లు పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసి రూట్ మ్యాప్ లను తయారు చేయవలసి ఉంటుందని స్పష్టం చేసారు. ఈ శిక్షణా కార్యక్రమం లో జే.సి కార్తీక్, డి.ఆర్.ఓ అనిత, సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్ పాల్గొన్నారు. మెప్మ పి డి సుధాకర రావు కరదీపిక లోని అంశాలను వివరించారు.

# సాగుకు సాయం

### ఇచ్చినమాటనిలబెట్టుకున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి

### జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడువెల్లడి



గరుగుబిల్లి, ఫిబ్రవరి 28 ,మేజ ర్ న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా రైతులకు వరుసగా ఐదో ఏడాది రైతు భరోసా నిధులను రైతులు ఖాతాల్లో బుధవారం జమ చేయడం జరిగిందని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిచెర్ల బాపూజీ నాయుడు అన్నారు ఈ మేరకు బుధవారం స్థానిక విలేకరులతో మాట్లా డారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఇచ్చిన.....మాట కంటే మిన్నగా చెప్పిన సమయానికి వైయ స్సార్ రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దేశానికే ఆద ర్శంగా నిలిచిందన్నారు. దాదా పు నాలుగుఏళ్లు పాటు ప్రతి రైతు కుటుంబానికి 13,500 చొప్పున పెట్టుబడి సాయం అందించిన ప్రభుత్వం వరుసగా ఐదో ఏడాది ఇప్పటికే రెండు విడతల్లో రైతులు ఖాతాల్లో నగదును జమ చేయడం జరిగిందన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా సొంత భూమి సాగు చేసుకుంటున్న రైతులతో పాటు కౌలు రైతులు, అటవీ భూములు సాగు చేసుకుంటున్న రైతులుతో పాటు దేవాలయ భూములు సాగు చేస్తున్న రైతులకు వైయస్సార్ రైతు భరోసా కింద పెట్టుబడి సాయంను అంది స్తున్న ఏకైక ప్రభుత్వ%శీ%గా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిలిచిందని జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీనాయుడు వెల్లడించారు

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

దేవరాపల్లి, ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ : సైన్స్ తోనే మానవ మనుగడ సాధ్యమని కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి బి టి సుందరి అన్నారు. పాఠశాలలో బుధవారం భారత రత్న, శాస్త్రవేత్త సీవీ రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ రోజుని పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది రామలక్ష్మి, పూర్ణిమ మాట్లాడుతూ సీవీ రామన్ గొప్పతనాన్ని రామన్ ఎఫెక్ట్ ప్రయోగ నిరుపణను వివరించారు.దేశ నిర్మాణానికి, ఆర్థిక పురోగతికి సైన్స్



చాలా అవసమని రామన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన చిట్టి ప్రయోగాలకు, చిత్ర లేఖన, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమంలో సుజాత, రాము, కె.రాంబాబు, మాధవి సత్యవతి పాల్గొన్నారు.

# ఘనంగా సైన్స్ ,ఎగ్జిబిషన్

ఆనందపురం ఫిబ్రవరి,28 మేజర్ న్యూస్ ఎస్సార్ పాఠశాలలో మండలంలోని బోయపాలెం దగ్గర వున్న ఎస్సార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతి చిత్ర పర్యవేక్షణలో విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ లో ఎల్ కె జీ నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తయారు చేసిన తెలుగు, ఇంగ్లీష్ మరియు హిందీ వంటి భాష లో భాగంగా వివిధ పండుగ నమూనాలు, కళాఖండాలు ను, గణితం కు సంబంధించిన అన్ని రూపంలో ప్రాజెక్ట్ గా, సైన్స్ కు రోదసి, జ్ఞానేంద్రియాలు, ఉత్పత్తి వనరుల వంటి వివిధ వర్కింగ్ మోడల్స్, సోషల్ లో ఆలయాల నమూనాలు మరియు కళాఖండాల నమూనాల చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నకు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల సందర్శించి విద్యార్థులు ప్రతిభను గుర్తించి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎస్సార్ పాఠశాల ను కొనియాడారు.

# ఎవరిదన్నుతో ఇంత బరి తెగింపు



గరుగుబిల్లి, ఫిబ్రవరి28, మేజర్ న్యూస్: కార్యాలయం పని వేళల్లో ఏకముగా తాళం వేసి వెలుగు సిబ్బంది బయటకు వెళ్ళడం పట్ల ఒకవైపు విమ ర్శలు వెల్లువెత్తు తుండగా ఇంకొక వైపు మండల అధికా రులు వెలుగు సిబ్బంది పని తీరుపట్ల విస్మయం వ్యక్తం చేస్తున్నారు.జియ్యమ్మవలస మండలంలోని ఒక గ్రామంలో జరిగే ఫ%శీ%క్షన్ కు ఏకంగా వెలుగు కార్యాలయానికి తాళం వేసి వెళ్లిన సిబ్బంది మాత్రం ఆసరా సమావేశానికి తోటపల్లి, గిజబ గ్రామాలు వెళ్ళామని పార్వతీపురం మన్యం జిల్లా డి ఆర్ డి ఏ అధికారు లకు కట్టుకథలు చెప్పి నమ్మించే పనిలో ఉన్నారు. ఏకంగా కార్యాలయ పని వేళల్లో కార్యాలయముకు తాళం వేసి సిబ్బంది ఎవరి దన్నుతో బరితెగించి వెళ్లారో ఉన్నతా ధికారులు తేల్చాల్సిఉంది. వెలుగు ఏపీఎం గా బాధ్యతలు నిర్వ హిస్తున్న అప్పల నాయు డు తన కింద స్థాయి సిబ్బందిచే పని చేయించడంలో విఫలమ య్యారన్న అపవాదును మూట గట్టు కున్నప్పటికీ కనీసం ఏపి ఎంలో చలనంలేదని పలువురు ప్రజాప్రతి నిధులు విమర్శిస్తు న్నారు. సీసీలకు క్లస్టర్లు కేటా యించే విషయములో విమ ర్శలు ఉన్నప్పటికీ ఏపిఎం తమకేమీ పట్టనట్లు వ్యవహ రిస్తున్నారు. గడిచిన కొద్ది నెలల నుండి ఒక సి సి ఏపిఎంకు భజన చేసుకుంటూ కార్యా లయంలో ఉంటున్నారే తప్ప తనకి కేటాయించిన గ్రామాలకు వెళ్లిన దాఖలాలు లేవని పలు వురు పేర్కొంటున్నారు.సదరు సిసి పని తక్కువ హడావిడి ఎక్కువ అన్న విమర్శలు ఉన్నప్పటికీ ఏపిఎం పట్టించు కోవడం లేదని అంటున్నారు. జిల్లా కేంద్రానికి అతి దగ్గరలో ఉన్న గరుగుబిల్లి మండలం వెలుగు సిబ్బందిని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికా రులు గాడిలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు పేర్కొంటున్నారు.

# కనీసవేతనంగిట్టుబాటు అయ్యేలాచర్యలుచేపట్టాలి



**ఎంపీడీవోసూర్యనారాయణ వెల్లడి**

**అధికసంఖ్యలోవేతనదారులు పనుల్లోపాల్గొనాలి**

**సాంకేతికసహాయకులకు దిశనిర్దేశంచేసినఎంపిడివో**

గరుగుబిల్లి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారులకు కనీసవేతనం తగ్గ కుండా సాంకేతిక సహాయకులు కొలతలు ఇచ్చిపనులు చేయిం చాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్య నారాయణ అధికా రులకు దిశ నిర్దేశం చేశారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో బుధవారం ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయకులు మరియు క్షేత్రసహాయకులతో సమీక్ష సమా వేశం నిర్వహిం చారు. ఈసంద ర్భంగా ఎంపీడీవో సూర్యనారాయణ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారులకు నిర్దేశించిన వేతనం గిట్టుబాటు అయ్యేలా ఉపాధి హామీపథకం అధికారులు ముందుగా కొలతలు ఇచ్చిన అనంతరం పనులు చేయించా లని ఈసందర్భంగా అధికారు లకు సూచించారు. వేతనదా రులకు విధిగావేతనం గిట్టు బాటు అయ్యేలా ఉపాధి హామీ పథకం అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. అదేవి ధంగా ఉపాధి హామీప థకం పనుల్లో అధిక సంఖ్యలో వేతనదారులు పాల్గొనేలా చర్యలుచేపట్టాల్సి ఉందని ఈసందర్భంగా క్షేత్ర సహాయ కులకు దిశ నిర్దేశం చేశారు. ఉపాధిహామీపథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులకు సంబంధించి ఎన్ఎం ఎం ఎస్ యాప్ ద్వారా మస్టర్ లలో అటెండెన్స్ వేయాల్సి ఉం దన్నారు. అదేవిధం గా పనులు జరిగిన వెంటనే బిల్లులను అప్లోడ్ చేయాల్సి ఉందని తద్వారాసకాలంలో వేతనాలు చెల్లింపులకు అవకాశంఉం టుందని స్పష్టంచేశారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకం ఏపీవో మండల గౌరీనాథ్, జె ఈ దొడ్ల శ్రీనివాసరావు, సాంకేతిక సహాయకులు కొట్నాన నిర్మల,మర్రాపు భూలక్ష్మి, మరిశర్ల హరికృష్ణ, ఎం ఉమామహేశ్వరి, క్షేత్ర సహాయకులు మర్రాపు శంకరరా వు,నల్ల సూర్యనారాయణ, అల్లు అశోక్ కుమార్, బొద్దాన శంకరరావు, నగిరెడ్డి ఆదినారాయన,గాడి వెంకట నాయుడు, కె కృష్ణ కుమారి, మామిడి అరుణ, గుంట్రేడ్డి కళ్యాణి, బొచ్చ లలిత, తెర్లి చిన్నమ్మలు,తదితరులు ఉన్నా రు

# 11 మందికి సి.ఎం.సహాయనిధి సహాయం చెక్కులు పంపిణీ

**రూ.9.22 లక్షల సహాయం అందజేసిన డా.బొత్స సందీప్**

విజయనగరంబ్యూరో ఫిబ్రవరి 28 :(మేజర్ న్యూస్):లపలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 11 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి బొత్స సత్యనారాయణ తరపున డా.బొత్స సందీప్ బుధవారం గరివిడిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. రాజేటి హరీష్‌కు రూ. 55వేలు, రెడ్డి లోకేష్‌కు రూ. 62 వేలు, సెనాపతి రమణకు రూ.60 వేలు, మన్నే అరుణావాసరావుకు రూ.80 వేలు, కవితకు రూ.35 వేలు, కె.అప్పలనాయుడుకు రూ.64 వేలు, గవిడి సూరికి రూ.65 వేలు, దమరసింగి గురుమూర్తికి రూ.3.00 లక్షలు, కిలారి నిషితకు రూ.35 వేలు, ఆర్.శ్రీవల్లికి రూ.1.40 లక్షలు, రెడ్డి చిన్నంనాయుడుకు రూ.26 వేలు మంజూరు కాగా వాటిని నాలుగు మండలాల ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో యీ మొత్తాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో



నియోజకవర్గ పరిధిలోని మండలాల నాయకులు వలిరెడ్డి శ్రీను, ఇప్పిలి అనంతు, మీసాల వరహాల నాయుడు, బెల్లాన వంశీ, కోట్ల వెంకటరావు, తాడ్డి వేణు, మీసాల విశ్వేశ్వరరావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఓటర్లకు అవగాహనా కార్యక్రమాలు:జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విజయనగరంబ్యూరో ఫిబ్రవరి 28 ః(మేజర్ న్యూస్): స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మార్చి 1 నుంచి ఓటర్ల అవగాహనా కార్యక్రమాలను ముమ్మరం చేస్తామని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. స్వీప్ కార్యక్రమం షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఓటర్లను చైతన్య పరిచే కార్యక్రమాల్లో రాజకీయ పార్టీలు భాగస్వాములు కావాలని కోరారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ తన ఛాంబర్‌లో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులు,



ఫిర్యాదులపై తీసుకున్నచర్యలపై చర్చించారు. పోలింగ్ కేంద్రాలను, కౌంటింగ్ సెంటర్లను ఖరారు చేసి, జాబితాను మార్చి 5వ తేదీలోగా పంపించాల్సి ఉంటుందని చెప్పారు. దీనికోసం త్వరలో మరోసారి రాజకీయ పార్టీలతో సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఇఆర్ఓలు, డిప్యూటీ తాశిల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు రొంగలి పోతన్న, కుటుంబరావు, సరగడ రమేష్‌కుమార్, దయానంద్, సోములు, ఎన్నికల విభాగం సూపర్నెంట్ ప్రభాకరరావు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలి

**- ఏ. కొత్తపల్లి హెచ్ఎం వై. స్వర్ణలత**

దేవరాపల్లి, ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ : విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ప్రధానోపాధ్యాయురాలు వై. స్వర్ణలత అన్నారు. మండలంలోని ఏ కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పాఠశాలలో మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు వివిధ రకాల సైన్స్ నమూనాలను తయారు చేసే ప్రదర్శించారు. ఈ సందర్భంగా హెచ్ఎం స్వర్ణలత మాట్లాడుతూ భౌతిక శాస్త్రంలో భారత కీర్తి కిరీటి ప్రపంచ వైజ్ఞానిక రంగంలో భారతదేశపు కీర్తి బావుటాను ఎగరవేసి భారతదేశపు వైద్యానికి రంగంలో ఏకైక నోబెల్ బహుమతి విజేతగా అన్నిటికీ మించి భారతరత్నగా పేరుగాంచిన ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సి.వి.రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుగొన్నందుకు ఆయన చేసిన అపారమైన సేవలకు గుర్తుగా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినము గల ప్రకటించిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన అక్రమ సంబంధం

భీమునిపట్నం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ : తనతో వివాహేతర సంబంధం పెట్టుకుని వేరేవ్యక్తితో సంబందం ఉందనీ అనుమానంతో వివాహితను హత్య చేసిన ఉదంతం భీమిలి మండలం,చేపల తిమ్మాపురం లో జరిగింది. భీమిలి పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం..... గీతం కళాశాల లో హౌస్ కీపింగ్ గా పనిచేస్తున్న కోనాడ రామతల్లి (44) వివాహం అయి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా ఆమె భర్త రాజు 2020 లో మృతి చెందడంతో అప్పటినుంచి చేపల తిమ్మాపురం కు చెందిన గరికిన దేముడు తో వివాహేతర సంబంధం కొనసాగుతుంది.వీరు ఇద్దరు చేపల తిమ్మాపురం లో చిన్న ఇంట్లో ఉంటున్నారు. అయితే గత కొద్దిరోజులుగా రామతల్లి పై దేముడుకు అనుమానం పెంచుకున్నాడు. బుధవారం తెల్లవారుజామున సుమారు 5 గంటలకు రామతల్లి వేరేవ్యక్తితో సంబందం ఉందనే కారణంతో ఆమెను నైలాన్ తాడుతో ఉరి వేసాడు. దాంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందిందనీ పోలీసులు చెప్పారు. విషయం తెలుసుకున్న భీమిలి సి.ఐ. రమేష్ సంఘటన స్థలానికి చేరుకుని,నిందుతుడిని అదుపులోకి తీసుకున్నారు. రామతల్లి కుమార్తె అన్నవరం ధనలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భీమిలి సి.ఐ రమేష్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు

# ఈ నెల మార్చి 4 న డా సుద్దాల అశోక్ తేజ తో ఇష్టాగోష్ఠి



భీమునిపట్నం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ : 40 సంవత్సరాల ప్రజా గీతాల పరివ్రాజకుడు,30 సంవత్సరాల సినీగీతాల ప్రయాణికుడు,తెలుగు పాటకు జాతీయ స్థాయి అవార్డుగ్రహీత డా. సుద్దాల అశోక్ తేజ తో ఇష్టాగోష్ఠి కార్యక్రమం భీమునిపట్నం చిన్న బజార్ శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో కళాసాహితి ఆధ్వర్యంలో మార్చి 4 న నిర్వహించ నున్న ట్లు ఆ సంస్థ అధ్యక్షులు పొత్తూరి రాజేంద్రప్రసాద్ వర్మ, కార్యదర్శి అడిదం సన్యాసి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. 4 వ తేదీన సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు జరగనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గోవాలని ఆయన కోరారు.

# పశుసంవర్ధక శాఖపథకాలు అమలుపైసమీక్ష

**పశుసంవర్ధక శాఖఏడిగణపతి రావువెల్లడి**

గరుగుబిల్లి, ఫిబ్రవరి28, మేజర్ న్యూస్: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం అమ లు చేస్తున్న పథకాలపై మండల కేంద్రంలోని ఏరియా పశువైద్య శాలలో బుధవారం ఆయా గ్రామాల పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గరుగుబిల్లి ఏరియా పశు వైద్యశాల అసి స్టెంట్ డైరెక్టర్ బి గణపతిరావు మాట్లాడుతూ గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలను నిర్దేశించిన సమయంలో గా రైతులకు అందజేయాల్సి ఉందన్నారు. మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ మాట్లాడుతూ పశువులుకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయాల్సి ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో పశువైద్య సిబ్బం ది మంత్రబుద్ధి శ్రీరాములునా యుడు, ఏ వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# రాఘవేంద్రరావు కార్యదక్షతకు ప్రతిఫలం నాఫ్కబ్ పదవి!

## చలసాని ఎన్నిక దక్షిణాదికే గర్వకారణం

## సన్మానసభలో సీనియర్ సహకారవేత్త 'మానం' కితాబు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** పాలకపక్షం, ఉద్యోగులు, సభ్యులు కలసికట్టుగా వుంటే సహకార సంస్థల అభివృద్ధికి ఢోకా వుండదని మాజీ శాసనసభ్యులు, సీనియర్ సహకారవేత్త మానం ఆంజనేయులు అన్నారు. ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు సమర్థ నేతృత్వం, నిబద్ధతను చూసి తాను గర్విస్తున్నానని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీస్ (నాఫ్కబ్) డైరెక్టర్ కోసం ఫిబ్రవరి 12న జరిగిన ఎన్నికల్లో చలసాని రాఘవేంద్రరావు అఖండ విజయం సాధించడాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో మంగళవారం సాయంత్రం ఆయనను ఘనంగా సన్మానించారు. హెల్త్ వర్సిటీ సమీపంలోని ఎంఎన్ఆర్ లైబ్రరీ హాల్లో వైభవంగా జరిగిన సభకు మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, ఫెడరేషన్ అధ్యక్షులు చిట్టూరి రవీంద్ర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మానం ఆంజనేయులు మాట్లాడుతూ విశాఖ కో ఆపరేటివ్ బ్యాంకుని గుజరాత్, మహారాష్ట్రలోని బ్యాంకులు మినహా దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి చేర్చడంలో రాఘవేంద్రరావు నాయకత్వ పటిమ తోడ్పడిందని ప్రశంసించారు. బ్యాంకు వ్యవస్థ మొత్తాన్ని ఒక జట్టుగా ముందుకు నడపడంలో ఆయన సఫలీకృతులయ్యారనడానికి ఇదే నిదర్శనమని అభివర్ణించారు.

**నాఫ్కబ్ డైరెక్టర్ ఎన్నిక ఆషామాషీ కాదు.**

నాఫ్కబ్ డైరెక్టర్ గా రాఘవేంద్రరావు ఎన్నిక ఆషామాషీ విషయం కాదని, తాను మూడు దశాబ్దాలకు పైగా డైరెక్టర్ గా వున్నా ఫెడరేషన్ తరపున పరోక్ష పద్ధతిలో కొనసాగానని, రాఘవేంద్రరావు విశాఖ బ్యాంక్ ప్రతినిధిగా ప్రత్యక్ష ఎన్నికల్లో ఘన విజయం సాధించడం దక్షిణాదికే గర్వకారణ మన్నారు మానం ఆంజనేయులు అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 50 ఓట్లు మాత్రమే వుండగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల ప్రతినిధుల విశ్వాసం కూడా చూరగొని అత్యధికంగా 211 ఓట్లు పొందడం రాఘవేంద్రరావు కార్యదక్షతకు నిదర్శనమన్నారు. సహకార సంఘాలు ప్రజల కోసం పుట్టిన సంస్థలనీ, పరస్పర సహకారంతోనే అవి ముందుకు సాగగలవని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులపై ఆధారపడే పరిస్థితి తెచ్చుకోకపోవడం శ్రేయస్కరమని సలహా ఇచ్చారు. బాండ్ల విక్రయం మిషతో ప్రభుత్వాలే నిధుల కోసం సహకార బ్యాంకులపై ఆధారపడుతున్న విషయాన్ని మనం గమనించాలని సూచించారు. ఇటీవలి కాలంలో ఆర్బీఐ విధిస్తున్న నిబంధనలు దుర్మార్గంగా వున్నాయని ఆయన ఆక్షేపించారు. ఆర్బీఐ అధికారులు చెప్పింది చెప్పినట్టుగా మనం ఆచరించామంటే సంస్థలు దెబ్బతింటాయని వ్యాఖ్యానించారు. సహకార వ్యవస్థలో సభ్యుల ప్రయోజనాలే ప్రధానమని, ఈ దృష్ట్యా ఆర్బీఐ నిర్ణయాలు వ్యతిరేకంగా వున్నపుడు అవసరమైతే కోర్టుల్లో కేసులు కూడా దాఖలు చేయాలని ఆయన సూచించారు. సభ్యులకు డివిడెండ్ ఇచ్చే విషయంలోనూ ఆర్బీఐ జోక్యం చేసుకొని జొరబడిందనీ, ఈ విషయంలో సహకార సంస్థలదే అంతిమ నిర్ణయమని ఆంజనేయులు స్పష్టం చేశారు. నాఫ్కబ్ సభ్యుడిగా సహకార అర్బన్ బ్యాంకుల అనేక సమస్యలపై ఇప్పటికే గొంతెత్తుతున్న రాఘవేంద్రరావు ఇపుడు డైరెక్టర్ గా రెట్టించిన బాధ్యతతో పనిచేస్తారనడంలో తనకెలాంటి సందేహం లేదంటూ మానం ఆంజనేయులు శుభాకాంక్షలు తెలిపారు సభాధ్యక్షులు చిట్టూరి రవీంద్ర మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంకు ని ఉన్నత స్థానంలో నిలిపిన ఖ్యాతి మానం ఆంజనేయులు, చలసాని రాఘవేంద్రరావుకు దక్కుతుందన్నారు. నాఫ్కబ్ డైరెక్టర్ గా రాఘవేంద్రరావు విజయం ఆయన పట్ల విశ్వాసానికి గుర్తింపు అని, రాష్ట్రం నుంచి వెళ్ళిన ప్రతినిధుల 32 ఓట్లూ గుంపుగుత్తగా సాధించటం ఆయన ఆదర్శ విధానాలకు గొప్ప గుర్తింపు అని చెప్పారు ఫెడరేషన్ ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ జిలానీ స్వాగతోపన్యాసమిస్తూ విశాఖ కోఆపరేటివ్ బ్యాంకు ను అప్రతిహతంగా విజయవంతంగా నడుపుతున్న రాఘవేంద్ర రావు నాఫ్కబ్ డైరెక్టర్ కావడం రాష్ట్రానికే గర్వకారణమన్నారు. అవసరమైనపుడల్లా సలహాలిస్తూ రాష్ట్రంలోని 46 అర్బన్ బ్యాంకులకూ ఆయన పరోక్షంగా చైర్మన్, డైరెక్టర్ పాత్రను పోషిస్తున్నారని అభినందించారు. అయినా అర్బన్ బ్యాంకుల ముందు అనేక సమస్యలున్నాయని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.



**సేవాదృక్పథం, నిబద్ధతే విజయరహస్యాలు: చలసాని**

సేవా దృక్పథం, సమాజం పట్ల నిబద్ధతతో సహకార సంఘాలు నడిపితే అవి ఎప్పటికీ విఫలం కావని మనకున్న అనుభవాలు చెబుతున్నాయని సన్మాన గ్రహీత, విశాఖపట్నం కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్, నాఫ్కబ్ డైరెక్టర్ చలసాని రాఘవేంద్రరావు ఉద్ఘాటించారు. ఈ అనుభవాల దిశగా అర్బన్ బ్యాంకులు, క్రెడిట్ సొసైటీలను ఐక్యంగా ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నిద్దామన్నారు. 83లో ఆంజనేయులు గారు బ్యాంక్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి సహకార వ్యవస్థతో తనకు అనుబంధం ఏర్పడిందన్నారు. 1993లో ఉద్యోగ సంఘం నాయకుడిగా వుంటూనే బ్యాంకు డైరెక్టర్ గా ఎన్నికయ్యానన్నారు. మొదట ఉద్యోగిగానే కాక కార్మిక సంఘాల నిర్వహణలో బాధ్యతలు నిర్వహించానని, సంఘానికి అధ్యక్షునిగా వీరోచితమైన అనేక పోరాటాల్లో పాల్గొన్నానన్నారు. పెద్దలు ఆంజనేయులు తొమ్మిది రోజులు నిరాహార దీక్ష చేస్తే అరెస్టు చేశారనీ, ఆ పోరాటాన్ని కొనసాగించే బాధ్యతను నిర్వర్తించానని చెప్పారు. అనేక కార్మిక పోరాటాలలో భాగస్వామిగా వుండటం ఒక పాత్ర అయితే సహకార రంగంలో యాజమాన్యంలో వుండటం మరో పాత్ర అని తెలిపారు. ఈ రెండూ విరుద్ధమైనవిగా కనబడుతున్నప్పటికీ కొన్ని సామీప్యతలు కూడా ఈ బాధ్యతల్లో ఉన్నాయన్నారు. నిజానికి పదవులు అనేది మనం చూసే కోణాన్ని బట్టి ఉంటుందనీ, ఎవరైనా పదవి అని భావిస్తే అది న్యాయమైంది కాదేమోననిపిస్తుందన్నారు. పదవి అనేది ఒక బాధ్యతతో కూడుకున్నదనీ, ఆ బాధ్యత నిర్వర్తించడంలోనే దానికి గౌరవం వస్తుందని రాఘవేంద్రరావు స్పష్టం చేశారు. వ్యక్తికి గౌరవం వస్తుందితప్ప పదవి ఉన్నంత మాత్రంచేత ఒక వ్యక్తి గౌరవం పెరుగుతుందని తాను అనుకోవడం లేదన్నారు. నాఫ్కబ్ డైరెక్టర్ గా ఎన్నిక కావడం ఒక గౌరవప్రదమైనదే అయినా ఇది ఒక బాధ్యతతో కూడుకున్నదన్నారు. ఇక్కడ చాలామంది వక్తలు మనందరి సమస్యల పరిష్కారానికి ప్రతినిధిగా ఏదో చేయాలనే ఆశను, ఆకాంక్షను వ్యక్తం చేశారనీ, ఇది తానొక్కడి చేతిలో వుంటుందని అనుకోవడం లేదన్నారు. మీ అందరి సహకారంతోనే అక్కడ నా గళం వినిపించగలనని చెప్పారు. కోఆపరేటివ్ స్థాయిలో, బ్యాంకుల స్థాయిలో తప్పుచేసి దాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం సహకరించాలంటే సొసైటీలు, బ్యాంకులను సమర్థవంతంగా నడుపుకోవాలని, ఏమైనా ఇబ్బందులొస్తే సలహాలు, సూచనలు ఫెడరేషన్ ద్వారా పొందుదామని చెప్పారు. మహారాష్ట్ర, కర్ణాటకలో మెరుగైన పద్ధతులున్నాయని, ఆ తరహాలో చట్టాల్లో కూడా మార్పులు తెచ్చుకోగలిగితే రుణ వసూళ్లలో ఇబ్బందులు అధిగమించవచ్చని చెప్పారు. ఇక్కడ అభినందన సభ ఏర్పాటు చేసి ఇంతమంది అనేక ప్రాంతాల నుంచి వచ్చి అభినందనలు నాఫ్కబ్ సభ్యులు ఈ సందర్భంగా రాఘవేంద్రరావు ను శాలువాలు, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాణి కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎం వెంకటరత్నం, ఇన్నిస్ పేట కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కేఏ రామారావు, జాంపేట కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బి జయకుమార్, గాంధీ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ వి వెంకటరావు, కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కె రాంబాబు, పొద్దుటూరు కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ వై కుమార్ రెడ్డి, గుంటూరు కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బి శ్రీనివాస రావు, సీఈఓ సదానంద్, గుంటూరు మహిళా కోఆపరేటివ్ బ్యాంక్ చైర్ పర్సన్ కె వాణి సుజాత, స్వశక్తి మర్కంటైల్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ జివి రామారావు, పీపుల్స్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ చైర్మన్ ఎ ఎల్లారావు, కాకతీయ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ చైర్మన్ డిఎల్ కాంతారావు, సీఈఓ ఝాన్సీలక్ష్మి, ఫెడరేషన్ డైరెక్టర్ ఎస్ రవీంద్ర కుమార్, ఆర్యాపురం కోఆపరేటివ్ బ్యాంక్ అధికారి జగన్నాథ్ రెడ్డి, కాకినాడ కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ సత్యనారాయణ, కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ జనరల్ మేనేజర్ ఎన్ రంగబాబు, సహకారభూమి జర్నల్ కోపరేటివ్ సొసైటీ చైర్మన్ దాసరి కేశవులు, సెక్రటరీ వీరమాచనేని రత్నప్రసాద్,బ్యాంక్ డైరెక్టర్ జె వి సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు

# 93 రకాల బృందాలు

## 1500 మంది ఓటర్ల దాటితో అనుబంధ పోలింగ్ కేంద్రం ఏర్పాటు

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున



**విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు, ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు జిల్లా వ్యాప్తంగా 93 రకాల బృందాలను నియమించినట్లు జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. ఒక్కో అసెంబ్లీ నియోజవర్గ పరిధిలో ఏడేసి బృందాలు పని చేస్తాయని వాటిలో ఎన్నికల వ్యయం, ఎంసీసీ అమలు, స్థూల, సూక్ష్మ స్థాయి పరిశీలనపరమైన అంశాలపై బృందాలు నిఘా ఉంచుతాయని తెలిపారు. బుధవారం తన ఛాంబర్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఓటర్ల జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల కేటాయింపు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల జాబితాను అత్యంత పారదర్శకంగా రూపొందించామని, రాజకీయ పార్టీలు, ప్రజల సహకారంతో ఎన్నికల ప్రక్రియను కూడా సమర్థంగా నిర్వహిస్తామని చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సలహాలు, సూచనలు అందజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ స్థాయి సమావేశాల్లో కూడా భాగస్వామ్యం కావాలని సూచించారు. 22.01.2024న తుది జాబితా విడుదల చేసిన నాటికి జిల్లాలో ఓటర్ల సంఖ్య 19,42,593గా ఉందని తదనంతరం చేపట్టిన మార్పులు, చేర్పుల ద్వారా 19,847 మంది ఓటర్లు కొత్తగా పెరిగారని కలెక్టర్ వివరించారు. 28.02.2024 నాటికి జిల్లాలో ఓటర్లు సంఖ్య 19,62,440గా ఉందని స్పష్టం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల సంఖ్యను అనుసరించి జిల్లాలో 1941 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఎక్కడైనా ఓటర్ల సంఖ్య 1500 దాటితే ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో అనుబంధ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. దీనికి సంబంధించి మార్చి 05వ తేదీ నాటికి వచ్చిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకొని కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల కేటాయింపు తదితర అంశాలపై వారి సలహాలు, సూచనలు అందజేశారు.సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఒడిశాలో రాజశ్యామల ఆలయం

- జర్సుగూడలో ఆలయ నిర్మాణం
- స్వరూపానందేంద్ర చేతులమీదుగా విగ్రహ ప్రతిష్ట



**విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:**ఒడిశా రాష్ట్రం జర్సుగూడలో నూతనంగా రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని నిర్మించారు. అక్కడి ఎమ్మెల్యే దీపాలి ఆధ్వర్యంలో దివంగత నభా కిషోర్ దాస్ కుటుంబం నిర్మించిన ఆలయంలో బుధవారం ప్రతిష్టాపన మహోత్సవం జరిగింది. విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి చేతులమీదుగా మీదుగా ప్రతిష్టాపనోత్సవాన్ని నిర్వహించారు. దీనికోసం స్వరూపానందేంద్ర స్వామి విశాఖ నుండి జర్సుగూడ వెళ్ళారు. మూడు రోజులపాటు ప్రతిష్టాపనోత్సవాలను నిర్వహించారు. జలాధివాసం అనంతరం రాజశ్యామల అమ్మవారి విగ్రహాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్టించారు. ఈ సందర్భంగా చేపట్టిన ప్రతిష్టా హోమాల పూర్ణాహుతిలో కూడా స్వరూపానందేంద్ర స్వామి పాల్గొన్నారు. ఆలయ నిర్మాణం మొత్తం విశాఖ శారదాపీఠం పర్యవేక్షణలోనే పూర్తయింది. రాజశ్యామల అమ్మవారి విగ్రహం తమిళనాడుకు చెందిన నిష్ణాతులైన శిల్పులు రూపొందించారు

# విశాఖ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు



మద్రిపాలెం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్: విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి కళాశాలలో ఇంజనీరింగ్ విదార్థులు, పాలిటెక్నిక్ విద్యార్థులు ఆద్వర్యంలో నేషనల్ సైన్స్ సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా,, వి. శ్రీదర్ పట్నాయక్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ జి.సత్యనారాయణ పాల్గని "ప్రాజెక్ట్ ఎక్స్ పో ను ప్రారంబించారు.అదేవిదంగా "సి.వి రామన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాలాల చైర్మన్ విద్యార్థిని, విదార్థులను ఉద్దేసించి మాట్లాడుతూ సైన్స్ విభాగానికి చెందిన విషయాలను, పరిజ్ఞానాన్ని, సృజనాత్మకతను పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు టెక్నాలజీ కనుగుణంగా సైన్స్ కి సంబందించిన విషయాలను తెలుసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సైన్స్ ప్రాజెక్టులను నరవ జెడ్.పి.హెచ్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, నరవ గురుకుల పాఠశాల విద్యార్థులు సుమారు 200 మంది సైన్స్ ప్రాజెక్టలను తిలకించారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ పి. ప్రసాద్ వివిద విభాగాల అధిపతులు, ఉపాధ్యాయులు, ఇంజనీరింగ్ విద్యార్థిని, విద్యార్థులు, పాలిటెక్నిక్ విదార్థులు తదితర సిబ్బంది పాల్గొన్నారు

# జీకే ఆర్ పురం రహదారి మరమ్మతులుకు బేబీ నాయన ఆర్థిక సహకారం

**బాడంగి, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మండలంలోని కోటిపల్లి గ్రామం నుండి పినపింకి గ్రామం వరకు సుమారుగా 5 కిలోమీటర్లు ఆర్ అండ్ బి రహదారి మరమ్మత్తులకు లోనయింది దీనికి కారణం పారాది బ్రిడ్జి మరమ్మత్తులకు అవ్వడంతో పెద్ద పెద్ద వాహనాలను ఈ రహదారి వైపు మళ్లించడం వలన జరిగింది దీంతో ఈ రహదారిపెద్ద పెద్ద గుంతలతో గత కొంతకాలం నుండి మరమ్మతులకు లోనవడం తో సుమారుగా నెల రోజుల నుండి ఈ రహదారి బాగు లేకపోవడం వలన ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అని భయంతో బస్సు రాకపోకలు కూడా ఆగిపోయాయి దీంతో చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు ప్రయాణ సౌకర్యం లేక అవస్థలు పడ్డారు జీకే ఆర్ పురం గ్రామస్తులంతా ముందుకు వచ్చి ఇంటింటికి చందాలు వసూలు చేసుకుని రహదారి నిర్మించుకోవడానికి ముందుకు వచ్చారు అయినా ఆ విరాళాలు చాలకపోవడంతో బొబ్బిలి నియోజకవర్గం టిడిపి జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్ వి ఎస్ కే కే రంగారావు(బేబీ నాయన)ను జీకే ఆర్ పురం గ్రామస్తులు రహదారి మరమ్మతులు నిర్మాణం కోరగా గ్రామస్తుల చందాలతో పాటు బేబీ నాయన సొంత నిధులతో సుమారుగా 5 కిలోమీటర్ల రహదారిని పెద్ద పెద్ద గుంతలను గ్రావిల్ తో పూర్చుతూ రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి రహదారి నిర్మాణమును రాత్రికి రాత్రే జీకేఆర్ పురం గ్రామస్తులంతా కలిసి ఆధునిక యంత్రాలతో



గ్రామస్తుల ఆర్థిక మరియు శ్రమదానం తో బేబీ నాయన ఆర్థిక సహాకారం తో రహదారిని పునః నిర్మించుకున్నారు ఈ రహదారి నిర్మాణం పై ప్రభుత్వం ఏ కారణం చేతనో నిర్లక్ష్యం చూపినప్పటికీ? గ్రామస్తుల ఐక్యమత్యం నిజమైన లీడర్ బేబీ నాయన ఆర్థిక సహకారంతో రహదారి నిర్మించుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు దీనిని బుధవారం ఉదయం బాడంగి మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు తెంటు రవి బాబు పరిశీలించి జీకే ఆర్ పురం గ్రామ ప్రజలను అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు

# ఈదలవలస మోడల్ పాఠశాలలో సైన్స్ సంబరాలు




**నరసన్నపేట, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** ఈదులవలస ఆంధ్ర ప్రదేశ్ మోడల్ పాఠశాల జూనియర్ కళాశాల ఆవరణలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్ సివి రామన్ చిత్రపటానికి పూలదండలతో సత్కరించారు. విద్యార్థినీ విద్యార్థులు వివిధ సైన్స్ ప్రాజెక్టను ప్రదర్శించారు. విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ప్రాజెక్ట్ ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ బొడ్డేపల్లి శ్రీరామ మూర్తి మరియు సైన్స్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాడంగి హైస్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**బాడంగి, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాడంగిలో సైన్స్ డిపార్ట్మెంట్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా చంద్రశేఖర్ వెంకటరామన్ (సి.వి.రామన్). చిత్రపటానికి పూలమాలతో హెచ్ఎం సత్యన్నారాయణ నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సి.వి రామన్ 1928 ఫిబ్రవరి 28వ తేదీ న రామన్ ఎఫెక్టను కనుగొన్నారు నీ దీంతో అప్పటినుంచి ఈ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీ గా వస్తుందని అంతే కాదు ఆయన చిన్నతనం నుంచి భౌతికశాస్త్రంలో ఎన్నో అద్భుతాలను సృష్టించారని. అయన స్ఫూర్తి అందరికీ అందేలా విద్యా సంస్థల్లో సైన్స్ దినోత్సవాలు నిర్వహిస్తున్నాయని, ఆయనను విద్యార్థులంతా ఆదర్శంగా తీసుకొనివిద్యార్థులు వైజ్ఞానిక దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఆయన అన్నారు సైన్సు ఫలాలు మంచిపనులకు మాత్రమే విద్యార్థులు వాడాలని,సి.వి.రామన్ పేరు మీద అనేక సంస్థలు టాలెంట్ టెస్టలు, సైన్స్‌కు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నాయని విద్యార్థినీ,విద్యార్థుల్లో ఆయన స్ఫూర్తిని నింపుతూ సైన్స్ అంటే మక్కువ కలిగేలా మన పాఠశాలలో కూడా ప్రతీ ఏడాది సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రతీ విద్యార్థి సృజనాత్మక ఆలోచనలతో కొత్త విషయాలను తెలుసుకోవాలని సైన్స్ మాత్రమే నిజమని, సైన్స్ పరిశోదనలు మానవాళి



అభివృద్ధికి సైన్స్ కీలక పాత్ర పోషించిందని మానవులు సుఖమైన జీవనానికి సైన్స్ మాత్రమే కీలకమని అలా అని సైన్స్ ను దుర్వినియోగం చేస్తే జీవుల మనుగడే ప్రమాదంలో పడుతుందని ఆయన తెలిపారు విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్ట్స్ చూపరులను ఆకర్శించాయి ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు సైన్స్ ఉపాధ్యాయులు రమేష్,సత్యన్నారాయణ, రామారావు,ఈశ్వరరావు తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్ కోట శ్రీ అభయాంజనేయ అలయ వార్శికోత్సవం



**లక్కవరపుకోట, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మండలం లోని ఎల్ కోట మేజర్ పంచాయతీ హాస్టల్ జంక్షన్ వద్ద నియోజక వర్గం లోనే అత్యంత ఎత్తైన విగ్రహం అయిన శ్రీ అభయాంజనేయ ఆలయ వార్షికోత్సవం బుధవారం ఆలయ ఏమిటీ సభ్యులు గ్రామ పెద్దలు అద్వర్యం ఘనంగా నిర్వహిం చారు ఈ సందర్భంగా వేద పండితులు అక్కా జోస్యుల శ్రీహరి శర్మ అద్వ ర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులకు పులిహోరా పొట్లాలు పంపినీ చేసారు ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు సంగం గోవింద రావు కమిటి సభ్యులు తరిని వెంకట రమన శ్రీనాధు భాస్కర రావు పాల్గొన్నారు.

# భిన్నమైన ఆలోచనలు.. భిన్నమైన ప్రయోగాలు

## కందివలసలో ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శనలు



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మండలంలోని కందివలస మండల ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జాతీయ విజ్ఞాన దినోత్సవ సందర్భంగా పాఠశాలలో ఆరు నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు భిన్నమైన ప్రయోగాలతో పాటు పాలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యుత్తును ఆదాచేసే పలు ప్రయోగాలతో పాటు పలు ఆలోచనలతో కూడిన విజ్ఞానదాయక అంశాలు వారి సృజనకు తార్కానంగా మారాయి. మానవుడి జీవన శైలితో పాటు శరీర భాగాలు పనిచేసే జీవ ప్రక్రియలు, జీవన శైలిలో మానవుడు అనుసరించాల్సిన విధానాలపై విజ్ఞాన ప్రదర్శనలు వారి ప్రతిభను రంజింప చేశాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించగా ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ దేశెట్టి గణేష్ లాంచనంగా ప్రారంభించి విజ్ఞాన ప్రదర్శనలో చిన్నారులు చూపిన ప్రదర్శనలను కొనియాడారు.

# ఎస్ కోట టీడీపీ టికెట్ గొంప కృష్ణకే నా?

## అతనికే అంటూ జోరుగా ప్రచారం టీడీపీలో రెబల్స్ బెడద తప్పదా ?

**లక్కవరపుకోట, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** ఎస్ కోట నియోజక వర్గం లో టీడీపీ పార్టీ నుంచి ఎమ్మెల్యే టికెట్ కోసం యువనాయకుడు రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి గొంప కృష్ణ నియోజక వర్గ పార్టీ ఇంచార్జి కోళ్ల లలిత కుమారీలు పోటా పోటీ గా ప్రయత్నిస్తూ అంతే పోటాపోటిగా పార్టీ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఇప్పటికే వీరిద్దరి మధ్య సయోధ్య కుదరక టీడీపీ కేడర్లో నాయకులూ రెండు వర్గాలుగా చీలి పోయి ప్రచారం చేస్తున్నారు ఈ మధ్య లోకేష్ శంఖారావం సభకు జనాలను తరలించడంలో కూడా అంతే పోటీ పడ్డారు అధిష్టానం ఇద్దరు మధ్య టికెట్ ఎవరికీ అనేది తేల్చక పోవడం తో సోంపురం సభలో గొంప కృష్ణకు మాట్లాడే అవకాశం కూడా ఇవ్వకుండా అంతా తానై కోళ్ల లలిత కుమారి సభను నడిపించారు దీనితో లలితమ్మ కె టికెట్ అని అందుకే గొంప కు మాట్లాడే అవకాశం కూడా ఇవ్వలేదని అక్కడికి వచ్చిన కార్యకర్తలు అనుకున్నారు ఇలా అధిష్టానం టికెట్ ఎవరికిచ్చేది తేల్చకుండా నియోజక వర్గ నాయకుల్ని కార్యకర్తలను అయోమయం లో పడేసారు ఐతే టీడీపీ జనసేనల తొలిజాబితా టికెట్స్ ప్రకటించడం తో రెండో జాబితా పై చర్చల్లో భాగంగా ఎస్ కోట టీడీపీ కి కంచుకోట గా వుంది కనుక ఇక్కడ టీడీపీ అభ్యర్థికి టికెట్ ఇవ్వడం ఖాయం అని అదిష్ఠానము నిర్ణయించడం తో పాటు లోకల్ సర్వే ఆదరముగా గొంప కృష్ణకు టీడీపీ టికెట్ కేటాయించినట్లు వార్తలు వస్తున్నాయి గొంప కృష్ణ యువకుడు ప్రజలకీ సేవ చేయాలనే సంకల్పం తో వున్నట్లు డబ్బు సంపా దించు కునే అవకాశం ఎన్ ఆర్ ఐ గా వుండి కూడా అవన్నీ వదిలేసి పార్టీ కోసం ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం తో ఎన్నో ఏళ్లుగా టీడీపీ అధినేత చంద్రబాబు లోకేష్ లతో టచ్ లో ఉండటంతో పాటు నియోజా క వర్గం లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు అలాగే ఎంపీ అభ్యర్థి శ్రీ భరత్ నారా లోకేష్ ల మద్దతు కూడా వుండడం తో ఎమ్మెల్యే టికె ట్ గొంప కె కేటాయించారని అతని అనుచరులు చెబుతున్నారు అయితే అధికారికంగా ప్రకటించవలసి వుంది అంత వరకు ఈ సస్పెన్స తప్పదు గొంప కి టికెట్ ఇ స్తే లలిత కుమరి వర్గం ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి రెబెల్ గా పోటి చేసే అవకాశాలున్నట్లు రాజకీయా విశ్లేషకులు అంటున్నారు ఏది ఏమైనా టీ డీపీ లో టికెట్ ఎవరికీ ఇచ్చినా ఇగోలు వది కలిసి పని చేస్తే గెలుపును అం దుకోగలరు లేదంటే పార్టీ కి నష్టం తప్పదు అని విశ్లేషకులు అంటున్నారు.



# ప్రీ స్కూల్ పిల్లలకు ఆటపాటలతో పాటు విద్యను అందించాలి

## -మన్యం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం ఎన్ రాణి

**సాలూరు, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** అంగన్వాడి కేంద్రాలలో ప్రీస్కూల్ పిల్లలకు ఆటపాటలతో పాటు విద్యను కూడా అందించాలని పార్వతీపురం మన్యం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం ఎన్ రాణి సూచించారు. సాలూరు పట్టణంలో బుధవారం సాలూరు ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో ఉన్నటువంటి అంగనవాడి కేంద్రాలను ఆమె అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. 14వ వార్డు బంగారమ్మ కాలనీ అంగన్వాడి కేంద్రాలలో స్టాకు రిజిస్టర్ లను మరియు గర్భిణీలు బాలింతలు ప్రీస్కూల్ పిల్లల హాజర పట్టిక రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పీడీ ఎం ఎన్ రాణి మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి కేంద్రాలలో ప్రీస్కూల్ పిల్లలకు ఆటపాటలతో పాటు నాణ్యమైన విద్యను అందించినట్లయితే ఉన్నతమైన చదువులకు పునాదిగా ఉంటుందని తెలిపారు. 14వ వార్డు బంగారమ్మ కాలనీ అంగన్వాడి కేంద్రంలో ప్రీ స్కూల్ పిల్లలు యాక్టివ్ గా ఉండడంతో పిడి సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి అంగన్వాడి కేంద్రాలలో ఇటువంటి ఆటపాటలతోపాటు విద్యుత్ అందించే విధంగా చర్యలు



తీసుకోవాలని స్థానిక అర్బన్ ప్రాజెక్ట్ సిడిపిఓ బి సత్యవతికి ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలలో ఉన్నటువంటి పిల్లలు యొక్క ఎత్తులు, బరువులు ప్రతినెల సక్రమంగా సంబంధిత రికార్డులలో పొందుపరచాలని సూచించారు. పిల్లల యొక్క ఎదుగుదలను వారి తల్లిదండ్రులకు అంగన్వాడీ కార్యకర్తలు గృహ సందర్శనలు చేసి తెలియపరచాలని తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని గర్భిణీలు బాలింతలకు సక్రమంగా పంపిణీ చేసే విధంగా ఉండాలని సూచించారు. రక్తహీనత లోపాలు మాతృ శిశు మరణాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సిడిపిఓ కి సూచించారు. అంగన్వాడి కార్యకర్తలు ప్రమీల, పద్మ పాల్గొన్నారు.

# సైన్సుతోనే సమాజాభివృద్ధి



**పాలకొండ, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** సమాజాభివృద్ధిలో ప్రతి అడుగూ సైన్సుతోనే ముడిపడి ఉంటుందని వెంకంపేట ఎంపీయూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.పరాంకుశంనాయుడు అన్నారు. జాతీయ సైన్సు దినోత్సవంలో భాగంగా పాఠశాలలో బుధవారం విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం పరాంకుశంనాయుడు మాట్లాడు తూ డాక్టర్ సి వి రామన్ జీవిత చరిత్ర ద్వారా ఎంతో నేర్చుకోవాలన్నరు. దాని వల్ల ప్రశ్నించడం అలవాటు చేసుకుని ఆ ప్రశ్నలకు సమాధానం ఓపికతో వెతకడం వల్ల సమాజంతో పాటు విద్యార్థుల్లోని విజ్ఞానం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన విజ్ఞాన ప్రదర్శనలను ప్రదర్శించారు. వాటిని గురించి విద్యార్థులు వివరించారు. కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయిని నాగమణి, ఉపాధ్యాయులు గోపి, మల్లేషు, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన వైసీపీ, సిపిఐ నాయకులు



**గొలుగొండ, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం సిహెచ్.నాగాపురం గ్రామానికి చెందిన 10 కుటుంబాలు వైసిపి నుండి తెలుగుదేశం పార్టీలో చేరాయి. వీరందరికి మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ టీడీపీలోకి చేరిన మనస్ఫూర్తిగా ఆహ్వానం పలుకుతున్నామన్నారు. రాష్ట్రం చాలా నష్టపోయిందని, కావున అందరూ ఆలోచన చేసి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడుతో పాటు సిహెచ్.నాగాపురం మాజీ సర్పంచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



**మాకవరపాలెం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** స్థానిక ఉన్నత పాఠశాలలో బుధవారం గౌతమి లలిత కళా శిక్షణా కేంద్రం ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రంగరాజు, శేషగిరిరావు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకే పోటీలు ఏర్పాటు చేశామన్నారు. విజేతలకు ఉగాది రోజున బహుమతులు అందిస్తామన్నారు.

# ఆర్ ఐటిఐలో స్వల్పకాలిక కోర్సులపై శిక్షణ

**అరకులోయ, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** స్వల్పకాలిక కోర్సులపై శిక్షణా తరగతులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు స్థానిక ప్రభుత్వ నివాసాను బంధ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఆర్ ఐ టి ఐ) ప్రిన్సిపాల్ డి. వెంకటేశ్వర్రావు తెలిపారు. స్థానిక ఆర్ ఐ టి ఐ లో ఆయన విలేకరులతో బుధవారం మాట్లాడుతూ ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం (పి యం కె వి వై 4.0) కింద స్వల్పకాలిక కోర్సులపై శిక్షణా తరగ తులు నిర్వహించనున్నామన్నారు. సర్వేయింగ్ అసిస్టెంట్ (సివిల్) డేటా ఎం ట్రీ ఆపరేటర్ (కంప్యూటర్ కోర్స్) లలో మూడు నెలల కాల వ్యవధిలో శిక్షణ తరగతులు జరుగుతాయని ఆయన చెప్పారు. పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండి 16 సంవత్సరాల వయస్సు పైబడిన వారు స్వల్పకాలిక కోర్సులలో శిక్షణ పొం దేందుకు అర్హులన్నారు. ఈ మేరకు స్వల్పకాలిక కోర్సులపై శిక్షణ పొం దేందుకు ఆసక్తి కనబరిచే వారు వచ్చే నెల 10వ తేదీలోగా దరఖాస్తులు చేసు కోవచ్చునని ఆయన తెలిపారు. కోర్సులకు సంబంధించి వివరాలు తెలు సుకో గోరేవారు తమ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని స్థానిక ప్రభుత్వ నివాసాను బంధ పారిశ్రామిక సంస్థ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్రావు చెప్పారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**మాకవరపాలెం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పవన విద్యుత్తు, సోలార్ విద్యుత్తు, ట్రాఫిక్ సిగ్నల్స్, ఏటీఎం యంత్రము, ఇంద్ర రకాలకు సం బంధించిన అనేక మోడల్ని తయారు చేసి ప్రదర్శించారు. అనంతరం పాఠ శాల హెచ్ఎం రాము మాట్లాడుతూ నిత్య జీవితంలో సైన్స్ పాత్ర కీలకమ న్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లోవరాజు, సంతోషి పాల్గొన్నారు.



# డిగ్రీ కళాశాలల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవం



**అరకులోయ, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని బుధవారం వేడుకగా నిర్వహించారు. జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్క రించుకొని అపార మేధావి వర్గానికి చెందిన సి.వి.రామన్ చిత్రపటానికి కళాశాలల బోధన, బోధనేతర సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివా ళులు అర్పించారు. జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు నిర్వహిం చారు. ఈ పోటీల్లో గెలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రతిష్ఠాత్మక భారతరత్న అందుకున్న తొలి మేధావి సి.వి. రామన్ సేవలను కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్, డాక్టర్ సిహెచ్. రామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్స్ పట్టాసి.చలపతిరావు, డాక్టర్ కె.పుష్ప రాజ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ నాగబాబు, వై.విజయలక్ష్మి, మొష్యా. అనిత కుమారి, అధ్యాపకురాలు సుందరీరాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ డే వుత్సవాలు



**లక్కవరపుకోట, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మండలం లోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ సైన్స్ డే వుత్సవాలను బుధవారం నిర్వహించారు కొట్యాడ ఉన్నత పాఠశాలలో ఎచ్ ఎం పద్మావతి ఆధర్యం లో జమదేవిపేట జ్యోతిబా పూలే బిసి బాలికల పాఠశాలలో ప్రిన్సిపల్ యూ విజయకుమార్ అద్వర్యం లో సీవీ రామన్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్బంగా విద్యార్థినీ విద్యార్థులు వివిధ సైన్స్ ప్రయోగాలకు సంబందించిన మోడల్స్ ని తయారు చేసి ప్రదర్శించారు ఈ సంర్బంగా సైన్స్ యొక్క ఉపయోగము సమాజానికి ఎంత ఉందొ వివరించారు అలాగే వివిధ రంగాలలో ఎన్నో ఆవిష్కరణలు చేసిన శాస్త్రవేత్తల గురించి విద్యార్థులకు తెలియజేసారు ఈ కార్యక్రమం లో సైన్స్ ఉపాధ్యాయులు అన్ని సబ్జక్ట్స్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టాలను అమలు చేయాలి



**నరసన్నపేట, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం. ఆదినారాయణమూర్తి, మండల అధ్యక్షుడు తర్ర లక్ష్మణరావు ఆధ్వర్యంలో నరసన్నపేట పట్టణంలో బుధవారం నియోజకవర్గస్థాయి భవన నిర్మాణ కార్మికుల రిలే నిరాహార దీక్ష అంబేద్కర్ జంక్షన్ వద్ద నిర్వహించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలో తొక్కుతున్నాయని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని ఇతర పథకాలకు మళ్లించి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది భవనిర్మాణ కార్మికులు ఉన్నారని భావన నిర్మాణ కార్మిక నిధిని మళ్లించి బిల్డింగ్ వర్క్ క్లైమ్ పరిష్కరించకపోవడం వల్ల వీరికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి రిలే నిరాహార దీక్ష కు మద్దతు తెలియజేసిన మాజీ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన భవన నిర్మాణ కార్మికుల పై రాష్ట్ర ప్రభుత్వం 1214 మెమో తక్షణమే రద్దు చెయ్యాలని,పెండింగ్లో ఉన్న క్లైమ్స్ వెంటనే విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు.కార్మికుల ఐక్యత తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని,ప్రస్తుత ప్రభుత్వం 53 నెలలుగా కార్మిక రంగాన్ని పూర్తిగ వారి నిధులు, విధులను పక్కన పెట్టిందిఅని. ప్రభుత్వం ఏర్పడిన నుండి కూడా ఇసుకను నిలిపి వేసి కార్మికుల పొట్ట కొట్టింది, ఇనుము, ఇసుక, సిమెంట్, ఇతర నిర్మాణ రంగానికి సంబంధించిన సామాగ్రి రేట్లు పెరుగుదల చేసి నిర్మాణాలు తగ్గించి వారిని రోడ్డున పడేసింది అని.ఇప్పుడు కొత్తగా మెమో 1214 తీసుకు వచ్చి వారి కార్మికులకు సంక్షేమ పథకాలు నిలుపుదల చేశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్టంలో నిర్మాణ కార్మికులకు, మరణం, వివాహం, పిల్లలు చదువులు, స్కాలర్షిప్, వైద్య ఖర్చులు వంటి సదుపాయాలు తెలుగుదేశం పార్టీ వారి పక్షాన నిలిచింది అని తక్షణమే ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల యొక్క డిమాండ్ లు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశా రు. ఈకార్యక్రమంలోమాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు,రాష్ట్ర ఎస్సీ కార్యదర్శి బేవార రాము, ఉమామహేశ్వరరావు, పైల రాము, వాన అప్పారావు, బోర సూర్యనారాయణ, నాయకులు,భవన నిర్మాణ కార్మిక మేస్త్రిలు పాల్గొన్నారు.

# దర్జీల జీవితంలో వెలుగు నింపుతాం

## : తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్



**పార్వతీపురం రూరల్, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** ప్రస్తుత ఆధునిక జీవితంలో మానవాళిలో అనేక మార్పులు చేర్పులు జరుగుతున్నాయని ఇతరుణంలో దర్జీలు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దర్జీలకు తగిన న్యాయం చేస్తామని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ మద్దతు పలకాలని నియోజకవర్గ తెదేపా నాయకులు బోనాల విజయ్ చంద్ర అన్నారు. టైలర్స్ డే సందర్భంగా మండలంలోని నర్సిపురంలో ఆ సంఘ నాయకులు సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయ్ చంద్ర టైలర్ యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పార్టీపరంగా భరోసా ఇస్తూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయం సాధిస్తే తమ నాయకుడు దృష్టిలో టైలర్ సమస్యను పెట్టి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుత అధునాతన యుగంలో రెడీమేడ్ వైపు యువత ఆసక్తి చూపిస్తున్నారని, ఈ సమయంలో టైలర్లు ఆర్థిక సంక్షేమంలో కొట్టుమిట్టు ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తమ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయ్ చంద్రకు టైలర్స్ సంఘ నాయకులు ఘనంగా సత్కరించారు.

# ప్రజాప్రతినిధులు, వేతనదారులు లేని ఉపాధి సామాజిక తనిఖీ ప్రజావేదిక

**- ఎపియం, టెక్నికల్ అసిస్టెంట్ లను మందలించిన డ్వామా పిడి చిట్టిరాజు**

**- వర్క్ సైట్ బోర్డులు పలుచోట్ల లేవని సోషల్ ఆడిట్ వెల్లడి**



**కొత్తూరు, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పథకం ఆశయం నీరుగారిపోయింది. మండల పరిషత్ కార్యాలయం లో బుధవారం నిర్వహించిన ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక కు ముఖ్య అతిథిగా డ్వామా ప్రాజెక్ట్ డైరక్టర్ చిట్టిరాజు హాజరయ్యారు. సామాజిక తనిఖీ కార్యక్రమానికి సర్పంచ్ లు, యంపిటిసిలు, వేతనదారులు ఒక్కరు కూడ హాజరు కాలేదు.సామాజిక తనిఖీ ప్రజావేదికకు హాజరు కావాలని సర్పంచ్లు, యంపిటిసి లకు నోటీసులు ఇచ్చామని సంభంధిత అధికార్లు చెబుతున్నారు. సామాజిక తనిఖీ బృందాల నివేదికలు సమావేశంలో ప్రజా ప్రతినిధులు ఎదుట చదివి విన్పిస్తుండగా ఉపాధి అమలు తీరు వారిలోటు పొట్లు, సిబ్బంది పనితీరు పై సమావేశం లో చర్చించడం, అవినీతి అక్రమాలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అటువంటి కార్యక్రమం సామాజిక తనిఖీలో ఎచ్చట కన్పించలేదు పంచాయితీ కేంద్రాల్లో క్షేత్ర సహాయకులు ఎర్రర్ రిజిస్టర్లు రికార్డుల నిర్వహణ, వివిధ గ్రామాల్లో వర్క్ సైట్ బోర్డులు లేకపోవడం డ్వామా పిడి చిట్టిరాజు మండిపడ్డారు.ఎర్రర్ రిజిస్టర్లు, వర్క్ సైట్ బోర్డు లేకపోవడం ఎక్కడా లేకపోవడం, బోర్డులు లేకుండా పనులు ముగించారని సామాజిక తనిఖీల్లో వెల్లడి కావడం తో పిడి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ పని చేయనిసిబ్బందిని పనిచేయించడం లేవా అంటూ ఏపియం హేమలత పై మండి పడ్డారు, అదేవిధంగా టెక్నికల్ అసిస్టెంట్ పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం లో అక్రమాలు వెలికి తీసేందుకు, వేతనదారులకు పనికి తగిన వేతనం అందుతుందా లేదా గ్రామాల్లో ఉపాధి పనులు జరుగుతున్నాయా లేదా అన్న అంశం పై చర్చ జరగాల్సి ఉంది.ఐతే ప్రజాప్రతినిధులు, వేతన దార్లు హాజరు కాక పోవడం తో నామమాత్రంగా నిర్వహించారన్న ఆరోపణలు ఉన్నాయి. సమావేశంలో పాల్గొన్న వైసీపీ. నేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతిఒక్కరికి పనికల్పించాలని, అక్రమాలు జరగకుండా పనులు సక్రమంగా నిర్వహించాలని కోరారు. అక్రమాలు జరిగితే సాహించేది లేదన్నారు. యం పిపి సవర సావిత్రి అధ్యక్షత వహించారు. సమావేశానికి కార్యక్రమంలో యస్ ఆర్ పి యం తిరుపతిరావు, జిల్లా విజిలెన్స్ అధికారి లవరాజు, ఏ పి డి లు రాధ, మురళీకృష్ణ, యంపిడిఓ త్రివిక్రమ్, ఎపివో హేమలత తదితరులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ విద్యార్థులకు సురక్షిత త్రాగునీరు

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎంఈఓ




**నరసన్నపేట, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం గుండివిల్లిపేట మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ డే ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు,సమగ్ర సర్వ శిక్ష ఎ. ఎమ్. ఓ, జి. లక్ష్మీనారాయణపాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టును పరిశీలించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. సైన్స్ విశిష్టతను విద్యార్థులకు వివరించి మానవ మనుగడకు సైన్సు ప్రధానమైనదని, నిత్యజీవితంలో సైన్స్ ఉపయోగాలు అనేకం ఉన్నాయని విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన వాటర్ ప్లాంట్ ను ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ, విద్యాశాఖ అధికారి శాంతారావు చేతులమీదుగా ప్రారంభోత్సవం నిర్వహించారు.

## తాడేపల్లిగూడెం బహిరంగ సభకు

# మాడుగుల మండల జనసైనికులు



**వి.మాడుగుల, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం ప్రత్తిపాడు హైవే దగ్గర టిడిపి, జనసేన ఉమ్మడి భారీ బహిరంగ సభకు మాడుగుల మండల జనసేన సైనికులు దాసరి అచ్యుతరావు, మండల ప్రధాన కార్యదర్శి కాలింగి కాంతారావు, జాయింట్ సెక్రెటరీ గుమ్మాల అప్పలనాయుడు, గుమ్మల నానాజీ, కాలింగి వరహాల మూర్తి, పడాల శ్రీను, దాసరి కొండబాబు, పళ్ళరాజు, శ్రీను, దొరబాబు, కొండబాబులు తరలివెళ్లారు.

# నాలుగు నెలలైనా మంచినీటి పైపులను పూర్తి చేయరా



**రామభద్రపురం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోనిబుసాయవలస గ్రామంలో జలజీవన్ మిషన్ కింద కొళాయి మంజూరియా నాలుగు నెలలైనా పనులు పూర్తిగా కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతి ఇంటికి ఒక కొళాయి కనెక్షన్ ఇస్తామని చెప్పి రోడ్లు పూర్తిగా ధ్వంసం చేశారని ఇప్పటికే కూడా కొళాయి కనెక్షన్ ద్వారా నీరు రావడం లేదని వాపోయారు ఈ సమస్య పరిష్కరించాలని ఆర్ డబ్ల్యూ ఎస్ డీ ఈ ని ఎన్నిసార్లు కోరినా ఫలితం లేక పోతుందని బుసావలస సర్పంచ్ ప్రతినిధి గంట సాయికుమార్ తెలిపారు ఇంటింటికి కలెక్షన్ ఇస్తామన్న అధికారులు ఐదేళ్లకు ఒక కనెక్షన్ ఇవ్వడం ఏంటి అని ప్రశ్నించారు ఇప్పటికైనా అధికారులు ఈ పైపులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# జాతీయ విద్యాసంస్థలు జిల్లాకు ఒక్కటైనా తెచ్చారా

## బిజెపి జిల్లా అధ్యక్షులు ఉమా మహేశ్వరరావు



**కొత్తూరు, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** బిజెపి ప్రభుత్వం ఉచిత బియ్యం ప్రజల కిచ్చేరూపాయకి కిలో బియ్యం పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మంగళం పాడిందని రాష్ట్ర ప్రభుత్వం పై భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు బిర్లంగి ఉమా మహేశ్వరరావు తీవ్ర స్థాయిలో ద్వజ మెత్తారు. రాష్ట్రంలో బిజెపి చేపట్టిన ప్రజాపోరు యాత్ర2 లో భాగంగా బుధవారం కొత్తూరు మండలంలో ఈ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తూరు నాలుగు రోడ్లు జంక్షన్ లో ఆయన మాట్లాడుతూ జాతీయ విద్యా సంస్థలు రాష్ట్రానికి 13మంజూరు చేయగా శ్రీకాకుళం జిల్లా కు ఒక్కటి కూడా మంజూరు చేయలేదని దుయ్యాబట్టారు.ఈ ఐదు సంవత్సరాలు జిల్లా లో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలను తెలియ జేయాలనే ఉద్దేశ్యం తో ప్రజా పోరు యాత్ర ద్వారా ప్రజలను చైతన్య పరుస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా అరువేల రూపాయలు  ల ఖాతాల్లో జమ చేస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఏడు వేల రూపాయలు ఇచ్చి 14 వేల రైతు భరోసా ఇస్తున్నట్లు వైసీపీ చెబుతోందని విమర్శించారు. కేంద్రప్రభుత్వం ఇంటింటి కొళాయిలు ఇస్తే వైసీపీ ప్రభుత్వం ఇస్తున్నట్లు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు.ప్రభుత్వ వైఫల్యాలు ఎండ గట్టెందుకు ప్రచారం చేపట్టినట్లు తెలిపారు. తెల్లకార్డులు కలిగిన మహిళలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తామన్నారు. కేంద్రంలో ను రాష్ట్రం లో బిజెపి ని గెలిపిస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ సలాన, సలాన శరత్ కుమార్, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి సి హెచ్ గోవిందరావు, మండల పార్టీ అధ్యక్షులు సి హెచ్ నరసింహామూర్తి, జిల్లా కార్యదర్శి ఓలుబ్రితు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన - కె.కె రాజు



**అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజక వర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్  కె కె రాజు  ఈరోజు విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజు  కి స్వయంగా వచ్చి విన్నవించారు.వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే  పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# విద్యార్థుల్లో అభ్యాసన ప్రక్రియ మెరుగు పరచాలి

## రాష్ట్ర యల్ఐపి కోఆర్డినేటర్ ఉపేంద్ర రెడ్డి

**రామభద్రపురం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** ప్రతీ విద్యార్థిలో అభ్యాసనాభివృద్ధి పెంపొందించేలా భోధనా పద్ధతులు ఉండాలని,ఆ దిశగా ఉపాధ్యాయులు తమ భోధన ప్రక్రియలో ఎప్పటికప్పుడు మార్పులు చేసుకుంటూ ఉండాలని ఏపీ విద్యాశాఖ భోధనాభివృద్ధి పథకం రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్. ఉపేంద్రరెడ్డి అన్నారు. బుధవారం భూశాయవలస కస్తూరిభా గాంధీ బాలికల కళాశాలను రాష్ట్ర రిసోర్స్ పర్సన్ ప్రవీణ్ కుమార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఎనిమిదో తరగతి విద్యార్థినిలను పలు అంశాలపై,వారి అభ్యాసనలపై ప్రశ్నలు అడిగి  సంత్రుప్తి వ్యక్తం చేశారు.6,7,8 తరగతుల వారీగా పరిశీలన జరిపి ప్రణాళిక ప్రకారం భోధన జరపాలని,ప్రతీ విద్యార్థికి చదవడం రాయడం ధారాళంగా రావాలన్నారు.రాష్ట్ర పధక సంచాలకులు ఆదేశానుసారం అభ్యాసన అభివ్రుద్ది పై పరిశీలించి తగు నివేదిక ఇస్తామని చెప్పారు.ఉపాద్యాయుల భోధన విధానాన్ని కూడా పరిశీలించి తగు సూచనలు చేశారు.ప్రతీ పేద విద్యార్థికి ఉన్నత విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని, కార్పోరేట్ స్థాయి విద్య అందించాలని మౌలిక వసతుల కల్పనతో పాటు, విద్యార్థులకు శారీరక మానసిక ఆరోగ్యాన్ని కూడా ఇవ్వాలని పౌష్టికాహారంతో పాటు యోగా వంటి వ్యాయామాలు చేయించా లన్నారు.ఉపాద్యాయులు కూడా తమ వంతు బాధ్యతగా తమ సొంత పిల్లలుగా భావించి ఉన్నత విద్యను అందించి సత్ఫలితాలు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ దమయంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ టైలర్స్ దినోత్సవం

**రామభద్రపురం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో అరికతోట గ్రామంలో బుధవారం అంతర్జాతీయ టైలర్స్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు సమాజంలో టైలర్లకు ఇప్పటికే ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్నప్పటికీ జీవనోపాధి మాత్రం  ఇబ్బందిగా  ఉందని టైలర్స్ సంఘం ప్రతినిధులు సిరపు భాస్కరరావు బొజ్జ నారాయణరావు  పెంకి  రాములు ఆవేదనకు వ్యక్తం చేశారు రోజురోజుకు రెడీమేడ్ వస్తువులు ఆన్లైన్ బట్టలు ఎక్కువ అవ్వడంతో తమకు ఉపాధి కరువు అవుతుందని వాపోయారు  వాటిని అనుగుణంగా   పోటీ పడాలంటే తాము ఆర్థికంగా నిలుదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు  ఈ దర్జీల ఉపాధి కోసం  మెరుగైన పథకాలు  రూపొందించాలని కోరారు 50 సంవత్సరాలు నిండిన టైలర్లకు పించన్లు బ్యాంక్ రుణాలు వడ్డీ రాయితులు వంటివి కల్పించా లని కోరారు ఈ కార్యక్రమం గార నారాయణరావు కృష్ణ శ్రీనివాస రావు ఆరికతోట చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పెద్ద ఎత్తున టైలర్లు పాల్గొన్నారు.

# నిజాయితీగల మీడియా నిబద్ధులైన ప్రజలే మా ప్రచారకర్తలు

## జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు వి.వి లక్ష్మీనారాయణ




**శ్రీకాకుళం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** నిజాయితీ గల మీడియా నిబద్ధులైన ప్రజలే మా ప్రచారకర్తలని జయ భారత నేషనల్ పార్టీ అధ్యక్షులు వివి లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం ఆయన శ్రీకాకుళంలో పార్టీ సభ్యులతో కలిసి మేనిఫెస్టో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జై భారత్ నేషనల్ పార్టీ ప్రజలందరూ అభిప్రాయం తీసుకొని మేనిఫెస్టో రూపొందించామని ఉచితాలు  అనుచితాలు వరాలకు మా పార్టీ దూరమని అన్నారు. అప్పులు అవినీతి డ్రగ్స్ రౌడీయిజం పర్యావరణహితమైన ఆంధ్రప్రదేశ్ సాధించేందుకు లక్ష్యంతో ముందుకు వెళ్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధించేందుకు జై భారత్ నేషనల్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు.అన్ని పార్టీల నాయకులతో కలిసి ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లి ప్రత్యేక హెూదా కోసం పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక హెూదా ముగిసిన అధ్యయమని కొన్ని పార్టీ నేతలు చెప్పడం బాధ్యత రాహిత్యం అన్నారు. రైతులకు ప్రత్యేక ఆర్థిక సహాయం, ప్రతి సంవత్సరం ఉద్యోగ నియామకాల క్యాలెండర్ విడుదల చేసి ఆ ప్రకారమే నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. మొబైల్ పోలీస్ స్టేషన్లో నెలకొల్పి పోలీసులు ఇంటి వద్దకే వచ్చి ఎఫ్ఐఆర్ రాసుకొని కేసు నమోదు చేసే విధానాన్ని తీసుకొస్తామని, అన్ని స్థాయిలో కమిటీలు వేసి నిరంతరం ఒక అధికారులు ఇటి ప్రజాప్రతినిధులు పనితీరును పరిశీలించి సమీక్ష చేసే వ్యవస్థను తయారు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ జయదేవ్ ఇంజరావు, లీగల్ సెల్ కన్వీనర్ చౌదరి లక్ష్మణరావు, పార్లమెంటరీ ఇన్చార్జ్ ఇప్పిలి సీతారాజు, సమన్వయకర్త రాగోలు నాగ శివ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ పట్నాయక్ బమ్మిడి ఉదయ్ కుమార్ చీపురు రవికుమార్ ను, వివి లక్ష్మీనారాయణ పార్టీలోకి ఆహ్వానించారు.  మదర్స్ లవ్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ సుప్రజ, జిల్లా వినియోగదారుల కౌన్సిల్ సభ్యులు విద్యార్థులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొళాయాల పనులకు లోతుగెడ్డ శంఖుస్తాపన



**కొత్తూరు, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం కలిగాం గ్రామం లో త్రాగు నీటి కొళాయల పనులకు మండల నేత  వైసీపీ జిల్లా కోశాధికారి యల్ తులసీ వర ప్రసాదరావు బుధవారం శంకుస్థాపన చేశారు. మెగా వాటర్ స్కీమ్ లో భాగంగా కలిగాం గ్రామానికి ప్రభుత్వం కొళాయిలు మంజూరు చేసింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తాను అండగా ఉంటానని అన్నారు. కలిగాం గ్రామంలో  చేయడం ఎంతో సంతోషంగా వుందన్నారు. కార్యక్రమం లో చల్ల ధర్మారావు, మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ, ఆగతముడి సూర్యనారాయణ, కూన అర్జునరావు, పేడాడ అచ్చుతరావు, సనపల కోటి, పప్పల లక్ష్మీనారాయణ, పేడాడ కాంతారావు, అన్నెపు సూర్యనారాయణ, పిన్నింటి ధర్మారావు , ఎన్ని రమణయ్య, పొన్నాడ చంద్రశేఖర్ అలికాన గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవ కోసం ఏర్పాటు చేసిన పోస్టాఫీస్‌లను ప్రోత్సహించండి

**రావికమతం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** ఎటువంటి లాభాపేక్షా లేకుండా ప్రజలకు సేవ చేసేందుకు ఏర్పాటుచేసిన పోస్ట్ ఆఫీస్ లను ప్రోత్సహించాలని తపాల శాఖ ఇన్స్పెక్టర్ కిల్లాడ శ్రీనివాసరావు కోరారు. బుధవారం మండల కేంద్రంలో తపాలా శాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగి తపాల శాఖ అమలు చేస్తున్న సేవింగ్స్ బ్యాంక్, రికరింగ్ డిపాజిట్, ప్రమాద భీమా, జీవిత బీమా తదితర సేవలు గూర్చి గ్రామస్థులకు వివరించారు నామమాత్రపు ధరలకే ఉత్తరాలు, రిజిస్టర్ పోస్ట్, పార్సెల్ సర్వీస్ సేవలు అమలు చేస్తున్నామన్నారు. తపాల శాఖలో లక్షలాది మందికి కేంద్ర ప్రభుత్వం ఉపాధి కల్పిస్తుందన్నారు. ఈ దృష్ట్యా పోస్టాఫిస్ లను ప్రోత్సహించాలని కోరారు.



## ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో మినుము పంట అధిక దిగుబడులు



**కొత్తూరు, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం ప్రకృతి వ్యవసాయం లబ్బ యూనిట్ పరిధిలో గల లబ్బ మరియు సోమరాజపురం గ్రామాల్లో పియండియస్ 4,3,2, సంవత్సరాలు వేసిన మినుము వేసిన రైతు పొలాల్లో పంట కోత ప్రయోగాలు నిర్వహించారు.పియండియస్ లో నాలుగు సంవత్సరాలు వేసిన మినుము వేసిన పొలం లో మొక్కలు ఏపుగా పెరిగి సరాసరి 50 కాయలు రాగ కెమికల్ ఎరువులు వేసిన మొక్కకు 20 కాయలు మాత్రం వచ్చాయని యం టి సూర్యనారాయణ అన్నారు.పంటలు హెచ్చు తగ్గు దిగుబడులను రైతులు గుర్తించే విధంగా వారిని చైతన్య పరుస్తున్నామని అన్నారు. ప్రకృతి వ్యవసాయం పై రైతులను దృష్టి మళ్లించడానికి పంటకోత ప్రయోగాలు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. యూనిట్ ఇంచార్జి చిన్నమ్మి, ఐ సి ఆర్ పి శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల శ్రేయస్సు కోరి ప్రత్యేక పూజలు



**రావికమతం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** ఇంటర్, టెన్త్ పరీక్ష రాసే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని టి. అర్జాపురం బాల వరసిద్ధి వినాయక ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం సంకష్టహర చతుర్థి సందర్భంగా వినాయకునికి పూజలు చేసిన యెడల అన్ని శుభలే జరుగుతాయిని ఆలయ అర్చకులు గుంటూరు లక్ష్మణ రావు తెలిపారు. ఈ దృష్ట్యా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాల ని, రైతులు వ్యాపారులు కుల వృత్తుల వారు, ఉద్యోగస్తులు సుఖ సంతోషంతో మెలగాలని వినాయకునికి ప్రత్యేక పూజలతో పాటు లక్ష్మీ గణపతి హోమం కూడా చేశామని ఆయన తెలిపారు.

## నేడు నారా భువనేశ్వరి బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు రాక



**రావికమతం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి గురువారం మండ లం లో గంపవానిపాలెం గ్రా మానికి వస్తున్నారని మండల టిడిపి అధ్యక్షుడు రాజాన కొండనాయుడు తెలిపారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కు మన స్థాపన గురై గంపవాని పాలెం గ్రామానికి చెందిన మాకిరెడ్డి పెద్దమ్మ గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. ఈ కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు గురువారం ఉదయం నారా భువనేశ్వరి వస్తున్నారని తెలిపారు.

# 25 రోజులకే వంగర ఎంపిడివో, తాసిల్దార్‌లు బదిలీ



**వంగర, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** వంగర మండలం తహశీ ల్దార్ సుధాకర్, వంగర ఎంపిడిఓ సుబ్రమణ్యం ల ను జిల్లా అధికారులు 25 రోజుల్లోనే బదిలీ చేశారు. ఎంపీడీవో సుబ్రమణ్యం, తహ శీల్దార్ సుధాకర్ ఇరువురును 25 దినాల్లోనే ఇక్కడ నుండి బదిలీ అయ్యారు. వంగర తహశీల్దార్ గా సుమారుగా రెండేళ్లుగా ఇక్కడ పనిచేస్తున్న డి .ఐజాక్ ఫిబ్రవరి 2 వరకూ ఇక్కడ పనిచేసి చీపురుపల్లి ఆర్డీవో ఆఫీస్ ఏవో గా బదిలీ పై వెళ్లగా,ఫిబ్రవరి 2 నే డిప్యూటీ కలెక్టర్ కేడర్ గల వ్యక్తి సుధాకర్ ను ఇక్కడ తహశీల్దార్ గా నియమించారు. ఆయన వెంటనే 2 నే ఇక్కడ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే.కేవలం 25 దినాల్లోనే ఆయన్ని ఇక్కడ నుండి ఇపుడు అరకు జిల్లాకు బదిలీపై వెళ్లిపోయారు.ఆయనస్థానంలో వంగర తహశీల్దార్గా చిరంజీవి ని మన్యంపార్వతీపురం జిల్లా నుండిఇక్కడ కు బది లీపై వేశారు. ఆయన రానున్నారు.ఇదిలా ఉండగా వంగర గా సుమారుగా 25 రోజులక్రితం బాధ్యతలుచేపట్టిన సుబ్రణ్యం ను మన్యం జిల్లా వీరఘట్టం కు బదిలీ చేశారు.వీరఘట్టంలో గత 25 రోజులు క్రితం ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన సాల్మాన్రాజును వంగర ఎంపిడివో గా నియమించారు. ఆయన బుధవారం నాడు ఇక్కడ ఎంపీ డీవోగా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ వంగరలో పనిచేసిన ఎంపిడీ వో ను వీరఘట్టం కు బదిలీచేశారు.వీరఘట్టం మండలం లో పనిచేసిన ఎంపిడిఓ వంగర కు బదిలీపై వచ్చారు. వీరిరువురు 25 రోజులు వంతున ఈ రెండు మండలాల్లో పనిచేసిన వీరిరువురును బదిలీ చేశారు.వీరఘట్టం పనిచేసి న ఎంపిడిఓ ను వంగరకు, వంగర లో పనిచేసిన ఎంపిడిఓ ను వీరఘట్టం కు బదిలీ అయ్యారు.

# మడ్డువలస జలాశయం నుంచి మరలా రబీకి సాగు నీరువిడుదల

### : ఇఈ సుధాకర్

**వంగర, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మడ్డువలస గొర్లె శ్రీరాములు నాయుడు ప్రాజెక్టు కుడి ,ఎడమ కాల్వల ద్వారా రబీసాగుకు నీరందిస్తున్నారు. ప్రస్తుతం ఇది రెండవ పర్యాయం రబీ పంటకు నీటిని విడుదల చేశారు. గత జనవరి నెలలో ముందుగా రబీ సాగు నీరు అందించిన సంగతి తెలిసిందే.నెలదినాలు పై చిలుక రబీ పంటల సాగుకు నీ రందించి ఫిబ్రవరి 10 న కాల్వల ద్వారా నీరును నిలిపి వేసిన విషయం విదితమే. అంత వరకూ నీరు విడుదల చేసి నిలుపుదల చేసి, మరలా ఇపుడు రబీ సాగుకు నీరు మడ్డువలస కాల్వల నుండి విడుదల చేశారు.గతంలో నెలదినా లు పైగా రబీ పంట సాగుకు నీరు విడుదల చేసి,నెల దినాలు అనంతరం ఈ కాల్వల ద్వారా నీటిని నిలిపి వేసిన సంగతితెలిసిందే. అపుడు నీటిని నిలి పివేసి ఇపుడు రబీ సాగు పేరుతో పంట పొలాలకు సాగు నీరు విడుదల చేశారు. రైతులు, పెద్దలు కోరిక మేరకు ఇపుడు నీరు మడ్డువలస కుడి ఎడమ కాల్వల నుండి విడుదల చేసినట్లు ప్రాజెక్టు ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్ తెలిపారు.మడ్డువలస కుడి ఎడమ ప్రధాన కాల్వల నుండి 13500 పైగా ఆయకట్టు రైతులు పొలాలకు నీరందించనున్నారు. మడ్డువలస కుడి, ఎడమ ఆయుకట్టు మండలాలైన వంగర, రేగిడి, సంతకవిటి, జీ.సిగడాం,





పొందూరు మండలాల్లో గల 13500 ఎకరాల సాగు భూమికి నీరు మడ్డువలస ప్రాజెక్టు నుంచి అందిస్తున్నారు. కుడి ప్రధాన కాల్వ ద్వారామెట్ట మగ్గూరు, ఓనె మగ్గూరు, ఓనె అగ్రహారం, సంగాం గ్రామాల్లో 996 ఎకరాల పంటభూమికి, రేగిడి ఆమదాలవలస మండలంలో 5039 ఎకరాలకు, సంతకవిటి మండలంలో 5965 ఎకరాలు సాగు పొలాలకు,జి. సిగడాం మండలంలో 1500 ఎకరాలు సాగుపొలాలకు, మొత్తం ఈఐదు మండలాల్లో గలకుడి, ఎడమ కాల్వలనుండి మొత్తం 13500 ఎకరాల సాగుకు నీరందిస్తున్నారు. ఈ 13500 ఎకరాలకు నీరు అందజేయడం జరుగుతుం దని, ఎవరూ వరి పంట వేయవద్దని, ఆయకట్టు రైతులకుచిల్లర పంటలు మొక్కజొన్న, చొడి, మినప, పెసరతదితర చిల్లర పంటల మేరకు సాగుకు నీరు ఇవ్వడం జరుగుతుందిని సంనందిత ఇంజినీరింగ్ అధికారులు తెలిపిన విషయం విదితమే. ఆయకట్టు రైతులు అధికారులు వివరించిన విధంగానే అప్పట్లో చాలా మండలాల్లో చిల్లర పంటలు వేసిపంటలుపండించుకొన్నారు. కొన్ని మండలాల్లో రబీ వరి సాగు చేస్తూ ఇపుడు గత 20 దినాలుగా ఉభాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. అంతే కాకుండా చాలావరకూ జొన్న, చెఱకు సాగు కూడా చేస్తుండటం కనిపిస్తుంది.వీటన్నింటికీ ప్రస్తుతం ఈ నీరువిడుదల చేసారన్నది చెప్పక తప్పదు.వరి,జొన్న,చెఱకు పంటల సాగు పూర్తియి చేతి కొచ్చిన వరకూ, అం టే ఖరీఫ్ సాగు మొదలయ్యే వరకూ ప్రాజెక్టు కాల్వల నుండి సాగు నీరు సరఫరా చేయవలసి ఉంటుందని చెప్పక తప్పదు.

# వేతనాలు అందక వెతలు చెందుతున్న వేతన దారులు

**- సుమారు 10, వారాలైన చెల్లింపులు లేక ఆందోళన**

**- వేలమంది వేతన దారులుకు కష్టాలు**

**తెర్లాం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం. ద్వారా చేపడుతున్న ఉపాధి పనులు చేసిన వేతన దారులు సుమారు 10 వారాలైనా వేతనాలు అందక పోవడంతో వెతలు చెందుతున్నమని వారోక ప్రకటనలో ఆందోళన వ్యక్తంచేశారు. ఇన్ని వారా లైన ఒక్క పేమెంట్ అందకపోగా ఎలా జీవనాలు సాగించాలని కొంతమంది దళిత కూలీలు తమ ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. అసలే మండు వేసవిలో పనులు చేస్తూ వడదెబ్బకు గురవుతున్న పట్టించుకునే నాథుడే లేదు అని వారంతా తమ విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు. కాగా మండలంలో సుమారు 14 వేల మంది వేతన దారులు ఉండగా, వంద రోజులు పూర్తిచేసుకున్న కుటుంబాలవారు సుమారు 6వేలమంది ఉండగా ప్రస్తుతం పనిచేస్తున్న 8 వేల మంది వేతన దారులు చేసిన పనులకు చెల్లింపులు చేయక పోవడంతో క్షేత్ర సయాకుల మీదికి కొంత మంది విరుచుకు పడుతున్నట్లు సమాచారం.



గతంలో ఇచ్చిన టెంట్లు గాలికి చిరిపోయి ఎండల తీవ్రత కు లోనవుతున్నారు. అందుకు మరల టెంట్లు అలాగే తాగునీరు ఫస్టు ఏ యిడ్ బాక్స్ లు పంపిణీ చేయాలని వారు కోరుతున్నారు. పై విషయాల పై ఉపాధి ఎ పి ఓ సుశీల ను వివరణ కోరగా నిధులు విడుదల జాప్యం వలన ఇంతవరకు చెల్లింపులు జరగక పోవడం వాస్తవమే నని అయితే వారం పది రోజుల్లో తప్పకుండా చెల్లింపులు జరుగు తాయి నీ ఆమె వివరించారు.

# రైతులు అధిక దిగుబడులు సాధించేలా అవగాహన కల్పించాలి

### - స్మార్ట్ అగ్రికల్చర్ స్కూల్ ప్రారంభం
### - మంత్రి బొత్స సత్యనారాయణ



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** రైతులు అధిక దిగుబడులు సాధించేలా వారిలో అవగాహన కల్పించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. బుధవారం ఉదయం సెంచూరియన్ విశ్వవి ద్యాలయంలో ఆయన స్కూల్ ఆఫ్ స్మార్ట్ అగ్రికల్చర్, రైతు సమ్మేళనం కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన రైతులనుద్దేశించి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తొన్నారని గుర్తు చేశారు. వారికి మేలైన పంటల సాగుకు అవసరమైన మెలకువలను నేర్పాలన్నారు. కాగా, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యతని స్తున్నార న్నారు. వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎన్.రావు మాట్లాడుతూ తక్కువ రసాయ నాలతో పంటలు పండించే విధానంపై రైతుల్లో అవగాహన కల్పిస్తామన్నారు. పర్లాకిమిడిలో మాదిరిగా ఇక్కడ కూడా రైతు సమ్మేళనానికి శ్రీకారం చుట్టామన్నారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక వంటి వారని వ్యవసాయంలో మెలకువలు తెలుసు కొని మేలు రకం పంటలు పండించేలా వారిలో అవగాహన కల్పించా లన్నారు. దీనికి ముందర విశ్వవిద్యాలయంలో అమలు చేస్తొన్న నైపుణ్య కార్యక్రమాలు, అత్యాధునిక ప్రయోగశాలలు, స్టాళ్లను మంత్రి బొత్స సత్యనా రాయణ తిలకించారు. వీటి గురించి వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎన్.రావు వివరించారు. కృషి జాగ్రన్ సహకారంతో స్మార్ట్ అగ్రికల్చర్ స్కూల్, రైతు సమ్మేళనం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ డాక్టర్ పి.వివిఎస్.సూర్యనారాయణ రాజు, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, ఛాన్సలర్ ప్రొఫెసర్ జివిఎస్ఎన్ రాజు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, యాజమాన్య ప్రతినిధి ఎస్.రవీంద్ర, కృషి జాగ్రన్ సిఇఒ డొమినిక్, డీన్ అగ్రికల్చర్ డాక్టర్ పుష్పలత , డీన్ ప్రొఫెసర్ పీఎస్వీ రమణారావు, డీన్ ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎన్. ఆచార్యులు, డీన్ డాక్టర్ సన్నీ డియోల్, డీన్ ప్రొఫెసర్ మురళీ, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ , వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.29.32 కోట్ల రైతు భరోసా నిధులు జమ

### సున్నా వడ్డీ క్రింద 27,905 మంది రైతులకు రూ.5.23 కోట్లు



**పార్వతీపురం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** రైతు భరోసా – పిఎం కిసాన్ పథకం క్రింద 2023-24 సంవత్సరానికి జిల్లాలో 1,46,016 మంది రైతులకు 29 కోట్ల 32 లక్షలు రూపాయలు రైతు ఖాతాల్లో జమ అయ్యింది. రైతు భరోసా – పి.ఎం.కిసాన్ 5వ సంవత్సరంలో రెండవ విడత నిధులను ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి బుధవారం రైతుల ఖాతాలలోకి నేరుగా జమచేసారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి రైతు భరోసా – పిఎం కిసాన్ పథకం నిధుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ లబ్దిదారులకు నమూనా చెక్కును అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో 1,46,016 మంది రైతు కుటుంబాలకు లకు 29.32 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం రైతులకు కావలసిన అన్ని సేవలను రైతుభరోసా క్రేంద్రాల ద్వారా అందిస్తున్నదని, రైతు వేసిన పంటలకు సంబంధించి సేవలు పొందుటకు పంటలు పండించే రైతు లందరు ఇ-క్రాప్ బుకింగు చేయించుకోవాలని తెలిపారు. సున్నా వడ్డీ క్రింద 27,905 మంది రైతులకు 2021 - 22 రబీ సీజన్, 2022 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రూ.5.23 కోట్లు జమ చేశారు. లబ్దిదారులు నగదు జమ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతీ ఏటా అన్న మాట ప్రకారం జమ చేసి రైతులను ఆదుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె రాబర్ట్ పాల్, లబ్ధిదారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కైట్స్ విద్యవిహార్ స్కూల్లో సైన్స్ ఎక్సిబిషన్

### - 120 ప్రోజెక్టుతయారుచేసి ఆకట్టుకున్న విద్యార్థులు
### - విద్యార్థులను ఆబినందిన పలువురు అధికారులు, నాయకులు



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన అచ్యుతాపురం లో ఉన్నటివంటి కైట్స్ విద్యా విహార్ స్కూల్ నందు " సైన్స్ ఎక్సిబిషన్ అందరినీ అలరించింది. విద్యార్థులు టీచర్ల యొక్క సహకారం తో సుమారు 120 ప్రాజెక్టులు తయారు చేసి చాలా వివరంగా ప్రేక్షకులకు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన అనకాపల్లి జిల్లా సబ్ డివిజన్ డిఎస్ పి కె.వి సత్యనారాయణ పిల్లల యొక్క శాస్త్రీయ విజ్ఞానా న్ని కొనియాడారు కైట్స్ స్కూల్ టీచర్స్‌ను అభినందించారు. అలాగే ఈ కార్యక్రమానికి అతిధిలుగా విచ్చేసిన బార్క్ శాస్త్రవేత్త సుభ్రజిత్ గుయ్న్, ఎమ్ ఇఓదేవరాయలు, ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, అచ్యుతాపురం సర్పంచ్ విమ లా నాయుడు, రామన్నపాలెం సర్పంచ్ డ్రీమ్స్ నాయుడు, ఇషాన్ హాస్పిటల్ ఎమ్ డి వెంకట్ కైట్స్ కాలేజీ కరెస్పాండంట్ రెడ్డి చిరంజీవి, మాజీ సర్పంచ్ రెడ్డి అప్పలనాయుడు ,మెడిరైజ్ హెూస్పిటల్ ఎమ్ డి జగదీష్ , వెదురువాడ ఉప సర్పంచ్ రాజేష్ వర్మ, పిల్లలు చేసిన ప్రాజెక్ట్స్ ను వీక్షించి అభినందించారు. కైట్స్ స్కూల్ కరెస్పాండంట్ రెడ్డి గణేష్ మాట్లాడుతూ టీచర్లు మరియు తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో చాలా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్స్ చూసి వారి ప్రతిభను కొనియాడారు.

## విద్యార్థుల మేధస్సుకు అభినందనలు




**రావికమతం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్ర సాధన హై స్కూల్, మాంటిసోరి హై స్కూల్ విద్యార్థులు సంయుక్తంగా రూపొందించిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రతినిధులు గొర్ల అగ్ని, కొప్పాక శేషు లు విద్యార్థులను అభినందించారు.

## సంగాం సంగమేశ్వరుని ప్రసాదాల వేలం పాట



**వంగర ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్:** 81 వేల రూపాయలకు పాడి న సంగం నాయుడు సంగాం సంగ మేశ్వర స్వామి మహాశివరాత్రి మ హెూత్స వాల సందర్భంగా ఆలయం లో సంగమేశ్వర స్వామి ప్రసాదాలను అమ్ముకొ నుటకు పులిహొర, లడ్డుకి సంబంధించిన వేలం పాట ఇటీవలనే నిర్వహించడం జరిగింది. ఈ పాటలో సంగాం గ్రామానికి చెందిన గొర్రెల సంగం నాయుడు ఈ పాటను దక్కించుకున్నాడు.

## చీపుర్లపాడులో జాతీయ సైన్స్ దినోత్సవం



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా చీపుర్లపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ పిల్లల చేత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు తమ ప్రతిభను చూపించగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు చిన్నారావు, సైన్స్ ఉపాధ్యాయురాలు రోజా రాణి, యన్.శ్రీనివాసరావు, ఐ.శ్రీనివాసరావు, కె.రాఘవరావు, యస్.మో హనరావు పాల్గొన్నారు.

## అవరాజాం గ్రామంలో పారిపిల్లమ్మతల్లి జాతర ఘనంగా నిర్వహించారు



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మండ లంలో అవరాజాం పంచాయి తిలో వెలిసి యున్న శ్రీ పారిపిల్లమ్మతల్లి పండగ మహెూత్సవం సందర్భంగా మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం వద్ద మహిళలు చిడతలు వేశారు.బారీ స్థాయిలో మందుగుండు ప్రదర్శించా రు జి.ఎ.ఎస్ ఎస్.కె.. వీరు యువత ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ సర్పంచ్ వియ్యపు నానాజీ, తేటకాల శ్రీను వాసరావు,కె.విస్సన్ననాయుడు,నర్మల శ్రీను వాసరా వు, కె.అప్పారావు, రవికుమార్ యువకులు మహిళలు పాల్గొన్నారు.

# డి ఓ ట్రేడ్ లైసెన్స్ గడువు నేటితో పూర్తి

## జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ




విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో వ్యాపారం నిర్వహించిన వారు డి ఓ ట్రేడ్ లైసెన్సు గడువు నేటితో ముగుస్తుందని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ బుధ వారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. జీవీఎంసీ పరిధిలో ఉన్న వ్యాపారులు వారి వ్యాపారానికి సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ లను ఫిబ్రవరి 29 సాయంత్రం 4.00 గంటల లోగా పునరుద్ధరణ చేయించుకోగలరని తెలిపారు. నిర్ధీత కాల పరిమితి దాటిన తదుపరి 25 శాతం అదనపు పెనాల్టీ చెల్లించుకోవలసి వుంటుందని తెలిపారు. కావున గడువు తేదీ లోగా డి ఓ ట్రేడ్ లైసెన్సు ఫీజులను చెల్లించి లైసెన్సును పునరుద్ధరణ చేసుకోవలసినదిగా కమీషనర్ తెలిపారు. ట్రేడ్ లైసెన్సులు జివిఎంసి నుండి పొందకుండా వ్యాపారాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలిపారు.

# వైఎస్ఆర్ రైతు భరోసా - పి.ఎమ్.కిసాన్ పథకానికి నిధులు విడుదల

## - వరుసగా ఐదవ ఏడాది 2023-24 సం.లో రైతులకు మూడవ విడత ఆర్థిక సహాయం
## - జిల్లా వ్యాప్తంగా 1,25,655 మంది రైతు కుటుంబాలకు సున్నా వడ్డీ పంట రుణాల రాయితీ రూ.18.25కోట్లు



శ్రీకాకుళం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం వై.ఎస్.ఆర్.రైతు భరోసా – పి.ఎం.కిసాన్ పథకం కింద రాష్ట్రంలోని రైతులు, కౌలు రైతులు, అటవీ భూముల సాగుదారులకు ఇస్తున్న ఐదవ ఏడాది 2023–24 మూడవ విడత ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి బుధవారం తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి మీటనొక్కి నిధులు విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్ అన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ రైతు భరోసా మూడవ విడత ఆర్థిక సహాయం రైతుల ఖాతాలో జమచేయడం మంచి శుభ పరిణామం అన్నారు. 2023–24 మూడవ విడతలో 1,25,655 మంది రైతులకు 18.25 కోట్లు, రైతు భరోసా – పి.ఎం.కిసాన్ ద్వారా 3,21,930 రైతు కుటుంబాలకు రూ 64.47 పెట్టుబడి సాయం రైతుల వ్యక్తిగత ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు సమయానికి ఉపయోగపడేలా రైతు భరోసా అందజేయడం మంచి పరిపాలనకు సూచన అన్నారు. రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు అందజేయడంతో పాటు రైతు పండించే పంట కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. విత్తనం నుండి విక్రయం వరకు రైతు భరోసా కేంద్రాలు కీలకమని కలెక్టర్ తెలిపారు. భూ రీసర్వే చేసి ప్రతి ఒక్కరికి భూహక్కు కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన సందేశాన్ని అందరూ లైవ్లో తిలకించారు. అనంతరం రైతులకు నమూనా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు నేతాజి, అగ్రిమిషన్ సభ్యులు గొండు రఘురామ్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ లబ్ధిదారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి గ్లోబల్ స్కూల్ నందు ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు



పరవాడ, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్: ప్రపంచ వ్యాప్తంగా భారతదేశానికి ఎనలేని గుర్తింపు తెచ్చిన ఆవిష్కరణ రామన్ ఎఫెక్ట్ రూపు దాల్చిన రోజున జరుపుకొనే జాతీయ సైన్సు దినోత్సవాన్ని సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు వివిధ రకములైన ప్రయోగాలు, వైజ్ఞానిక,నృత్య ప్రదర్శనలు చేస్తూ పాఠశాల స్థాయిలో సైన్స్ ఆవశ్యకత, మూఢనమ్మకాల పై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో భారతదేశం అగ్రస్థితికి చేరడానికి కారణం మనం సైన్స్ నుండి పొ దిన స్ఫూర్తి అని , దీనిని వ్యాప్తి చేయుటకు విద్యార్థులుగా మీ కృషి ఈ దేశంకు అవసరం అని హితవుపలికారు. మరియు అంతర్జాతీయ వైజ్ఞానిక – సాంకేతిక శాస్త్రంలో కీలక పాత్రను వహిస్తున్న రామన్ ఫలితం భారతీయుడు కనుక్కోవడం భారతజాతికి గర్వకారణమని కొనిదారు. ఈ కార్యక్రమం ను నిర్వహించడం లో ముఖ్య పాత్ర పోసించిన సైన్స్ ఉపాధ్యాయులు రూపాలి,రూపం, మోనాలిసా, రాజేష్,శంకర్ లను కోఆర్డినేటర్ రామలక్ష్మి అభినందనలు తెలిపారు.

# యలమంచిలి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి

## - మెరుగు అప్పలనాయుడు



అచ్యుతాపురం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్: ఎలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ వైఎస్ఆర్పిపి నుండి మత్స్యకార సామాజిక వర్గానికి కేటాయించాలని పూడిమడక యువకుడు విద్యావంతుడైన మెరుగు అప్పలనాయుడికి నియోజకవర్గం టికెట్ ఇవ్వాలని బుధవారం సీఎం జగన్మోహన్ రెడ్డికి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు సుమారు నాలుగు లక్షల మంది మత్స్యకారులు ఉన్నారన్నారని గత 2019 ఎన్నికల్లో పేద మధ్యతరగతి చెందిన చాలామంది ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు కేటాయించి గెలిపించారన్నారు. ముఖ్యంగా ఇప్పుడు జరుగుతున్నది పేదలకు పెత్తందారులకు మధ్య యుద్ధం కావున మత్స్యకారుల సామాజిక వర్గానికి చెందిన అత్యంత పేదవాడైన నాకు టిక్కెట్టు కేటాయిస్తే పార్టీ పండ్ కూడా అవసరం లేకుండా 90% సంక్షేమ పథకాలు పొందుతున్న నా పేదలు ఓటు అనే ఆయుధంతో పాటు నాకు అవసరమైన ధనాన్ని దానంగా ఇచ్చి నన్ను భారీ మెజార్టీతో వారే గెలిపించుకుంటారు. కావున ఎలమంచిలి ఎమ్మెల్యే టికెట్ మత్స్యకారుల సామాజిక వర్గానికి కేటాయించాలని కోరుతున్నాను.

# ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాం



నాతవరం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్: ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగ గోపి.నాతవరం మండలం చమ్మ చింత గ్రామంలో ఉత్తర వాహిని దగ్గర వెలిసిన శ్రీ శ్రీశ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో పవిత్ర మాఘమాసం 28- 02-2024 బుధవారం ఉదయం 10:02 గంటల కు వేదమంత్రోచ్చారణ తో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. దానిలో భాగంగా ఈరోజు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ధ్వజస్తంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్రామాల నుండి భారీగా భక్తులు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మత్స్యసంపదను కాపాడుకుందాం

## - మత్స్యకారుల్ని ఆదుకుందాం
## - ఏయూ వీసీ ఆచార్య ప్రసాద్‌రెడ్డి



విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్: మత్స్య సంపదను కాపాడుకుందామని, మత్స్యకారుల్ని ఆదుకుందామని ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద్ రెడ్డి కోరారు. ఏయూ గ్రౌండ్స్‌లోని డాక్టర్ వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ (ఎన్‌పీసీ) ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. బెస్ట్ ప్రాక్టీసెస్ ఇన్ ఫిష్ మార్కెటింగ్ సిస్టం ఆఫ్ ఏపీ అనే అంశంపై వక్తలు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సు విజయవంతమైంది. మత్స్య, ఆక్వా రంగాలకు సంబంధించి సుమారు 300మంది ఈ సదస్సుకు హాజరై తమ అభిప్రాయాల్ని వెల్లడించారు. హైదరాబాద్ నుంచి ఆర్‌డీ డాక్టర్ హేమంతరావు విచ్చేసి ఆక్వా రంగంలో కొత్త పుంతల్ని వివరించారు. ఏయూ రిజిస్ట్రార్ ఎం.జేమ్స్ స్టీఫెన్, అగ్రి విభాగ డైరెక్టర్ ఎస్‌పీ సింగ్, డాక్టర్ జయసింగ్ మీనా, డి.భామిరెడ్డి, ఎ.జెబాల్, వి.వెంకటేశ్వరరావు తదితరులు కూడా మాట్లాడారు.

# కుట్రతో దాడి చేసిన కేసులో వ్యక్తికి యావజ్జీవ శిక్ష

## - తీర్పు విధించిన విశాఖ కోర్టు
## - దిశ ఏసీపీ వివేకానందను అభినందించిన విశాఖ సీపీ రవిశంకర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్: ఓ వ్యక్తిని ఉద్దేశపూర్వకంగానే గాయపరిచి, అతడి మృతికి కారణమైన వ్యక్తికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ విశాఖలోని 13వ ఏడీజే కోర్టు న్యాయమూర్తి జి.షణ్ముఖరావు తీర్పు చెప్పారు. వివరాలిలా ఉన్నాయి. గాజువాక పోలీసు స్టేషన్ పరిధిలోని వుడా కాలనీలో స్వీపర్‌గా పని చేస్తున్న ఎస్.వెంకటరమణకు 2014లో మరో వ్యక్తి తగాదా పడ్డాడు. పంప్‌హౌస్‌ను శుభ్రం చేసే విషయంలో తలెత్తిన గొడవ ముదిరి కొట్టుకున్నంత వరకూ వచ్చింది. ఆ మరుచటి రోజే నిందితుడు వెంకటరమణ మరోసారి వాగ్వాదానికి దిగి అతడి తలపై రాయితో బలంగా కొట్టడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. నేరం రుజువు కావడంతో పై విధంగా న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన పీపీ ఎం. పావని, కేసు ట్రయల్ జరగడంలో పురోగతి చూపించిన కేసు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్, దిశ ఏసీపీ సీహెచ్ వివేకానంద, నగర పోలీస్ అధికారుల్ని, ఏఎస్ఐ, కె.సత్యనారాయణను సీపీ రవిశంకర్ అభినందించారు. కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పోలీసులు ప్రయత్నించాలని ఈ సందర్భంగా సీపీ ఆదేశించారు.

# మండలంలో ఘనంగా సైన్స్ డే వేడుకలు



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** క్రైట్స్ విద్యా విహార్ స్కూల్ సైన్స్ డే పురస్కరించుకొని సైన్స్ ఎక్సిబిషన్ అందరినీ అలరించింది విద్యార్థులు టీచర్ల యొక్క సహకారంతో సుమారు 120 ప్రాజెక్టులు తయారు చేసి చాలా వివరంగా ప్రేక్షకులకు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన అనకాపల్లి జిల్లా సబ్ డివిజన్ డీఎస్పీ కె వి సత్యనారాయణ పిల్లల యొక్క శాస్త్రీయ విజ్ఞానాన్ని కొనియాడారు. మరియు క్రైట్స్ స్కూల్ టీచర్స్ ను అభినందించారు. అలాగే భవాని విద్యానికేతన్ మరియు హరిపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం సైన్స్ డే వేడుకలు ప్రధానోపాధ్యాయులు ఎస్ రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు రకాల ప్రాజెక్ట్ వర్కులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రత్నకుమార్, పి టి వెంకటేష్ ,ఆర్ బి వి రమణి, పట్నాయక్, నూరున్నీసా, ధర్మిరెడ్డి రాజు, బిఎఆర్సీ శాస్త్రవేత్త సుభ్రజిత్ గుయ్ను, ఎం ఈ ఓ దేవరాయలు, ఎంపీపీ కోన బుజ్జి సంధ్య, అచ్యుతాపురం సర్పంచ్ విమలా నాయుడు, రామన్నపాలెం సర్పంచ్ డ్రీమ్స్ నాయుడు, ఇషాన్ హాస్పిటల్ వెంకట్ , క్రైట్స్ కాలేజీ కరెస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, మాజీ సర్పంచ్ రెడ్డి అప్పలనాయుడు ,మెడిరైజ్ హెూస్పిటల్ జగదీష్, వెదురువాడ ఉప సర్పంచ్ రాజేష్ వర్మ ,పిల్లలు చేసిన ప్రాజెక్ట్స్ ను వీక్షించి అభినందించారు. క్రైట్స్ స్కూల్ కరెస్పాండెంట్ రెడ్డి గణేష్ మాట్లాడుతూ టీచర్లు మరియు తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహిస్తే భవిష్యత్తు లో చాలా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు అన్నారు . ఈ కార్యక్రమం లో వివిధ స్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్స్ చూసి వారి ప్రతిభను కొనియాడారు.

## 'ట్కెటిలింగ్' యాక్టును రద్దు చేయాలంటూ చంద్రబాబుకు వినతి

### విజ్ఞప్తి చేసిన ఆమదాలవలస బార్ కౌన్సిన అధ్యక్షురాలు విజయలక్ష్మి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** ఏపీలో6 అమలు చేస్తున్న ల్యాండ్ ట్కెటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలంటూ అన్ని వర్గాల నుంచి డిమాండ్లు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా న్యాయవాదులు చాన్నాళ్లగా ఆందోళనలు నిర్వహిస్తున్నారు. పేదల ఆస్తుల్ని కార్పొరేట్లు బొక్కేసే అవకాశం ఉన్న ఈ చట్టం రద్దుకు ప్రభుత్వానికి ఇప్పటికే వినతులెళ్లాయి. ఈ నేపథ్యంలో ఏపీ ల్యాండ్ ట్కెటిలింగ్ యాక్టును రద్దు చేయాలని కోరుతూ టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబుకు అమదాలవలస బార్ అధ్యక్షురాలు విజయలక్ష్మి వినతినిచ్చారు. కార్యక్రమంలో సహచర బార్ సభ్యులు పాల్గొన్నారు.

## కేన్సర్ వైద్య శిబిరానికి విశేష స్పందన

### విమ్స్‌లో ఉచితంగా 8 ఎఫ్ఎన్ఏసీ, 12 మెమోగ్రామ్ వైద్య పరీక్షలు




**విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** విశాఖ ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)లో బుధవారం నిర్వహించిన మెగా కేన్సర్ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు తెలిపారు. వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విమ్స్‌లో నూతనంగా కేన్సర్ విభాగాన్ని ప్రారంభించామని, ప్రజలకు చేరువయ్యేందుకే ఈ శిబిరాన్ని నిర్వహించామన్నారు. నోటి, రొమ్ము, గర్భాశయ, చర్మం, ఎముకులకు సంబంధించిన కేన్సర్ నిర్ధారించే పరీక్షల్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఖరీదైన ఎఫ్ఎన్ఏసీ, మెమోగ్రమ్, బయాప్సీ వంటి పరీక్షలన్నీ ఉచితంగా చేయడం జరిగిందన్నారు. కీమోథెరపీ, మందుల ద్వారా కేన్సర్‌ను నయం చేసే ఇద్దరు డాక్టర్లు, సర్జరీల ద్వారా కణితుల్ని తొలగించేందుకు మరో ఇద్దరు వైద్యులు అందుబాట్లో ఉన్నారన్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు సాగిన ఈ శిబిరంలో 75మంది రోగులు కేన్సర్ పరీక్షలు చేయించుకోగా, వారిలో 8మందికి ఎఫ్ఎన్ఏసీ, 12మందికి మెమోగ్రామ్ పరీక్షల్ని ఉచితంగా చేశామని రాంబాబు ఓ ప్రకటనలో తెలిపారు.

# తిరుపతిలో మూడు దారులు

**- ఘనంగా పుస్తక పరిచయం**

**- వైఎస్ తో ఉన్న అనుబంధాన్ని వివరించిన ప్రముఖులు**

**- తాను వాస్తవాల్ని మాత్రమే రాశానన్న రచయిత దేవులపల్లి అమర్**




**విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** సీనియర్ పాత్రికేయులు దేవులపల్లి అమర్ రచించిన 'మూడు దారులు' పుస్తక పరిచయ కార్యక్రమం తిరుపతిలో ఘనంగా జరిగింది. ఈ పుస్తకం భావితరాలకు ఉపయోగకరంగా ఉంటుందని వక్తలు అభిప్రాయపడ్డారు. రాజకీయాలు, శాసనసభలోనూ ఒకేసారి అడుగు పెట్టిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, చంద్రబాబు నాయుడు, ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రావడానికి ఎంచుకున్న భిన్న మార్గాలకు అమర్ రాసిన ఈ పుస్తకం అద్దం పడుతుందని ప్రశంసించారు. న్యూఢిల్లీలోని రూప పబ్లికేషన్స్ ఈ పుస్తకాన్ని ప్రచురించింది. వైఎస్ తో తనకున్న సాన్నిహిత్యం, అనుబంధాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్. బలరామ రాజు వివరించారు. సభకు అధ్యక్షత వహించిన సీనియర్ జర్నలిస్టు, శ్రీసిటీ జనరల్ మేనేజర్ పి.రామచంద్రా రెడ్డి ముగ్గురు ముఖ్యమంత్రులు–విద్యా, పారిశ్రామిక రంగాల ప్రగతి అనే అంశంపై మాట్లాడారు. జగన్ ప్రభుత్వం ఎంచుకున్న పారిశ్రామిక విధానం వల్ల పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని, అందుకే ఆంధ్రప్రదేశ్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో దేశంలో వరుసగా మూడవసారి నంబర్ వన్ స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు. 20 వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో గ్రీన్ ఎనర్జీ పరిశ్రమలు రానున్నాయని, భవిష్యత్తు గ్రీన్ ఎనర్జీ రంగానిదేనని వివరించారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దువ్వూరి జమున మూడు దారులు పుస్తకంలోని అంశాల్ని సవివరంగా విశ్లేషించారు. ఎప్పుడూ నేను, నాది (ఐ, మీ) అనుకునే వారిని మానసిక శాస్త్రంలో మానసిక జబ్బుగా పరిగణిస్తామనీ, వ్యక్తిగతంగా తన గురించి మాత్రమే చెప్పుకోవడం ఓ మేనియా అనీ చెప్పుకొచ్చారు. అలాగే మేము, మనము (వియ్, అవర్స్) అనుకునే నేతలు 'ప్రజల మనుషులు' అవుతారని, ఈ గుణం స్వయం సిద్ధంగా వచ్చే స్వభావం అని విశ్లేషించారు. రాజశేఖర రెడ్డి, జగన్ స్వభావాలు ఒకటేనని ప్రొఫెసర్ జమున గుర్తు చేస్తూ వ్యక్తి గత అజెండా, వ్యక్తి గత ఇమేజ్ పక్కన పెట్టి ప్రజాసేవనే పరమావధిగా వ్యవహరించి వారు ప్రజా నాయకులయ్యారని పేర్కొన్నారు. జగన్ మోహన్ రెడ్డికి అనుభవం లేదనే విమర్శలకు ప్రొఫెసర్ జమున ధీటైన జవాబిచ్చారు. ఏ అనుభవమూ లేని అబ్రహం లింకన్ అమెరికాను ఎంత చక్కగా పాలించి పేరు తెచ్చుకున్నారో గుర్తు చేసుకోవాలన్నారు. చెప్పింది చేసే నేతకు అనుభవం ప్రామాణికం కాదని, ఆ కోవలో జగన్ ఉన్నారని, తన విజనరీ దృష్టితో 'ట్రెండ్ సెట్టర్' గా రుజువు చేసుకున్నారని వివరించారు.

**ప్రజా సేవకు నిలువెత్తు దర్శనం డాక్టర్ వైఎస్సార్**

వైఎస్ తో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్న డాక్టర్ బలరామ రాజు ప్రజా సేవకు వైఎస్ నిలువెత్తు నిదర్శనమని ఎన్నో దృష్టాంతాలు చెప్పారు. ఒక రూపాయి డాక్టర్ గా వైఎస్ పేదలకు అందించిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్టు పీవీ రవికుమార్ మూడు దారులు పుస్తక పరిచయం చేస్తూ.. సమకాలీన రాజకీయ చరిత్రను అమర్ కళ్లకు కట్టినట్టు వివరించారని చెప్పారు. వైఎస్ ఎపిసోడ్ లో చంద్రబాబు బృందం ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచి అధికారం లాక్కున్న వైనం రచయిత అత్యంత ఆసక్తికరంగా వివరించారని పేర్కొన్నారు. రచయిత అమర్ స్పందిస్తూ తాను తెలుగులో మూడు దారులు, ఇంగ్లిష్ లో 'ది డెక్కన్ పవర్ ప్లే' పుస్తకంలోనూ వాస్తవాల్ని మాత్రమే రాశాననీ, ఎంతో పరిశోధన చేసి, వృత్తి పరంగా తన అనుభవాల్ని క్రోడీకరించి సమకాలీన రాజకీయ చరిత్రను పాఠకులకు అందించానని వివరించారు.

## అబ్బురపర్చిన సైన్స్ ఎగ్జిబిషన్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఊర్వశి కూడలిలో ఉన్న రైట్‌వే పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా చేపట్టిన ఈ ప్రదర్శన అబ్బురమనిపించింది. డ్రిప్ ఇరిగేషన్, వాటర్‌డ్యామ్, ఫైర్ అలారం, ట్కెప్స్ ఆఫ్ మోషన్, ఇఫ్ వి సేవ్ నేచుర్, నేచుర్ విల్ సేవ్ అజ్, స్టేట్స్ ఆఫ్ మ్యాటర్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, యాసిడ్ రెయిన్, వాల్కోనోస్, కండక్టర్స్ అండ్ ఇన్సులేటర్లు, కాన్సెప్ట్ ఆఫ్ ఆప్టికల్ ఇల్యూజన్ తదితర ప్రదర్శనల్ని తల్లిదండ్రులూ ఆస్వాదించారు. సైన్స్ పరికరాల వల్ల తాము కడా విజ్ఞానం పొందామని, ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషిని కొనియాడారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కె.సుదర్శన్, డైరెక్టర్ తారకేశ్వరరావు, సైన్స్ టీచర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ చల్లా కృష్ణవీర్‌కు మరో అవార్డు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** ప్రపంచ ఎన్జీవో దినోత్సవం సందర్భంగా భాషావేత్త, సెంటర్ ఫర్ ఎమోషనల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ హ్యూమానిటేరియన్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ తరఫున మెడీకవర్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె. రామమూర్తి ఈ అవార్డును డాక్టర్ అభిషేక్‌కు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామమూర్తి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి, వారి సామర్థ్యాన్ని పెంపొందించడంలో స్వచ్ఛంద సంస్థలు విశేష పాత్ర పోషిస్తున్నాయన్నారు. అణగారిన వర్గాల విద్యార్థులకు ఆంగ్ల భాష, కమ్యూనికేషన్, నాయకత్వ నైపుణ్యాల్ని అందిస్తున్నందుకు డాక్టర్ అభిషేక్‌ను ఆయన అభినందించారు. వరుణ్ హెల్త్ సెంటర్స్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ బంగార్రాజు, బ్రహ్మకుమారి రామేశ్వరి అక్క, విశాఖ డెయిరీ తరఫున గోవిందరావు, విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ మణిభూషణ్ కుమార్ తదితరులు కూడా మాట్లాడారు.